# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 14

శనివారం, సెప్టెంబరు 30, 2023

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## పీజీ సీట్ల తొలి జాబితా విడుదల

**22,599 సీట్లలో 18 వేల మంది అమ్మాయిలు**


**వర్సిటీల క్యాంపస్ కళాశాలల్లో సీట్ల భర్తీ**

**ఎంఈడీ, ఎంపీడీ కోర్సుల్లో ప్రవేశాలు నిలిపివేత**

**ఉస్మానియా యూనివర్సిటీ:** రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాల్లో పీజీ, పీజీ డిప్లొమా, అయిదేళ్ల పీజీ కోర్సుల్లో సీట్లు సాధించిన విద్యార్థుల మొద టి జాబితాను శుక్రవారం విడుదల చేశారు. ఎంఏ, ఎంకాం, ఎమ్మెస్సీ, ఎంఎల్ఐసీ (లైబ్రరీ సైన్స్), ఎంఎస్‌డబ్ల్యు (సోషల్ వర్క్), ఎంసీజే (జర్నలిజం) కోర్సుల్లో 2023-24 విద్యా సంవత్సరానికి మొదటి సంవత్సరంలో ప్రవేశానికి ఉస్మానియా విశ్వవిద్యాలయం టీఎస్‌సీపీజీఈటీ-2023లో భాగంగా తొలి విడత కౌన్సెలింగ్ చేపట్టింది. ఓయూతో పాటు కాకతీయ, శాతవాహన, తెలంగాణ, మహాత్మాగాంధీ, పాలమూరు, తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయాలతో పాటు జేఎన్‌టీయూలోని 45 వేల - మిగతా 2వ పేజీలో

# కసిరెడ్డి కారుకు బై.. బై

## రెండు రోజుల్లో నిర్ణయం వెల్లడిస్తా: ఎమ్మెల్సీ కసిరెడ్డి



- పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరే యోచన
- కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీకి దిగే అవకాశం!
- ఫలించని కేటీఆర్ బుజ్జగింపులు

**ఆమనగల్లు:** పార్టీ మార్పుపై ప్రజాభీష్టం, మద్దతుదారుల సూచన ప్రకారం రెండురోజుల్లో తన నిర్ణయం ప్రకటిస్తానని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రకటించారు. బీఆర్ఎస్ తరఫున కల్వకుర్తి అసెంబ్లీ టికెట్ ఆశించి భంగపడ్డ ఆయన కొద్దిరోజులుగా అసంతృప్తిగా ఉన్నారు. ఈ క్రమంలోనే కాంగ్రెలో చేరేందుకు సిద్ధమయ్యారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో శుక్రవారం సాయంత్రం తన అనుచరులు, బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనుచరులు, అభిమానులు, నాయకుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. అందరూ బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి తనతో కలిసి రావాలని కోరారు. కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ఏనాడూ నియోజకవర్గాన్ని పట్టించుకోలేదని, దీంతో ఇక్కడ అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని మండిపడ్డారు. అంతకుముందు కడ్తాల మండలం మైసిగండి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### ఎమ్మెల్సీ పదవికి రాజీనామా

కసిరెడ్డి నారాయణరెడ్డి ఒకటి రెండు రోజుల్లో ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరి కల్వకుర్తి నుంచి పోటీదిగే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఇదిలాఉండగా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి పార్టీని వీడకుండా మంత్రి కేటీఆర్ ప్రయత్నం చేసినప్పటికీ ఎమ్మెల్సీ మాత్రం పార్టీనీ వీడేందుకే నిర్ణయించుకున్నారు. తన భవిష్యత్తు కన్నా నమ్ముకున్న కార్యకర్తలు, అనుచరులే తనకు ముఖ్యమని కసిరెడ్డి ప్రకటించారు. ఇదిలా ఉండగా కొత్తగా వచ్చిన వారికి టికెట్లు ఇస్తే పార్టీనే నమ్ముకుని ఏళ్ల తరబడి పనిచేస్తున్న తమ పరిస్థితి ఏమిటని పలువురు కాంగ్రెస్ నాయకులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

**హైదరాబాద్ చేరిన బీఆర్ఎస్ 'అసమ్మతి' మంత్రి హరీశ్‌తో అసమ్మతి నేతల చర్చలు** 2



## వారంటీ లేని పార్టీ ఇచ్చే గార్యంటీని నమ్మొద్దు



- రాష్ట్ర మున్సిపల్, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్
- కాంగ్రెస్‌కు అధికారిస్తే కన్నీళ్లే గతి
- 'కృష్ణ'లో 575 టీఎంసీల వాటా కేటాయించాలి
- పాలమూరు- రంగారెడ్డికి జాతీయహోదా ఇవ్వాలి
- ఓట్ల వేటకొస్తున్నమాయగాడు ప్రధాని మోదీ

**వనపర్తి:** కృష్ణానది నీటిలో రాష్ట్రానికి దక్కాల్సిన న్యాయమైన వాటా 575 టీఎంసీలను కేటాయిస్తామని ప్రధాని నరేంద్రమోదీ ఆదివారం పాలమూరులో నిర్వహించనున్న సభలో హామీ ఇవ్వాలని రాష్ట్ర మున్సిపల్, ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు. వనపర్తి జిల్లాలో రూ.669.67 కోట్ల అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు శుక్రవారం జరిగాయి. అనంతరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల క్రీడామైదానంలో ఏర్పాటు చేసిన 'వనపర్తి పదేళ్ల ప్రగతి మహాసభ'లో కేటీఆర్ ప్రసంగించారు. కృష్ణా నీటిలో రాష్ట్రవాటా తేల్చాలని ఎన్నిసార్లు రాష్ట్ర 2



## అధికారమే లక్ష్యంగా కొట్లాడండి

మైనంపల్లి సహా ఇతర నేతలతో రాహుల్‌గాంధీ

పార్టీలో సముచిత గౌరవం ఉంటుందని భరోసా 2



## చేతిలో చెయ్యేసి..

కేపీసీసీ అధ్యక్షుడు డీకే శివకుమార్‌తో మోత్కుపల్లి అరగంటకు పైగా భేటీ

## అడ్వెంట్ రూ.16,550 కోట్లు



లైఫ్‌సైన్సెస్ రంగంలో అతిపెద్ద పెట్టుబడి

సువెన్ ఫార్మాస్యూటికల్ కంపెనీలో రూ.9,589 కోట్లు

జీనోమ్ వ్యాలీలో ఆర్ అండ్ డీ ల్యాబ్ ఏర్పాటు

మంత్రి కేటీఆర్‌తో అడ్వెంట్ ప్రతినిధుల సమావేశం 2



## 3 గంటలు కాంగ్రెస్సా..
## 24 గంటల బీఆర్ఎస్సా..

వారు పేరుకే పెద్ద మనుషులు, పనులు చిన్నవి

జిల్లాను పట్టించుకోకుండా సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారు

మేం పనికిరారని పక్కన పెట్టిన వారిని ఆ పార్టీలో చేర్చుకుంటున్నారు

కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్, జానారెడ్డిపై మంత్రి హరీశ్ ఫైర్

మీ ఇంటి ముందున్న అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌కు ఓటేయాలని పిలుపు

నకిరేకల్ బహిరంగ సభలో వైద్యారోగ్య శాఖ మంత్రి హరీష్ రావు 2

**24 గంటలు రైతులకు కరెంటు ఇచ్చినట్టు నిరూపిస్తే**

ఎంపీ పదవికి రాజీనామా.. ఎన్నికల్లో కూడా పోటీ చేయను: కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

## ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు నిధుల విడుదలపై నివేదిక ఇవ్వండి

రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

సీతక్క హైకోర్టులో పిటిషన్ దాఖలు

**హైదరాబాద్:** ములుగు నియోజకవర్గానికి నిధులు మంజూరు చేసి.. ఎందుకు విడుదల చేయడం లేదని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. ప్రతిపక్ష ఎమ్మెల్యేలున్న నియోజకవర్గాల అభివృద్ధి నిధుల విడుదలకు సంబంధించి నివేదిక అందజేయాలని ఆదేశించింది. పూర్తివివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని స్పష్టం చేస్తూ నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణ అక్టోబర్ 9వ తేదీకి వాయిదా వేసింది. నియోజకవర్గాల అభివృద్ధి నిధుల మంజూరులో రాష్ట్ర ప్రభుత్వం వివక్ష చూపుతోందని, ప్రతిపక్షంలో బలంగా వాణి వినిపించే ఎమ్మెల్యేల నియోజకవర్గాలకు నిధులు ఇవ్వడం లేదని ములుగు 2

## 2029 నుంచే జమిలి ఎన్నికలు!



ఫార్ములాను ప్రతిపాదిస్తున్న లా కమిషన్

కొన్ని రాష్ట్రాల శాసనసభల కాలపరిమితిని పొడిగించాలి

మరికొన్ని రాష్ట్రాల శాసనసభల కాలపరిమితిని తగ్గించాలి

ఉమ్మడి ఓటర్ల జాబితాతోనే అన్ని రకాల ఎన్నికలు

కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయనున్న లా కమిషన్

**న్యూఢిల్లీ:** లోక్‌సభతోపాటు అన్ని రాష్ట్రాల శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించడంపై దేశవ్యాప్తంగా చర్చ సాగుతోంది. జమిలి ఎన్నికలు వచ్చే ఏడాది సాధ్యం కాదని లా కమిషన్ తేల్చిచెప్పినట్లు సమాచారం. కేంద్ర ప్రభుత్వ సిఫార్సు మేరకు జమిలి ఎన్నికల సాధ్యాసాధ్యాలపై జస్టిస్ రితూరాజ్ అవస్థీ నేతృత్వంలోని లా కమిషన్ అధ్యయనం చేస్తోంది. 2029 నుంచి 2

## బాలుడి కిడ్నాప్, హత్య కేసులో ఉరిశిక్ష

మహబూబాబాద్ కోర్టు సంచలన తీర్పు

2020లో దురాగతం.. హతమార్చి రూ.45 లక్షల కోసం డిమాండ్


బాలుడి తండ్రి స్నేహితుడి దుర్మార్గం



**మహబూబాబాద్:** డబ్బు సంపాదించాలనే అత్యాశతో స్నేహితుడి కుమారుడిని చంపిన కేసులో నిందితుడికి రూ.33వేల జరిమానా, ఉరిశిక్ష విధిస్తూ మహబూబాబాద్ జిల్లాకోర్టు ప్రధాన న్యాయమూర్తి పి.చంద్రశేఖరప్రసాద్ సంచలన తీర్పు ఇచ్చారు. వివరాల్లోకి వెళితే.. మహబూబాబాద్‌లోని కృష్ణకాలనీకి చెందిన కుసుమ రంజిత్‌రెడ్డి కుమారుడు దీక్షిత్‌రెడ్డి (9) అక్టోబర్ 18, 2020లో సాయంత్రం ఇంటి వద్ద ఆడుకుంటున్నాడు. మహబూబాబాద్ మండలం శనిగపురం గ్రామానికి చెందిన మందసాగర్(రంజిత్ స్నేహితుడు) ఆయిల్ డబ్బాలు తేవాలని దీక్షిత్‌ను బైక్‌పై ఎక్కించుకున్నాడు. నేరుగా తాళ్లపూసపల్లి శివారు దానమయ్య గుట్టపైకి తీసుకెళ్లాడు. ముందుగా వేసుకున్న ప్రణాళిక ప్రకారం వెంట తెచ్చిన కూల్‌డ్రింక్‌లో నిద్రమాత్రలు కలిపి తాగించాడు. దీంతో మత్తులో ఉన్న దీక్షిత్ టీషర్ట్‌తో వేలిముద్రలు పడకుండా చాకచక్యంగా గొంతు నులిమి - మిగతా 2వ పేజీలో

## చోటు.. నీకు సెల్యూట్!

గణేశ్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్న ముస్లిం యువకుడు



రహమత్‌నగర్(హైదరాబాద్): ఓ ముస్లిం యువకుడు తొమ్మిదేళ్లుగా గణేశ్ నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తూ మత సామరస్యాన్ని చాటుకుంటున్నాడు. కార్మికనగర్‌కు చెందిన షేక్ చోటు స్థానికంగా స్టార్ కేబుల్‌ను నిర్వహిస్తుంటాడు. ఆటోస్టాండ్ వద్ద ఏటా గణేశ్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తుంటాడు. గణనాథుడిని ప్రతిష్టించిన్నప్పటి నుంచి నిమజ్జనం వరకు అన్నీ తానై చూసుకుంటాడు. ఈ క్రమంలోనే మట్టితో తయారు చేయించిన గణపతి విగ్రహాన్ని గురువారం రాత్రి మండపం వద్ద నిమజ్జనం చేశాడు. ఈ కార్యక్రమంలో బస్తీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రేవంత్.. నిజాయితీ నిరూపించుకో...

మహేశ్వరం టికెట్ ఆరోపణలపై

రేవంత్‌కు కొత్త మనోహర్‌రెడ్డి సవాల్



**రంగారెడ్డిజిల్లా:** 'గతంలో ఈటల రాజేందర్ చేసిన ఆరోపణలపై ఎలాగైతే.. స్పందిం చావో ఇప్పుడూ అదే విధంగా స్పందించాలి. చార్మినార్ భాగ్యలక్ష్మీ అమ్మవారిపై ప్రమాణం చేసి, నిజాయితీని మరోసారి నిరూపించు కోవాలి. లేదంటే ప్రస్తుతం పార్టీలో జరుగుతున్న ప్రచారమే నిజమని నమ్మాల్సి వస్తుంది'అని కాంగ్రెస్ పార్టీ బహిష్కృత నేత కొత్త మనోహర్‌రెడ్డి టీపీ సీసీ రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరారు. మహే శ్వరం టికెట్ కేటాయింపు విషయంలో భారీగా డబ్బులు చేతులు 2

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
శనివారం, 30 సెప్టెంబరు, 2023

## హైదరాబాద్ చేరిన బీఆర్ఎస్ 'అసమ్మతి'

### మంత్రి హరీశ్‌తో అసమ్మతి నేతల చర్చలు

**ఇల్లెందు:** ఇల్లెందు నియోజకవర్గ బీఆర్ఎస్ టికెట్ సిట్టింగ్ ఎమ్మెల్యే హరిప్రియకు కాకుండా ఇంకెవరికైనా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న అసమ్మతి నేతల పంచాయితీ హైదరాబాద్‌కు చేరుకుంది. గతేడాది ఆగస్టు 19న ఇల్లెందులో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు ఎమ్మెల్యే విషయంలో అసమ్మతి తెలిపారు. నాటి నుంచి పలువురు ఎమ్మెల్యే టికెట్ హరిప్రియకు కాకుండా ఇంకెవరికైనా ఇవ్వాలని పట్టుపడుతున్నారు. ఈ విషయమై చర్చించేందుకు మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావును అపాయింట్‌మెంట్ కోరుతున్నారు. ఈనేపథ్యంలో మరిపెడలో గురువారం జరిగిన కార్యక్రమాలకు హాజరైన మంత్రి హరీశ్‌రావును ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యే హరిప్రియ కలిసి అసమ్మతి నేతలతో చర్చించి చక్కదిద్దాలని కోరారు. దీంతో శుక్రవారం హైదరాబాద్‌కు రావాలని మంత్రి హరీశ్‌రావు నుంచి సూచనలు రావడంతో శుక్రవారం ఉదయం మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, బీఆర్ఎస్ ఆధికార ప్రతినిధి పులిగళ్ల మాధవరావు, బయ్యారం సొసైటీ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి తదితర నేతలు హైదరాబాద్‌కు వెళ్లారు. వీరంతా హరిప్రియకు అనుకూలంగా పని చేయలేమని, ఆమెకు తప్ప ఎవరికి టికెట్ ఇచ్చినా గెలిపించుకుంటామని చెబుతున్నారు. ఈ మేరకు మంత్రి హరీశ్‌రావుతో జరిగే చర్చల్లో ఏం తేలుతుంది, అసమ్మతి నేతలు ఎమ్మెల్యే అభ్యర్థికి సహకరిస్తారా, లేదా అన్నది వేచి చూడాల్సి ఉంది.

### ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు నిధుల

## విడుదలపై నివేదిక ఇవ్వండి

(మొదటి పేజీ తరువాయి)

ఎమ్మెల్యే సీతక్క హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ సుమలత శుక్రవారం విచారణ చేపట్టారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలకు నిధులు ఇచ్చిన ప్రభుత్వం ములుగుకు ఇవ్వలేదని సీతక్క తరఫు సీనియర్ న్యాయవాది శ్రీపాద ప్రభాకర్, న్యాయవాది కృష్ణకుమార్‌గౌడ్ వాదనలు వినిపించారు. 2022లో నియోజకవర్గ అభివృద్ధి నిధుల కింద రూ.2.6 కోట్లు మంజూరు చేసినట్టు ఉత్తర్వులు ఇచ్చి, విడుదల చేయలేదని చెప్పారు. త్వరలో శాసనసభకు ఎన్నికలు రానున్నాయని, తక్షణమే నిధులు మంజూరు చేసేలా ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ములుగు నియోజకవర్గానికి అభివృద్ధి నిధుల విడుదలపై వివరాలు వెల్లడించేందుకు నాలుగు వారాలు సమయం కావాలని ప్రభుత్వ న్యాయవాది కోరారు. నాలుగు వారాలు సమయం ఇస్తే ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందని, అంత సమయం ఇవ్వకూడదని విజ్ఞప్తి చేశారు. దీనికి న్యాయమూర్తి స్పందిస్తూ, అక్టోబర్ 9లోగా పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించింది.

## అధికారమే లక్ష్యంగా కొట్లాడండి

### మైనంపల్లి సహా ఇతర నేతలతో రాహుల్‌గాంధీ

### పార్టీలో సముచిత గౌరవం ఉంటుందని భరోసా

**న్యూఢిల్లీ:** తెలంగాణలో అధికారమే లక్ష్యంగా నేతలంతా కలిసికట్టుగా కొట్లాడాలని ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ రాష్ట్ర నేతలకు సూచించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, ఆయన కుమారుడు రోహిత్ సహా మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం, మేడ్చల్ నేత నక్కా ప్రభాకర్ గౌడ్, భువనగిరి నేత కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి శుక్రవారం ఉదయం రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇంచార్జి మాణిక్‌రావ్ థాక్రే, పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రాహుల్‌ను ఆయన నివాసంలో కలిశారు. నేతలందరినీ రాహుల్‌కు రేవంత్ పరిచయం చేశారు. ఈ సందర్భంగా పార్టీలోకి నేతలను ఆహ్వానించిన రాహుల్, వారికి పార్టీలో సముచిత స్థానం ఉంటుందని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేందుకు అవకాశాలు మెరుగ్గా ఉన్నాయని, ఇప్పటికే పార్టీ ప్రకటించిన గ్యారంటీ స్కీమ్‌లను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లగలిగితే పార్టీ విజయం తథ్యమన్నారు. కొత్త, పాత తారతమ్యాలను పక్కనపెట్టి నేతలంతా ఒక్కటిగా పనిచేయాలని సూచించినట్లు తెలిసింది.

## చేతిలో చెయ్యేసి..

### కేపీసీసీ అధ్యక్షుడు డీకే శివకుమార్‌తో

### మోత్కుపల్లి అరగంటకు పైగా భేటీ

**బెంగళూరు/యాదాద్రి, సెప్టెంబరు 29:** ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు ఒకరు కాగా, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కల్వకుర్తికి చెందిన ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి మరొకరు అని సమాచారం. మోత్కుపల్లి శుక్రవారం బెంగళూరుకు వెళ్లి కర్ణాటక ఉపముఖ్యమంత్రి, కేపీసీసీ అధ్యక్షుడు డీకే శివకుమార్‌ను కలుసుకోవడంతో కాంగ్రెసలో ఆయన చేరిక దాదాపు ఖాయమైనట్లేనని అంటున్నారు. తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ వ్యూహకర్తగా వ్యవహరిస్తున్న శివకుమార్‌తో మోత్కుపల్లి అరగంటకు పైగా భేటీ అయ్యారు. తాను కాంగ్రెసలో చేరతానని, వచ్చే ఎన్నికల్లో తనకు తుంగతుర్తి అసెంబ్లీ టికెట్ ఇవ్వాలని డీకేను మోత్కుపల్లి కోరారని సమాచారం. గతంలో (2009)లో ఆ నియోజకవర్గం నుంచి మోత్కుపల్లి టీడీపీ తరఫున పోటీ చేసి గెలిచారు.

## రేవంత్.. నిజాయితీ నిరూపించుకో...

(మొదటి పేజీ తరువాయి)

మారినట్లు రేవంత్‌పై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయని ఆరోపించారు. శుక్రవారం నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ...టికెట్ కోసం రేవంత్‌కు భారీగా డబ్బులు ముట్టజెప్పినట్లు బడంగ్‌పేట్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహ్మారెడ్డి చెప్పుకుంటున్నారని, ఆయనతో పాటు డబ్బులు తీసుకున్న రేవంత్‌ను కూడా సస్పెండ్ చేయాలని కోరారు. మహేశ్వరంతో పాటు రేవంత్‌రెడ్డి పోటీ చేసే నియోజకవర్గంలోనూ తాను స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి ఆయన్ను ఓడిస్తానని శపథం చేశారు.

## బాలుడి కిడ్నాప్, హత్య కేసులో ఉరిశిక్ష

(మొదటి పేజీ తరువాయి)

చంపాడు. ఆపై మృతదేహంపై పెట్రోలు పోసి కాల్చేశాడు. రాత్రి వరకు కొడుకు కనిపించకపోవడంతో తల్లి కుసుమ వసంత పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. సాగర్ డింగ్‌టోన్ యాప్ ఉపయోగించి రంజిత్‌కు ఫోన్ చేసి రూ.45లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. మూడురోజుల చర్చల తర్వాత డబ్బు, బంగారంతో సాగర్ చెప్పిన పట్టణంలోని మూడుకోట్ల సెంటర్‌కు రంజిత్ వచ్చాడు. అక్కడ పోలీసులు ఉన్నారని సాగర్ గమనించి, తాళ్లపూసపల్లి రోడ్డుకు రమ్మని చెప్పాడు. అక్కడికి వెళ్లినా పోలీసులు ఉండటంతో సాగర్ అక్కడకు కూడా రాకుండా వెళ్లిపోయాడు. రంజిత్‌కు డింగ్‌టోన్ యాప్ ద్వారా ఫోన్ చేసి డబ్బు డిమాండ్ చేస్తున్న విషయంపై పోలీసులు ఆరా తీశారు. సేకరించినా ఆధారాలతో నిందితుడు సాగర్ అని గుర్తించారు. నిందితుడిపై కేసు నమోదు చేశారు. పలు దఫాలుగా వాదనలు జరిగాయి. 48మందిని సాక్షులుగా గుర్తించారు. వీరిలో 43 మందిని కోర్టులో ప్రవేశపెట్టి వారు ఇచ్చిన వాంగ్మూలం తీసుకున్నారు. పశ్చిమబెంగాల్‌లో జరిగిన ఈ తరహా కేసులపై అధ్యయనం చేసి మహబూబాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.చంద్రశేఖరప్రసాద్ ఐపీసీ 368(ఏ) ప్రకారం సాగర్‌పై మోపిన అభియోగం రుజువైనందున ఉరిశిక్ష విధిస్తూ శుక్రవారం తీర్పు వెలువరించారు. ఉరిశిక్ష నిర్ధారణ కోసం రాష్ట్ర హైకోర్టుకు నివేదిక సమర్పించినట్టు చెప్పారు. కాగా కోర్టు తీర్పును స్వాగతిస్తూ బాలుడి కుటుంబసభ్యులు న్యాయదేవత, పోలీస్ లోగోకు పాలాభిషేకం చేశారు.

# అడ్వెంట్ రూ.16,550 కోట్లు

**హైదరాబాద్:** ప్రముఖ ప్రైవేటు ఈక్విటీ పెట్టుబడిదారు సంస్థ 'అడ్వెంట్ ఇంటర్నేషనల్' హైదరాబాద్ కేంద్రంగా తన కార్యకలాపాలు విస్తరించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా హైదరాబాద్ లైఫ్ సైన్సెస్ రంగంలో రూ.16,550 కోట్లు (రెండు బిలియన్ డాలర్లు) భారీ పెట్టుబడులు పెడుతున్నట్లు ప్రకటించింది. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీ రామారావుతో శుక్రవారం అడ్వెంట్ మేనేజింగ్ డైరెక్టర్ పంకజ్ పట్వారీ, ఆపరేటింగ్ భాగస్వామి వైదీష్ అన్నస్వామి ప్రగతిభవన్‌లో భేటీ అయ్యారు. కేటీఆర్‌తో జరిగిన ఈ భేటీలో తమ సంస్థ పెట్టుబడులు, విస్తరణ ప్రణాళికలపై చర్చించారు. లైఫ్‌సైన్సెస్ రంగంలో ఆసియా ఖండంలోనే అడ్వెంట్ పెట్టుబడిని అతి పెద్దదిగా భావిస్తున్నారు. యాక్టివ్ ఫార్మా ఇంగ్రిడియెంట్స్ (ఏపీఐ), కాంట్రాక్ట్ డెవలప్‌మెంట్, మాన్యుఫాక్చరింగ్ రంగంలో అగ్రస్థానంలో నిలిచేందుకు తమ పెట్టుబడి దోహదం చేస్తుందని అడ్వెంట్ అంచనా వేస్తోంది.



### 50 వేల చదరపు అడుగుల్లో ల్యాబ్

ఇదిలా ఉంటే హైదరాబాద్ శివారులోని జీనోమ్ వ్యాలీలో 50 వేల చదరపు అడుగుల్లో పరిశోధన, అభివృద్ధి ప్రయోగశాల (ఆర్ అండ్ డీ ల్యాబ్)ను అడ్వెంట్ ఏర్పాటు చేస్తోంది. తమ అధీనంలోని ఆర్ఏ కెమ్ ఫార్మా, జెడ్‌సీ కెమికల్స్, అవ్రా లేబొరేటరీ వంటి సంస్థలకు హైదరాబాద్ కేంద్ర స్థానంగా ఉంటుంది. హైదరాబాద్ సువెన్ ఫార్మాస్యూటికల్ కంపెనీలో రూ.9,589 కోట్లతో పాటు ఇతర సంస్థల్లోనూ అడ్వెంట్ పెట్టుబడులు పెడుతుంది.

### ఐటీ, లైఫ్‌సైన్సెస్ బలానికి నిదర్శనం

అడ్వెంట్ ఇంటర్నేషనల్ హైదరాబాద్‌లో తమ కార్యకలాపాలను భారీగా విస్తరించడం ఇక్కడి లైఫ్‌సైన్సెస్, ఐటీ రంగాల బలానికి అద్దం పడుతోందని కేటీఆర్ పేర్కొన్నారు. భారీ పెట్టుబడులతో వస్తున్న అడ్వెంట్ ఇంటర్నేషనల్‌కు రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని విధాలా సహకరిస్తామన్నారు. తన అమెరికా పర్యటనలో భాగంగా అడ్వెంట్ ఇంటర్నేషనల్ మేనేజింగ్ పార్ట్‌నర్ జాన్ మల్డోనాతో జరిగిన సమావేశాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ భేటీలో రాష్ట్ర పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్, తెలంగాణ లైఫ్ సైన్సెస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శక్తి నాగప్పన్ పాల్గొన్నారు.

# వారంటీ లేని పార్టీ ఇచ్చే గ్యారంటీని నమ్మొద్దు

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం తరఫున లేఖలు రాసినా, కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవటం తెలంగాణపై వారికున్న కక్ష్య సాధింపునకు నిదర్శనమేనన్నారు. రాష్ట్రంలో ఎన్నికలొస్తున్న సమయంలో ఓట్ల కోసం ప్రధాని నరేంద్రమోదీ మాయగాడి పర్యటనలు చేసేందుకు వస్తున్నారని విమర్శించారు. ఎగువన ఉన్న కర్ణాటక అప్పర్‌భద్రకు జాతీయహోదా కల్పించిన కేంద్ర ప్రభుత్వం.. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మాణం చేపట్టిన పాలమూరు-రంగా రెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయహోదా కల్పించ టంలో వివక్ష చూపిస్తోందని ఆరోపించారు. కేంద్ర ప్రభు త్వం అన్ని రాష్ట్రాలను ఒకేలా చూడాలని కానీ తెలంగాణ ప్రస్తావన వచ్చే సరికి 'తల్లిని చంపి బిడ్డను వేరు చేశారు' అంటూ నిర్దయ వ్యాఖ్యలు చేస్తారని, తెలంగాణ సమాజం ఈ విషయాన్ని గమనించి వచ్చే ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఎంపీల మద్దతు లేకుండా కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయలేని పరిస్థితి రావాలన్నారు. వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు రెండుసార్లు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తే.. కనీసం ఆ విషయాన్ని ఇప్పటి వరకు పట్టించుకోలేదని మండిపడ్డారు. కాంగ్రెస్‌కు కాలం చెల్లిందని, వారంటీ లేని ఆ పార్టీ ఇచ్చే గ్యారంటీలను ప్రజలు నమ్మొద్దన్నారు. ప్రజల సంక్షేమాన్ని వదిలేసి స్కామ్‌లపై దృష్టి సారించిన చరిత్ర ఉన్న కాంగ్రెస్‌ను నమ్మితే.. కన్నీళ్లే గతి అని పేర్కొన్నారు. బీఆర్ఎస్‌ను నమ్మి పదేళ్ల అధికారం ఇస్తే అభివృద్ధిలో దేశంలోనే అగ్రగామిగాన నిలిపి చూపించామన్నారు. బీఆర్ఎస్ వచ్చాకే సాగునీటితో పాలమూరు పచ్చబడింద న్నారు. కాంగ్రెస్‌ను నమ్మి ఓటేస్తే.. మళ్లీ మూడు గంటల కరెంటు, తాగునీటి కోసం కుళాయిల వద్ద మహిళల కొట్లాటలు చూడాల్సి వస్తుందని, ఏడాదికో సీఎం మారుతూ.. ఢిల్లీ నుంచి సీల్డ్ కవర్‌లో రాష్ట్రానికి సీఎంలు దిగుమతి అవుతారన్నారు. అభివృద్ధిలో రాష్ట్రంలోనే అగ్రగామి జిల్లాలుగా పేరొందిన సిరిసిల్ల, సిద్దిపేటలను అనుసరిస్తూ.. వాటితో పోటీ పడుతున్నామని వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి చెప్పారు. సీఎం కేసీఆర్ అందించిన శక్తి, ప్రోత్సాహంతో దశాబ్దాలుగా చేసిన అభివృద్ధికి మించి పదేళ్లలో వనపర్తిని అభివృద్ధి చేసి చూపించానన్నారు. 2014కు ముందు చెంతనే జీవనది కృష్ణమ్మ ఉన్నా.. సాగునీటి కష్టాలు ఉండేవవి, ఈ పదేళ్లలో రెండు గ్రామాలు మినహా వనపర్తి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో కృష్ణానది జల సవ్వడి వినిపించేలా చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు పోతుగంటి రాములు, మన్నె శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, అబ్రహం, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 3 గంటలు కాంగ్రెస్సా.. 24 గంటల బీఆర్ఎస్సా..

నల్లగొండ, రామన్నపేట, తుంగతుర్తి: మీ ఇంటి ముందున్న అభివృద్ధిని చూడండి.. మీ కళ్ల ముందుండే అభ్యర్థిని చూసి బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని వైద్యారోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు పిలుపునిచ్చారు. నకిరేకల్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి లింగయ్యను గెలిపించి సీఎం కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎంను చేయాలన్నారు. నకిరేకల్ పట్టణంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అధ్యక్షతన జరిగిన నిర్వహించిన బహిరంగ సభలో విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. హరీశ్‌రావు మాట్లాడుతూ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సిగ్గులేకుండా 3 గంటల కరెంట్ చాలని మాట్లాడారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ వస్తే 3 గంటల కరెంటే ఉంటుందని, బీఆర్ఎస్ వస్తే 24 గంటలు వస్తుందని, ఏది కావాలో ప్రజలు ఆలోచించాలని సూచించారు. 3 గంటల కరెంటు కావాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని, 24 గంటల కరెంటు కావాలంటే బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలన్నారు.

### కోమటిరెడ్డి, జానారెడ్డి, ఉత్తమ్‌రెడ్డిలు పేర్లుకే పెద్దమనుషులు

నల్లగొండ జిల్లాకు చెందిన కొందరు సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని, వారు పేరుకే పెద్దమనుషులని హరీశ్ వ్యాఖ్యానించారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జానారెడ్డి, ఉత్తమ్ కుమార్‌రెడ్డి పేర్లు పెద్దవే తప్ప వాళ్లు చేసే పనులు చిన్నవన్నారు. వారు జిల్లాను ఏనాడైనా పట్టించుకున్నారా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ వారి పాలనలో శవాన్ని కాల్చేసి స్నానం చేద్దామంటే కరెంట్ లేని పరిస్థితి ఉండేదని, ఇప్పుడు ఆ పరిస్థితి మారిందన్నారు. ఆనాడు ఉచిత కరెంట్ అని ఉత్త కరెంట్ ఇచ్చారని విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీ ఎన్ని ట్రిక్కులు చేసినా హ్యాట్రిక్ కొట్టేది బీఆర్ఎస్ పార్టీయేనని, నకిరేకల్ అభివృద్ధి కొనసాగాలంటే ఎమ్మెల్యేగా లింగయ్యను గెలిపించాలని పిలుపునిచ్చారు.

### వంద రకాలుగా తెలంగాణకు ద్రోహం చేసిన కాంగ్రెస్: జగదీశ్‌రెడ్డి

రాష్ట్ర ప్రజల ముఖాల్లో వెలుగులు నింపిన ఘనత కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ పార్టీదేనని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. తెలంగాణకు కాంగ్రెస్ పార్టీ వంద రకాలుగా ద్రోహం చేస్తే. బీఆర్ఎస్ ప్రభుత్వం వంద మంచి పనులు చేసిందన్నారు.

### ప్రతిపక్షాలకు దిమ్మతిరిగే మేనిఫెస్టో వస్తుంది

ప్రతిపక్షాలకు దిమ్మతిరిగే విధంగా బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో రాబోతుందని హరీశ్‌రావు తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేటలో జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన బహిరంగసభలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీకి 35 నియోజకవర్గాల్లో అభ్యర్థులు కరువయ్యారని, మనం పనికిరారంటూ పక్కన పెట్టిన వారిని పార్టీలో చేర్చుకుంటున్నారని ఎద్దేవా చేశారు.

### వారంటీ అయినా గ్యారంటీ అయినా కేసీఆరే

తెలంగాణ వారంటీ అయినా గ్యారంటీ అయినా కేసీఆరే అని మంత్రి హరీష్‌రావు అన్నారు. తుంగతుర్తి సభలో మంత్రి జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌తో కలిసి మాట్లాడారు. అసెంబ్లీ టిక్కెట్లను కాంగ్రెస్ పార్టీ రూ.15కోట్లకు అమ్ముకుంటోందని ఆరోపించారు. రేపు అధికారంలోకి వస్తే రాష్ట్రాన్ని అమ్ముకుంటారని హెచ్చరించారు. యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేటల, నల్లగొండ జిల్లా కట్టంగూర్ మండలంలో, నకిరేకల్‌లో, సూర్యాపేట జిల్లా జాజిరెడ్డిగూడెంలో పలు అభివృద్ధి పనులకు మంత్రి హరీశ్ శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు.

## 24 గంటలు రైతులకు కరెంటు ఇచ్చినట్టు నిరూపిస్తే ఎంపీ పదవికి రాజీనామా.. ఎన్నికల్లో కూడా పోటీ చేయను

### మంత్రులు కేటీఆర్, హరీశ్‌లకు ఇదే సవాల్

### కర్ణాటక పథకాల అమలును చూడాలనుకుంటే మంత్రివర్గం మొత్తాన్ని తీసుకెళతాం.. ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వెల్లడి



**హైదరాబాద్:** 24 గంటల పాటు ఉచిత కరెంటు ఇస్తానని చెప్పిన సీఎం కేసీఆర్ మోసం చేసి రైతుల నోట్లో మట్టి కొట్టాడని, ఆయన హామీ నమ్మి లక్షల ఎకరాల్లో పంటలు వేస్తే ఎండిపోతున్నాయని టీపీసీసీ స్టార్ క్యాంపెయినర్, భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రైతాంగానికి 14 గంటలకు మించి కరెంటు ఇవ్వడం లేదన్నారు. మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావులకు తాను సవాల్ విసురుతున్నానని, ఏ సబ్‌స్టేషన్ వద్దకు రమ్మంటారో చెపితే వస్తానని, అక్కడ 24 గంటలు కరెంటు ఇస్తున్నట్టు నిరూపిస్తే తన ఎంపీ పదవికి రాజీనామా చేయడమే కాకుండా, వచ్చే ఎన్నికల్లో పోటీ కూడా చేయనన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడారు. అధికారంలో ఉండే ఈ నెలరోజుల పాటైనా రైతులకు 24 గంటల పాటు కరెంటు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీఎం కేసీఆర్ ఎన్ని స్కీములు పెట్టినా జనం నమ్మే పరిస్థితి లేదని వ్యాఖ్యానించారు. కర్ణాటకలో తమ కాంగ్రెస్ పథకాలు ఎలా అమలవుతున్నాయో చూసేందుకు బీఆర్ఎస్ నేతలు వస్తానంటే ప్రత్యేక విమానం పెట్టి తీసుకెళ్తామని, మంత్రివర్గం వచ్చినా ఫర్వాలేదన్నారు. పథకాల అమలును వివరించేందుకు సీఎం కేసీఆర్ రావాలని కర్ణాటక సీఎం సిద్ధరామయ్యను ఆహ్వానించాలని కోరుతానని చెప్పారు.

### తుంగతుర్తి ఎమ్మెల్యే ఎకౌంట్‌లోకే రూ.60కోట్లు

దళిత బంధు పథకానికి సంబంధించిన ఒక్క తుంగతుర్తి ఎమ్మెల్యే అకౌంట్‌లోకే రూ. 60 కోట్లు వెళ్లాయని కోమటిరెడ్డి ఆరోపించారు. దళితబంధులో బీఆర్ఎస్ నేతలు దోచుకున్న సొమ్ముతోనే ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేయవచ్చని చెప్పారు.

# 2029 నుంచే జమిలి ఎన్నికలు!

(మొదటి పేజీ తరువాయి)

లోక్‌సభతోపాటు రాష్ట్రాల అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించడానికి వీలుగా కమిషన్ ఓ ఫార్ములాను ప్రతిపాది స్తున్నట్లు తెలిసింది. దాని ప్రకారం.. కొన్ని రాష్ట్రాల శాసనసభల కాలపరిమితిని పొడిగించాలి. మరికొన్ని రాష్ట్రాల శాసనసభల కాలపరిమితిని తగ్గించాలి. ఈ ఫార్ములాతోజమిలి ఎన్నికలు నిర్వహించడం సులువేనని లా కమిషన్ నిర్ణయానికి వచ్చినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. జమిలి ఎన్నికలపై అధ్యయ నానికి మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం ఒక ఉన్నత స్థాయి కమిటీని సైతం ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే.

**ఉమ్మడి ఓటర్ల జాబితాతో మేలు:** ఓటర్ల జాబితా విషయంలోనూ లా కమిషన్ కీలక సిఫార్సును తెరపైకి తీసుకొస్తోంది. లోక్‌సభ, శాసనసభలు, స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రస్తుతం వేర్వేరు ఓటర్ల జాబితాలను ఉపయోగిస్తున్నారు. వీటిని కేంద్ర ఎన్నికల సంఘం, రాష్ట్రాల ఎన్నికల సంఘాలు రూపొందిస్తున్నాయి. అన్ని రకాల ఎన్నిలకు ఒక ఉమ్మడి ఓటర్ల జాబితా ఉండాలన్నదే లా కమిషన్ ఉద్దేశమని సమాచారం. దీనివల్ల ఖర్చు, మానవ వనరుల వినియోగం గణనీయంగా తగ్గుతాయని అభిప్రాయపడుతోంది. ఉమ్మడి ఎన్నికల జాబితా కోసం ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని చెబుతోంది. జమిలి ఎన్నికల ప్రక్రియలో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు వేయడానికి ఓటర్లు పోలింగ్ బూత్‌కు కేవలం ఒకే ఒక్కసారి వెళ్లేలా చర్యలు తీసుకోవాలని లా కమిషన్ సూచిస్తోంది. అంటే ఒకే పోలింగ్ బూత్‌లో ఒకేసారి రెండు ఎన్నికల్లో ఓట్లు వేసేలా ఏర్పాట్లు ఉండాలని చెబుతోంది. జమిలి ఎన్నికలపై లా కమిషన్ సిఫార్సులు కొన్ని అనధికారికంగా బయటకు వచ్చినప్పటికీ తుది నివేదిక ఇంకా సిద్ధం కాలేదు. ఇంకా కొన్ని అంశాలపై మరింత అధ్యయనం చేయాల్సి ఉందని విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి.

**ఏడాది వ్యవధిలో రెండు దశలు:** లోక్‌సభ, శాసనసభలతోపాటు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై అధ్యయనం బాధ్యతను రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని కమిటీకి కేంద్ర ప్రభుత్వం అప్పగించింది. లా కమిషన్ మాత్రం ఏకకాలంలో లోక్‌సభ, శాసనసభల ఎన్నికలు నిర్వహించడంపై అధ్యయనం చేస్తోంది. కోవింద్ కమిటీ ఏర్పాటు నేపథ్యంలో లా కమిషన్ కూడా మూడు రకాల ఎన్నికలపై దృష్టి పెట్టినట్లు సమాచారం. లోక్‌సభ, శాసనసభల ఎన్నికలను ఒక దశలో, స్థానిక సంస్థల ఎన్నికలను రెండో దశలో నిర్వహించాలని లా కమిషన్ అభిప్రాయపడుతోంది.

## పీజీ సీట్ల తొలి జాబితా విడుదల

(మొదటి పేజీ తరువాయి)

సీట్లకు 30,176 మంది నమోదు చేసుకోగా 22,599 సీట్లను కేటాయించారు. వారిలో 16,496 మంది అమ్మాయిలు కాగా, 6,103 మంది అబ్బాయిలున్నట్లు టీఎస్‌సీపీజీఈటీ-2023 కన్వీనర్ ప్రొఫెసర్ పాండు రంగారెడ్డి వివరించారు. యూనివర్సిటీ క్యాంపస్ కళాశాలల్లోని సీట్లన్నీ కేటాయించినట్లు చెప్పారు. బీఈడీ, బీపీడీ పరీక్షల ఫలితాలు విడుదల కానందున ఎంఈడీ, ఎంపీడీ సీట్ల కేటాయింపును నిలిపివేశారు. ఎంఏ మరాఠీ, థియేటర్ ఆర్ట్స్, పర్షియన్ కోర్సులకు ఒక్క దరఖాస్తు కూడా రానందున.. సీట్ల కేటాయింపు నుంచి మినహాయించారు. సీట్లు సాధించిన విద్యార్థులు అక్టోబర్ 4 వరకు ఆయా కళాశాలల్లో రిపోర్టు చేయాలని సూచించారు.



## డెసెర్టినో షేక్స్ & మోర్ షోరూం ను ప్రారంభించిన డిప్యూటీ మేయర్ & ఎంఎంసీ బిఆర్ఎస్ అధ్యక్షులు స్థానిక కార్పొరేటర్

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే : ఈరోజు డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎంఎంసీ బిఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ ముఖ్య అతిధులుగా స్థానిక కార్పొరేటర్ రాజేశ్వరి వెంగయ్య చౌదరి తో కలిసి నిజాంపేట్ వాటర్ ట్యాంక్ ఎదురుగ నూతనంగా ఏర్పాటు అయినా డెసెర్టినో షేక్స్, మోర్ షోరూం ను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా అతిథులు నిర్వాహకులకు అభినందనలు, మరియు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ అధ్యక్షులు బొబ్బా శ్రీను, నాయకులు దశరథ్, కుమార్, యజమానులు బీరం రామకృష్ణ, బీరం శ్రీలత, ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి శంభీపూర్ క్రిష్ణ





కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే : బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ని నియోజకవర్గ పరిధిలోని ప్రజలు ఈరోజు శంభీపూర్ లోని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది, వారు వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎటువంటి సమస్యలు ఉన్నతన దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారంలో ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు.

## శరత్ నాయక్ ఆధ్వర్యంలో ఓయూ విద్యార్థి ఉద్యమ నాయకులు చేరిక



సికింద్రాబాద్, తార్నాక: సెప్టెంబర్ 29 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ వేదికగా తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమంలో ఓయూ కేంద్రంగా కీలకంగా పనిచేసిన విద్యార్థి నాయకులు తెలుగు పరిశోధక విద్యార్థి సుబ్బు నాయక్, ఎకనామిక్స్ పరిశోధక విద్యార్థి విజయ నాయక్,గిరిజన నేత రమేష్ రాథోడ్ వైరా నియోజకవర్గ గిరిజన యువ నాయకుడు శివాజీ నాయక్ అంబర్ పేట కు చెందిన గిరిజన యువ నాయకుడు రమేష్ నాయక్ మరియు ఇతర జిల్లాల నాయకులను గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు శరత్ నాయక్ ఆధ్వర్యంలో కండువా కప్పి ఆహ్వానించడం జరింగింది. ఈ సందర్భంగా శరత్ నాయక్ మాట్లాడుతూ గిరిజన శక్తి ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు, అనంతరం గిరిజన శక్తి సంఘం రాష్ట్ర కమిటీనీ షేక్ నాయక్ ప్రకటించారు. గిరిజన శక్తి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా సుబ్బు నాయక్, రాష్ట్ర చీఫ్ కోఆర్డినేటర్ గా రమేష్ రాథోడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా విజయ నాయక్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా శివాజీ నాయక్ , హైదరాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా రమేష్ నాయక్ లని నియమించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఓయూ అధ్యక్షులు హనుమంతు నాయక్, వంశీ నాయక్, సాయి, బాలు,బాబు నాయక్, మహేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

### ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్ నెస్ సెంటర్లో వారం వారం ఆరోగ్యమేళా

# ప్రజల ఆరోగ్య సంరక్షణే ప్రభుత్వ ధ్యేయం

### డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి

సికింద్రాబాద్, తార్నాక: సెప్టెంబర్ 29 (వాయిస్ టుడే ప్రతినిధి) ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల ఆరోగ్య సంరక్షణ ధ్యేయంగా కేసీఆర్ నేతృత్వంలోని ప్రభుత్వం పనిచేస్తుందని నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి తెలిపారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో అన్ని వసతులతో కూడిన ఆసుపత్రులను ప్రారంభించారని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అమలు పేచేస్తున్న ఆయుష్మాన్ భవ కార్యక్రమాన్ని రాష్ట్రపతి ద్రౌపది మురము వర్చువల్ గా ఆయుష్ పేద ప్రజలకు ఎంత వరకు ఉపయోగపడింది అని అలాగే వారి ఆరోగ్యం పట్ల ఏ మాత్రం జాగ్రత్తలు తీసుకోవాలి అనేది తెలిపారన్నారు, తార్నాక డివిజన్లోని లాలాపేట యు పి హెచ్ సి లో నిర్వహించిన కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతె శ్రీలత శోభన్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్ నెస్ సెంటర్లో వారం వారం ఆరోగ్యమేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మేళాలో ఉచిత మందులు వ్యాధి నిర్ధారణ సేవలతో కూడిన ఔట్ పేషెంట్ సేవలను అందించనున్నట్లు తెలిపారు. టెలి కన్సల్టేషన్ తో పాటు అసంక్రమిత వ్యాధుల స్క్రీనింగ్ కూడా అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. యోగా, వెల్ నెస్ సెషన్లు కూడా ఉంటాయన్నారు. డయాలసిస్, అవయవ మార్పిడి ఖరీదైన చికిత్సలను సైతం ప్రభుత్వ ఆసుపత్రుల్లో రాష్ట్ర ప్రభుత్వం



ఉచితంగా అందిస్తోందని చెప్పారు. నగరం నలుమూలల అత్యాధునిక సదుపాయాలతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు చేస్తున్నారని, నగరంలోని అన్ని వాడల్లో ప్రజలు వైద్య సదుపాయాన్ని వినియోగించుకునేందుకు బస్తీ దవఖానాలను సైతం ప్రారంభించి, అన్ని రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలను సైతం నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది,మెడికల్ ఆఫీసర్ షోషిల్య, పల్లవి ఇతర వైద్య సిబ్బంది మరియు బీ ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఖాజా పాషా, ఎర్ర నాగరాజు, హరిలాల్ , అనిల్ ,కల్యాణి, అనసూయ మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బేడ బుడగ జంగాలకు ప్రాధాన్యత ఇవ్వాలి

### తెలంగాణ బేడ బుడగ జంగాల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిరి పర్వతం



సికింద్రాబాద్, తార్నాక సెప్టెంబర్ 29 (వాయిస్ టుడే ప్రతినిధి): చట్టసభల్లో బేడ బుడగ జంగాలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని తెలంగాణ బేడ బుడగ జంగాల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిరి పర్వతం డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మాదిగల తర్వాత అత్యంత జనాభా కలిగిన బేడ బుడగ జంగాల ప్రజలు రాజకీయంగా చైతన్యవంతులు అవ్వాలని ఆయన సూచించారు. తెలంగాణ బేడ బుడగ జంగాల పోరాట సమితి జెండాను శుక్రవారం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి హిందూ విద్యాసంస్థల చైర్మన్ రేపాక ప్రదీప్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్కరించి మాట్లాడారు. ఉద్యమాల గడ్డ ఉస్మానియా యూనివర్సిటీలో జెండా ఆవిష్కరించడం అభినందనీయమన్నారు. బేడ బుడగజంగాల ప్రజలు ఐక్యతతో కలిసి పోరాడినప్పుడే అభివృద్ధి సాధ్యమని ఆయన పేర్కొన్నారు. అనంతరం గిరి పర్వతం మాట్లాడుతూ ప్రతి రాజకీయ పార్టీ బేడ బుడగ జంగాలకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే ఒక నియోజకవర్గాన్ని ఎంచుకొని తమ సామాజిక వర్గం నుండి 100 మందికి పైగా పోటీ చేస్తామని చెప్పారు. తమ సామాజిక వర్గ ప్రజలు అభివృద్ధి చెందాలంటే, తమ నాయకులు చట్టసభల్లో ఉండి తీరాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలంగాణ బేడ బుడగ జంగాల రాష్ట్ర ఉపాధ్యక్షులు పాస్తం శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కళ్లెం వెంకటేష్, భువనగిరి జిల్లా అధ్యక్షులు కళ్లెం ముత్తు, యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి తూర్పాటి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఏఎంఎస్ విద్యార్థినులకు ఉపాధి నైపుణ్యాలు కల్పించేందుకు అవగాహనా ఒప్పందం



సికింద్రాబాద్, తార్నాక: సెప్టెంబర్ 29 (వాయిస్ టుడే ప్రతినిధి) ఉస్మానియా యూనివర్సిటీలోని ఆంధ్రమహిళా సభ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ ఫర్ వుమెన్ ఎకానమిక్స్ విభాగంలో విద్యార్థినులకు ఉపాధి నైపుణ్యాలను నేర్పించేందుకు యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ అనే సంస్థతో అవగాహనా ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ప్రకారం విద్యార్థినులకు సాఫ్ట్ స్కిల్స్ డెవలప్మెంట్, రెజ్యూమ్ ప్రిపరేషన్, మాక్ ఇంటర్వ్యూస్, ఇంటర్న్షిప్స్ వంటి కార్యక్రమాలతో విద్యార్థినులు ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవచ్చని అధికారులు వివరించారు. దీనిని యూజీ, పీజీ విద్యార్థినులు వినియోగించుకోవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మెన్, మాజీ ఐఏఎస్ అధికారి డాక్టర్ చక్రపాణి, కార్యదర్శి డాక్టర్ రజని, ప్రిన్సిపల్ డాక్టర్ కె.ఝాన్సీరాణి, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ కరుణాదేవి, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఏ ప్రమీల, ఎకానమిక్స్ విభాగం హెడ్ డాక్టర్ గంట హిమబిందు, మేథ్స్ అండ్ స్టాటిస్టిక్స్ విభాగం హెడ్ శారద, యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సీఈవో రేఖా శ్రీనివాసన్ తదితరులు పాల్గొన్నారు.



## 1,27, 501.లడ్డు కైవాసం చేసుకున్న చంద్రమోహన్ (వ్యాపారి)

జూబ్లీహిల్స్ సెప్టెంబర్ 29 (వాయిస్ టుడే) వెంకటగిరి యూత్ అసోసియేషన్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో (25 వ సంవత్సరం) నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పోటాపోటీగా జరిగిన లడ్డూ వేలం పాటలో స్థానిక వెంకటగిరి వ్యాపారి ఆవుల చంద్రమోహన్ (చందు) లడ్డును 1,27, 501(అక్షరాల ఒక లక్ష 27 వేల 501) లడ్డును కైవసం చేసుకున్నారు ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నిర్వాహకులు అధ్యక్షులు పులి రామ్, ఉపాధ్యక్షులు బరిగల జ్ఞానేశ్వర్, లక్ష్మారెడ్డి, జనరల్ సెక్రెటరీ బడుగు సతీష్, మిగతా కమిటీ మెంబర్స్ రవికుమార్ గౌడ్, రాజేందర్ గుప్తా, మార్గం శ్రీనివాస్, నాగార్జున, శ్రీనివాస్, రవికుమార్, సందీప్, హరి కిషోర్, సర్వేశ్వర్ , నీలేశ్వర్ తదితరులు పాల్గొన్నారు కార్యక్రమం అనంతరం లడ్డు విజేతను సన్మానం చేసి బ్యాండ్ బాజా భజంత్రీలు తో ఊరేగింపుగా వారింటికి తీసుకెళ్లారు.

## గణనాధుని లడ్డు 20వేల ఒక్క రూపాయి

జూబ్లీహిల్స్ 28 సెప్టెంబర్( వాయిస్ టుడే) బోరబండ సైట్ 3 వీకర్ సెక్షన్ లోని వినాయక చవితి పురస్కరించుకుని బంజారా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బోరాబండ డివిజన్ సైట్-3, సేవాలాల్ బస్తీలో వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా 11 రోజులపాటు వినాయక ఉత్సవాల వేడుకలు ఘనంగా జరుపుతున్నారు ఈ సందర్భంగా 11వ రోజు నిమార్జనానికి తరలి వెళ్తున్న తరుణంలో నిర్వహించిన గణానాథుని లడ్డు వేలంపాటలో శ్రీనివాస్ పవార్ పాల్గొని 20,001 రూపాయలకు కైవసం చేసుకున్నారు, బంజారా యూత్ అసోసియేషన్ సభ్యులు సైట్-3 సేవాలాల్ బస్తీ అధ్యక్షుడు వాంకడోత్ కుమార్ , శ్రీనివాస్ పవార్ దంపతులను ఘనంగా సన్మానించి లడ్డును అందజేశారు.





## ప్రశాంతంగా గణేష్ నిమజ్జనోత్సవాలు

### రాచకొండ సీపీ డిఎస్ చౌహన్

ఎల్బీనగర్, వాయిస్ టుడే: గణేష్ నవరాత్రి ఉత్సవాలను మండప నిర్వహకులు, భక్తులు, వివిధ శాఖల అధికారుల సహకారంతో ప్రశాంత వాతావరణంలో నిర్వహించడం జరిగిందని రాచకొండ పోలీసు కమీషనర్ డిఎస్.చౌహన్ అన్నారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా సరూర్నగర్ మినీ ట్యాంక్ బండ్ వద్ద ముందస్తుగా ఏర్పాట్లను చేశారు. నిమజ్జనం నిమిత్తం వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకున్నారు. సరూర్నగర్ మినీ ట్యాంక్ బండ్ వద్ద జరుగుతున్న గణేష్ నిమజ్జనాన్ని రాచకొండ పోలీసు కమీషనర్ చౌహాన్ నిమజ్జన సరళనిని పరిశీలించారు. ఈ సందర్భంగా సిపి చౌహాన్ మాట్లాడుతూ గణేష్ నిమజ్జనం సందర్భంగా ముందుగా చర్యలను చేపట్టడం వల్ల ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిమజ్జనం ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగాయని వివరించారు. గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేందుకు పోలీసు శాఖతోపాటు జిహెచ్ఎంసి, విద్యుత్, ఇతర విభాగాలు సహకరించాయని, అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సిపి చౌహాన్ వెంట ఎల్బీనగర్ డీసీపీ సాయిశ్రీ, ఎల్బీనగర్ ఏసీపీ జానకిరెడ్డి, సీఐలు అంజిరెడ్డి, శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## శ్యాంసుందర్ సేవలు అభినందనీయం

### ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్త

**పీఅండ్ టీ కాలనీలో మహా అన్నదానం**

ఎల్బీనగర్, వాయిస్ టుడే: ఆకలితో ఉన్న వారి ఆకలిని తీర్చేందుకు గుండ శ్యాంసుందర్ చేస్తున్న కృషి అభినందనీయమని ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్త అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం గడ్డిఅన్నారం డివిజన్ పీ అండ్ టీ కాలనీలోని శైలజ ప్రీమియర్ అపార్ట్మెంట్ అధ్యక్షులు, సంఘ సేవకులు గుండ శ్యాంసుందర్ ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జనానికి వచ్చే భక్తులకు మహా అన్నదానం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్త హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ గత 11 ఏళ్లుగా గుండ శ్యాంసుందర్ ఆధ్వర్యంలో భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని అన్నారు. అనంతరం అతిథులను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బద్దుల వెంకటేష్ యాదవ్, కాలనీల అధ్యక్షులు జి.రఘు, అశోక్, లంక లక్ష్మీనారాయణ, వైవీ.కృష్ణారెడ్డి, బాలరాజు, శ్యామల, శ్రీనివాస్, శ్రీధర్, రమణ, సత్యవతి, భక్తులు పాల్గొన్నారు.




### పేద ప్రజలకు ఎంతో ఆసరాగా

## బిఆర్ఎస్ సంక్షేమ పథకాలు

**రూ. 21,02,436 లక్షల విలువ చేసే కళ్యాణ లక్ష్మీ, శాదీ ముబారక్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే కేపి వివేకానంద్**

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే : కొంపల్లి మున్సిపాలిటీ పరిధికి చెందిన 21 మంది లబ్ధిదారులకు రూ. 21,02,436 విలువ చేసే కళ్యాణ లక్ష్మీ, శాదీ ముబారక్ చెక్కులను కొంపల్లి లోని మున్సిపల్ కార్యాలయం వద్ద ఈరోజు ఎమ్మెల్యే కేపి వివేకానంద్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్ తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకం.. పేద ప్రజలకు ఎంతో ఆసరాగా నిలుస్తుందన్నారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని పేర్కొన్నారు.. పేదింటి ఆడబిడ్డల పెళ్లికి ఆర్థికంగా ఇబ్బందులు పడొద్దనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ శాఖ అధికారులు, కొంపల్లి మున్సిపల్ బిఆర్ఎస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్ రవి యాదవ్, వసంత, సీనియర్ లీడర్స్ జండా కుమార్ గౌడ్, బొల్లం వేణు యాదవ్, నరహరి, మహిళా ప్రెసిడెంట్ సంగీత రెడ్డి, లబ్ధిదారులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్..

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ కాలనీలకు చెందిన సంక్షేమ సంఘాల ప్రతినిధులు మరియు బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఈరోజు ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ని తన నివాసం వద్ద కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలపై వినతి పత్రాలు, ఆహ్వాన పత్రికలు అందజేశారు. సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి వాటి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## ఎరుకల సామాజిక వర్గానికి రెండు ఎమ్మెల్యే టికెట్ లు ఇవ్వాలి



సికింద్రాబాద్, తార్నాక:సెప్టెంబర్ 29(వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్క రాజకీయ పార్టీ ఎరుకల సామాజిక వర్గానికి సంబంధించిన వ్యక్తులకి రెండు చొప్పున ఎమ్మెల్యే టికెట్లు ప్రకటించాలని నేషనల్ ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ తెలంగాణ ప్రెసిడెంట్ మేడ శ్రీను డిమాండ్ చేశారు. ఈ మేరకు ఓయూ లో ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్రంలో ఎరుకల సామాజిక వర్గానికి ఏ పార్టీ కూడా ఒక్క ఎమ్మెల్యే టికెట్ కేటాయించక పోవడం దారుణం అన్నారు. కాంగ్రెస్ పార్టీలో గత పది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ జెండా మోస్తూ మహబూబాబాద్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ లో క్రియాశీలకంగా ఉంటూ ప్రతి ఒక్కరికి న్యాయం చేకూరే విధంగా పనిచేస్తున్నటువంటి రాయపురం సాంబయ్య కి కాంగ్రెస్ పార్టీ గుర్తించి మహబూబాబాద్ అసెంబ్లీ స్థానం ఎమ్మెల్యే టికెట్ ప్రకటించాలని కోరారు. అలాగే వైరా నియోజకవర్గంలో ఎరుకల సామాజిక వర్గానికి సంబంధించిన సమస్యలు పరిష్కరిస్తూనే వైరా నియోజకవర్గంలో ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ నిత్యం ప్రజల్లో ఉండే కూతాడి కుమార్ కు వైరా టికెట్ కేటాయించాలని కోరారు. వైరా నియోజకవర్గం అభివృద్ధికై ఆయన ఎంతో కృషి చేస్తున్నారని అలాంటి వ్యక్తికి కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇస్తే వైరా నియోజకవర్గం అభివృద్ధి దిశగా దూసుకెళ్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మీద ఎరుకల విద్యార్థులకు నమ్మకం ఉందని తప్పకుండా రెండు టికెట్లు ప్రకటిస్తారని మేము విశ్వసిస్తున్నామని తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీ కూడా ఎరుకల సామాజిక వర్గానికి తప్పకుండా రెండు ఎమ్మెల్యే టికెట్ లు కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ సమ్మయ్య, వినయ్, దేవర నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రప్రస్థ కాలనీ వినాయకుడి లడ్డూను దక్కించుకున్న రాజు



బాగ్ అంబర్ పేట:- సెప్టెంబర్ 29 ( వాయిస్ టూ డే) బాగ్ అంబర్ పేట డివిజన్ ఇంద్రప్రస్థ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుడి లడ్డూ వేలం శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. కాలనీకి చెందిన ఆర్టిస్ట్ కోటం రాజు ఓంకార్ రూ. 51,600 కు వేలంపాట పాడి లడ్డూను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు లడ్డును ఆయనకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్లు ఓం శ్రీ గోపాలకృష్ణ, సునీల్ రెడ్డి, ప్రీతి తదితరులు పాల్గొన్నారు.

## వినాయక పూజలో కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హామీద్ పటేల్

కొండాపూర్ డివిజన్ పరిధిలోని రాజా రాజేశ్వరి కాలనీలో, కేఆర్ఆర్ గణేష్ ఉత్సవ కమిటీ వారు ఏర్పాటు చేసిన వినాయక మండపానికి, జై శ్రీ రామ్ మహా గణపతి ఉత్సవ కమిటీ వారు ఏర్పాటు చేసిన వినాయక మండపాలకు మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్, బీఆర్ఎస్ పార్టీ జీహెచ్ఎంసీ ఫ్లోర్ లీడర్ జగదీశ్వర్ గౌడ్ తో కలసి కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హామీద్ పటేల్ విచ్చేసి, గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# గణనీయమైన వృద్ధిలో బీ2బీ మార్కెట్



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: బిజినెస్-టు-బిజినెస్ (బీ2బీ) ఇ-కామర్స్ మార్కెట్ గణనీయమైన వృద్ధిని సాధిస్తోందని ఆఫ్బిజినెస్ ప్రాంతీయ అధిపతి మోహిత్ చౌధురి అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్, హైదరాబాద్ (జీఎస్ హెచ్) విద్యార్థులతో.. శుక్రవారం ఆయన ముఖాముఖి నిర్వహించారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థలు తమ అవసరాల సేకరణ కోసం బీ2బీ మార్కెట్ ప్లేస్లలోకి ప్రవేశిస్తున్న ధోరణిని ఆయన వివరించారు. భారత స్ట్ బీ మార్కెటిస్లు 2030 వాటికి 200 బిలియన్ల డాలర్ల విలువెన మార్కెట్ అవకాశాన్ని చేరుకునే సామర్థ్యాన్ని కలిగి ఉందన్నారు.బీ2బీ పరిశ్రమలోని ఆశాజనక కెరీర్ అవకాశాల గురించి విలువైన అంతర్గత అంశాలను ఆయన వెల్లడించారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలపై దృష్టి సారించే ప్రముఖ భారతీయ స్టార్టప్ ఆఫ్ బిజినెస్ అన్ని ముడిపదార్థాల సేకరణను సులభతరం చేయడానికి, ఎంఎస్ఎంఈలకు ఆర్థిక వెసులుబాటు కల్పించడానికి ఉద్దేశిందన్నారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు విలువను పెంచడానికి నిధులను కేటాయించినట్టు చెప్పారు.

గీతమ్ మేనేజ్మెంట్ విద్యనభ్యసిస్తున్న ఔత్సాహిక మేనేజర్లు లింగ్డన్లో తను బయోడేటాను పాందు. పరచాలని మోహిత్ సూచించారు. బీబీ పరిశ్రమలో ఒక ప్రొఫెషనల్ నెట్వర్కు సృష్టించడానికి ఇది ఉపకరిస్తుందని, అందులో పనిచేయాలనే ఆసక్తి ఉన్నవారు తమ బయోడేటాను పంపించాలని చెప్పారు. విద్యార్థులను ప్రశ్నించి, వారినుంచి జవాబులు రాబడుతూ అద్యంతం ఉత్సాహభరితంగా ఈ ముఖాముఖి నిర్వహించారు. వారు సంధించిన పలు ప్రశ్నలకు ఆకట్టుకునే రీతిలో జవాబులిచ్చారు.

# క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం

### వచ్చే నెల 3న కేటీఆర్ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కృష్ణారావు పిలుపు



కూకట్ పల్లిబీ సెప్టెంబర్ 29(వాయిస్ టుడే) కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు, కార్యదర్శులు, టిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా తదితరులతో కలిసి శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులను ప్రజలకు అర్థమవుతుందని అలాగే సంక్షేమ పథకాలకు సంబంధించి ఎక్కడా ఎటువంటి ఇబ్బంది కలగకుండా నిరుపేదలకు అందేవిధంగా అందరూ సహకరించాలని సూచించారు. గత 45 రోజులుగా నిర్వహించిన పాదయాత్రలో గుర్తించిన చిన్న చిన్న సమస్యలను కూడా పరిష్కరిస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలో అక్టోబర్ 3న ఫోరమ్ మాల్ కేటీఆర్ పార్కు వద్ద జరుగు కూకట్ పల్లి నియోజకవర్గం ప్రగతి నివేదన సభలో మంత్రి కేటీఆర్ విచ్చేస్తున్న సందర్భంగా ప్రతి ఒక్కరూ తమ డివిజన్ పరిధిలో నుండి పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

# అభివృద్ధి సంక్షేమంలో అగ్రస్థానంలో నిలిచింది

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్పల్లి : సెప్టెంబర్ 29(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్ లో రూ. 3 కోట్ల రూపాయలతో సీసీ రోడ్లు, అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తో కలసి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్వర్ణదామ నగర్, లక్షలతో ఆర్ ఆర్ నగర్, కళింగ, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని గంగపుత్ర కాలనీ, మల్లికార్జున్ కాలనీ రోడ్ నెంబర్ 4, సాయి కృష్ణానగర్, సిండికేట్ బ్యాంక్ ఆఫీసర్స్ కాలనీ, ముస్లిం బస్తీ, మస్జిద్ బ్యాక్ సైడ్, అంజయ్య నగర్ లైన్ నిర్మాణ పనులను ప్రారంభించుకుమన్నారు. ఇప్పటికే నియోజకవర్గం పరిధిలోని బాలానగర్, మూసాపేట, కూకట్ పల్లి, అల్లాపూర్, ఫతేనగర్ వంటి డివిజన్లలో గత 45 రోజులుగా పాదయాత్రలు చేస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించుకున్నామని, గత 45 రోజులుగా నియోజకవర్గంలోని అన్ని డివిజన్లో పాదయాత్ర చేపట్టి ప్రజా సమస్యలను తెలుసుకు న్నామని, పాదయాత్రలో భాగంగా పలు కాలనీలో చిన్న చిన్న సమస్యలు తమ దృష్టికి వచ్చాయన్నారు. పాదయాత్రలో వచ్చిన సమస్యలను పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో 122 కోట్లతోనే రోడ్లు, డ్రైనేజీలు పనులకు శంకుస్థాపన చేస్తున్నామన్నారు. ప్రజలకు ఇచ్చిన మాటను తప్పకుండా అభివృద్ధి చేసి చూపించే ప్రభుత్వం కేసిఆర్ ప్రభుత్వం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. జీహెచ్ఎంసి అధికారులు ఈ ఈ గోవర్ధన్ గౌడ్, డి ఈ బాలకృష్ణ, ఏ ఈ అరవింద్ రావు, ఏ ఈ తేజ వాటర్ వర్క్స్, వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నరేందర్ గౌడ్ కర్రె జంగయ్య బల్వంత్ రెడ్డి మాక్కల నర్సింగరావు సయ్యద్ ఎజాజ్ ఇర్ఫాన్ హరినాథ్ బుర్రి యాదగిరి మట్టి శ్రీనివాస్ జాంగిర్ మల్లేష్ యాదవ్ ఉదయ్ రాణి మిరాజ్ సలీం జెకె అశోక్ గోపాల్ కనకరాజ్ అశోక్ మధుకర్ నరసింహ గణేష్ అరుణ్ శ్రీనివాసరెడ్డి ఫెరోజ్ భాయ్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించిన మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్

కూకట్ పల్లిబీ సెప్టెంబర్ 29 (వాయిస్ టుడే) శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఆదిత్య నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపంలో 28వ తారీకు గురువారం మధ్యాహ్నం అన్నప్రసాద కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ మున్నూరు కాపు సంఘం సంయుక్త కార్యదర్శి నిరంజన్ పటేల్, వేములవాడ రాజరాజేశ్వరి సంఘం ట్రస్ట్ వైస్ చైర్మన్ చింత పంటి భూమయ్య పటేల్ వారిని శాలువతో సన్మానించి ఈ కార్యక్రమానికి విచ్చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

వారితోపాటు రాష్ట్ర ఉపాధ్యక్షులు జల్లేపల్లి వెంకటేశ్వర్లు పటేల్, రాష్ట్ర కార్యదర్శి తేళ్ల హరికృష్ణ పటేల్, కూకట్ పల్లి అధ్యక్షులు బాశెట్టి నర్సింగ్ రావు పటేల్, ఆకుల కృష్ణ పటేల్, గ్రేటర్ హైదరాబాద్ మహిళా విభాగం సభ్యురాలు ఆకుల సుకన్య, కూకట్ పల్లి పాత్రికేయులు జ్యోతి శ్రీనివాస్, జనం సాక్షి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆ గణనాధుని కృపకు పాత్రులయ్యారు.



## గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కె.యం. ప్రతాప్

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే : 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని, కుత్బుల్లాపూర్ గ్రామంలో, జై భీమ్ యూత్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్ విచ్చేసి గణనాధునికి ప్రత్యేక పూజ నిర్వహించి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కె.యం.ప్రతాప్ మాట్లాడుతూ కులమతాలు, ప్రాంతాలు వేరైనా శ్రీ వినాయక పూజా కార్యక్రమాలను అందరూ కలిసిమెలిసి నిర్వహిస్తున్నందుకు జై భీమ్ అసోసియేషన్ వారిని అభినందించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని శ్రీ విఘ్నేశ్వరుని వేడుకున్నట్టు తెలిపారు. జై భీమ్ అసోసియేషన్ వారు మరిన్ని మంచి కార్యక్రమాలను చేయడానికి శక్తిని ప్రసాదించాలని, తలపెట్టిన ప్రతి కార్యక్రమాలు దిగ్విజయం కావాలని, శ్రీ విఘ్నేశ్వరుని వేడుకున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో జై భీమ్ యూత్ అసోసియేషన్ చైర్మన్ చిట్యాల చందర్, అధ్యక్షులు చిట్యాల ప్రదీప్ కుమార్, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, కోశాధికారి సిద్ధులు గౌడ్, సంయుక్త కార్యదర్శి రాము, ఉపాధ్యక్షులు నాయుడు, సభ్యులు, గోవింద్, సత్తయ్య, సాయి రమణ మరియు బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## గణేష్ కు ప్రత్యేక పూజలు నిర్వహించిన రఘునాథ్ యాదవ్..

శేరిలింగంపల్లి సెప్టెంబర్ 29 వాయిస్ టుడే కరస్పాండెంట్: నియోజకవర్గంలోని వివిధ కాలనీల్లో రాష్ట్ర నాయకులు రఘునాథ్ యాదవ్ విగ్నేశ్వరుణ్ణి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం కొండపూర్, హైదర్ణగర్,లింగంపల్లి.డివిజన్ లోని రాఘవేంద్ర కాలనీ,పాపి రెడ్డి కాలనీ,మార్తాండనగర్ తదితర కాలనీలలో మండపాలను సందర్శించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలలో తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కే.శశికాంత్, రాములు గౌడ్, సలీం భరత్ యాదవ్, కిరణ్ రెడ్డి, నిర్మల, రామకృష్ణ, వెంకటేశ్వర్ రెడ్డి, మోసిన్,సాయి కిరణ్, గౌతమ్, శేఖర్, మధు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ముగిసిన రుద్రారం సిద్ధి గణపతి వార్షిక బ్రహ్మోత్సవాలు




వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: పటాన్ చెరువు మండల పరిధిలోని రుద్రారం గ్రామ శ్రీ గణేష్ గడ్డ సిద్ధి గణపతి దేవస్థానంలో వినాయక చవితిని పురస్కరించుకొని నిర్వహిస్తున్న వార్షిక బ్రహ్మోత్సవాల ముగింపు కార్యక్రమానికి పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గణనాథుని తీర్థ ప్రసాదాలు స్వీకరించి రథోత్సవ కార్యక్రమాన్ని రుద్రారం గ్రామ సర్పంచ్ సుధీర్ రెడ్డి, ఈవో మోహన్ రెడ్డి, ఆలయ సిబ్బంది తో కలిసి భక్తుల సమక్షంలో ప్రారంభించారు. అనంతరం ఇరువురు మాట్లాడుతూ.. గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని మరియు గణనాథుని లడ్డూ వేలంలో మొదటి లడ్డును సంగారెడ్డి నివాసి టి మహేష్ బాబు3.80000 లకు సొంతం చేసుకున్నారు, రెండవ లడ్డు శంకర్పల్లి నివాసి సాయిదీప్ రెడ్డి 2,30,000 కు సొంతం చేసుకున్నారు, మూడవ లడ్డు తునికి నారాయణరెడ్డి 1,70,000 వేలకు సొంతం చేసుకున్నారు వీరి కుటుంబాలకు స్వామివారి దయ ఉండాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుధీర్ రెడ్డి, డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, దశరథ్ రెడ్డి,మాజీ ఎంపీపీ గాయత్రీ పాండు, ఎంపీటీసీలు హరి ప్రసాద్ రెడ్డి, మన్నే రాజు, , ఆలయ మాజీ చైర్మన్ నరసింహారెడ్డి, ఈవో మోహన్ రెడ్డి, ఆలయ కమిటీ డైరెక్టర్లు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

### ప్రకృతి రమణీయ దృశ్యాల మధ్య వెలసిన

# బల్కంపేట ఎల్లమ్మ తల్లి

## అధికారులు, సినిమా యాక్టర్లు అమ్మవారిని దర్శించుకుంటారు



శేరిలింగంపల్లి సెప్టెంబర్ 29 వాయిస్ టుడే (కే. బి.రాజు) దాదాపు 700 ఏళ్లక్రితం హైదరాబాదు నగరం ఏర్పడకముందు బల్కంపేట చుట్టూ పొలాలతో ఒక చిన్న గ్రామంగా ఉండేది. ఒక రైతు తన పొలంలో బావిని తవ్వుతూ ఉండగా అమ్మవారి ఆకృతితో ఉన్న బండరాయి అడ్డొచ్చింది. భక్తితో ఆ విగ్రహాన్ని ఒడ్డుకు చేర్చాలని ప్రయత్నించినా, కదలకపోవడంతో వూళ్లోకెళ్లి జనాన్ని తీసుకొచ్చాడు. తలో చేయీ వేసినా కదలలేదు. 'ఇక్కడి నుంచే పూజలు అందుకోవాలన్నది అమ్మవారి అభీష్టం కావచ్చు. దైవనిర్ణయాన్ని కాదనడానికి మనం ఎవరం?' అని శివసత్తులు ఇచ్చిన సలహాతో, మూలవిరాట్టు బావి లోపలనే ఉంచి ఒడ్డున నిలబడే పూజలు చేసేవారు. కొంతకాలానికే, రేణుకా ఎల్లమ్మ మహిమలు చుట్టుపక్కల ప్రాంతాలకూ విస్తరించడంతో, ఓ చిన్న ఆలయం వెలసింది. రాజా శివరాజ్ బహద్దూర్ అనే సంస్థానాధీశుడి హయాంలో 'బెహలూఖాన్ గూడా' గా పిలువబడిన ఈ ప్రాంతం, తరువాతికాలంలో బల్కంపేటగా మారిపోయింది. ఎల్లమ్మతల్లి 'బల్కంపేట ఎల్లమ్మ'గా సుప్రసిద్ధురాలైంది. 1919లో దేవాలయ నిర్మాణం జరిగింది.

### ఉత్సవాలు

ఏటా ఆషాఢ మాసం మొదటి మంగళవారం ఎల్లమ్మతల్లి కల్యాణోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. మూడురోజుల పాటూ జరిగే ఉత్సవాల్ని చూడ్డానికి ముల్లోకాల నుంచీ దేవతలు దిగొస్తారని ప్రతీతి. దాదాపు ఐదు లక్షలమంది జనం హాజరవుతారు. అంతేకాకుండా ప్రతి ఆది, మంగళ, గురువారాలు అమ్మకు అత్యంత ప్రీతిపాత్రమైన రోజులు కనుక ఆ మూడు రోజుల్లో వేలసంఖ్యలో భక్తుల వచ్చి అమ్మవారిని దర్శించుకుంటారు.



### ప్రత్యేకత

అమ్మవారి స్వయంభూమూర్తి శిరసుభాగం వెనుక నుంచీ నిత్యం జలధార ప్రవహిస్తూ ఉంటుంది. ఆ పవిత్ర జలాన్నే భక్తజనం మహాతీర్థంగా స్వీకరిస్తారు. ఆ నీటితో ఇళ్లను శుద్ధిచేసుకుంటే భూతప్రేతపిశాచాది దుష్టశక్తులు పారిపోతాయని ఓ నమ్మకం. స్నానమాడే నీటిలో కాస్తంత తీర్థం కలుపుకుంటే గజ్జి, తామర మొదలైన చర్మరుగ్మతలు తొలగిపోతాయని భక్తులు విశ్వసిస్తారు.

# 118వ రోజు ప్రగతి యాత్ర...

### 5 కోట్ల 12 లక్షల వ్యయంతో కొంపల్లి లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కె పి వివేకానంద్

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే : కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఈరోజు ఎమ్మెల్యే కె పి వివేకానంద్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, వైస్ చైర్మన్ గంగయ్య తో కలిసి 1,2,3,5,6,7,8,12,13,14, 15, 16, 17 వ వార్డ్ పరిధిలో ప్రగతి యాత్ర లో భాగంగా 30 చోట్ల 5 కోట్ల 12 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి నిర్మాణ పనులకు, ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో నియోజకవర్గ పరిధిలోని వేళా కోట్ల తో పలు అభివృద్ధి చేసుకోవడం జరిగింది అని, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అన్నివర్గాల సంక్షేమం అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్నారని, 9 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో చేస్తున్న అభివృద్ధికి ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారన్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక కౌన్సిలర్లు, మున్సిపాలిటీ అధ్యక్షులు, కాలనీ సంక్షేమ సంఘ నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

**బస్తీ దావాఖన, ఓపెన్ జిమ్, సెప్టిక్ ట్యాంక్, కమ్యూనిటీ హాల్లు, సీసీ రోడ్, రాయల్ పార్క్, వాటర్ సంప్, హైమస్ట్ పోల్స్ , స్మశాన వాటిక ప్రహరీ గోడ, అంగన్వాడీ భవనము, దోభి ఘాట్ నిర్మాణ పనులకు, ప్రారంభోత్సవాలు,శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే కె పి వివేకానంద్.**





## బోడుప్పల్ కార్పొరేషన్ చెంగిచెర్ల లో పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన

బోడుప్పల్,సెప్టెంబర్ 29(వాయిస్ టుడే) : బోడుప్పల్ నగర పాలక సంస్థ యందు కార్మికశాఖామాత్యులు చామకూర మల్లారెడ్డి పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ముందుగా బొల్లిగూడెం ప్రధాన రహదారి లో 84 లక్షలతో బిటి రోడ్డు పనులు మరియు టెలిఫోన్ కాలనీ 60 ఫీట్ల రోడ్డులో 1 కోటి రూపాయల బీటి రోడ్డు మరియు చెంగిచర్ల ఆఫీస్ సమీపంలో 93 లక్షలతో బిటి రోడ్డు తదుపరి (ఆర్ టి సి) డిపో కు వెళ్లే దారిలో 20 లక్షలతో బీట్ రోడ్డు మరియు చిలుకనగర్ రోడ్డు రీ కార్పెటింగ్ 1 కోటి రూపాయలు, తిరుమల మీడోస్ కాలనిలో 30 లక్షలతో ఘాట్ పూజ ఘాట్ పనులను మేయర్ సామల బుచ్చిరెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం వీరారెడ్డి నగర్ కాళనిలో సీనియర్ సిటిజన్ భవనానికి పనులు ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో (బిఆర్ఎస్) ఆధ్యక్షులు మంద సంజీవ రెడ్డి , డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవిగౌడ్, కార్పొరేటర్లు, బింగి జంగయ్య యాదవ్, కొత్త చందర్ గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొత్త రవి గౌడ్, కో - అప్షన్ సభ్యులు రంగా బ్రమ్మన్న, సీనియర్ నాయకులు, యువజన విభాగం మరియు మున్సిపల్ కమీషనర్ వేణుగోపాల రెడ్డి , అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పథంలో రామచంద్రాపురం

- **పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
- **ఒకే రోజు రూ.26 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు**

రామచంద్రాపురం: రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళు_న్నామని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో 26 కోట్ల రూపాయలతో చేపట్టనున్న సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు వివిధ భవనాలు నిర్మాణ పనులకు శుక్రవారం శంకుస్థాపన చేసి, పూర్తయిన అభివృద్ధి కార్యక్రమాలను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కాలనీలు విస్తరిస్తున్నాయని, ఇందుకు అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. ప్రణాళిక బద్ధంగా నిధులు కేటాయిస్తూ సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఒకేరోజు 26 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం కేవలం కేసీఆర్ ప్రభుత్వం ద్వారానే సాధ్యమైందనీ అన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బూరుగడ్డ పుష్ప నాగేష్, మాజీ కార్పొరేటర్ అంజయ్య యాదవ్, సీనియర్ నాయకులు ఆదర్శ్ రెడ్డి, నాగేష్ యాదవ్, టీఆర్ఎస్ పార్టీ సర్కిల్ అధ్యక్షులు పరమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ప్రమోద్ గౌడ్, ఐలేష్, గ్రంథాలయ కమిటీ డైరెక్టర్ కుమార్ గౌడ్, జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ సురేష్, సీనియర్ నాయకులు, కాలనీల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## 1వ డివిజన్ పరిదిలో అభివృధి పనులకు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉంది

### కార్పొరేటర్ బింగీ జంగయ్య యాదవ్

బోడుప్పల్, సెప్టెంబర్ 29 (వాయిస్ టుడే) : బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని జలమండలి ఆఫీసు నుండి బోల్లిగుడెం వరకు ఉన్నటువంటి మెయిన్ రోడ్ బీటీ రోడ్ పుననిర్మనం కోసం ఎస్టిమేట్ 93.5 లక్షలు రూపాయల నిధులతో నిర్మించడం కోసం ఈరోజు మన 1వ డివిజన్ కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్ అధ్వర్యంలో మంత్రి చామకుర మల్లారెడ్డి చేతులమీదుగా శంకుస్థాపన చేయడం జరిగింది. ఇ కార్యక్రమంలో మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, సెక్రెటరీ, యూత్ నాయకులు,పార్టీ పెద్దలు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది . కార్యక్రమంలో కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్ మాట్లాడుతూ వర్షాల కారణం వల్ల రోడ్ పడైపోయి వహనదరులకు రాకపోకలకు చాలా ఇబ్బంది కలుగుతునందున ఇ పనులను త్వరితగతిన పూర్తిచేస్తామని మంత్రి హామీ ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.

## బట్రాజు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం



పీర్జాదిగూడ, సెప్టెంబరు 29 (వాయిస్ టుడే) : పిజ్జాదిగూడలో 15-10-2023 నా జరగబోవు మేడ్చల్ మల్కాజ్గిరి బట్రాజు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి చామకూర మల్లారెడ్డి, మేయర్ జక్కా వెంకట్ రెడ్డి ని ముఖ్య అతిథులుగా ఆహ్వానించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూర్ణచంద్ర రాజు, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు అంబటి బాపిరాజు, కార్యదర్శి వ్యాసబట్టు బాలరాజు, మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఆ దూరి నరసింహ రాజు, మేడ్చల్ జిల్లా కన్వీనర్ బిరుదు రాజు, వెంకట్ రాజు తదితరులు పాల్గొన్నారు

## మల్లారెడ్డి కి ఆహ్వాన పత్రిక అందజేసిన మేడిపల్లి - విశ్వకర్మ సంఘం నాయకులు



మేడిపల్లి, సెప్టెంబర్ 29 (వాయిస్ టుడే) : పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేడిపల్లి లో గల శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి దేవాలయ ప్రాంగణంలో తేది:01:10:2023 రోజున జరగబోయే శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవానికి పిర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి మంత్రి చామకూర మల్లారెడ్డి ని తన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక ఇచ్చి ఆహ్వానం పలకడం జరిగింది. ఈ సందర్బంగ ఈ కార్య క్రమములో 2వ డివిజన్ కార్పోరేటర్ సుభాష్ నాయక్ మరియు విశ్వకర్మ సంఘం నాయకులు అధ్యక్షులు కూరెళ్ల లక్ష్మీనారాయణ చారి, ప్రధాన కార్యదర్శి సిరిపురం సర్వేశ్వర చారి, కోశాధికారి కందోజు వెంకటాచారి, కన్వీనర్ రామోజీ శంకరాచారి, సలహాదారులు తదితరులు పాల్గొన్నారు.

## చెంగిచెర్ల రాజేష్ నగర్ కాలనీ గణపతిని దర్శించుకున్న చామకూర భద్రారెడ్డి



మేడిపల్లి, చెంగిచెర్ల సెప్టెంబరు 29 (వాయిస్ టుడే) : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెంగిచెర్ల రాజేష్ నగర్ కాలనీలోని గణనాథుడిని ముఖ్య అతిథులుగా చామకూర భద్రారెడ్డి విచ్చేశారు. కమిటీ సభ్యులు పూల బొకే అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం గణపతిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి అన్నదాన కార్యక్రమంలో కార్పొరేటర్లు బింగి జంగయ్య యాదవ్, కొత్త చందర్ గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొత్త రవి గౌడ్, కో ఆప్షన్ సభ్యులు రంగ బ్రహ్మన్న గౌడ్, యూత్ వింగ్ బింగి యోగేష్ యాదవ్, బింగి శ్రీకాంత్ యాదవ్, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు అంజి యాదవ్, కమిటీ సభ్యులు కాలనీవాసులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
శనివారం, 30 సెప్టెంబరు, 2023



## చంద్రబాబు అరెస్ట్‌ని నిరసిస్తూ రామాలయంలో ప్రత్యేక పూజలు

భద్రాచలం, సెప్టెంబర్29 (వాయిస్ టుడే): ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అక్రమ అరెస్ట్ నిరసనగా తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల మండలం నుండి పార్టీ నాయకులు ,కార్యకర్తలు 75 మంది గత ఐదు రోజుల నుండి కాలినడకన శుక్రవారం ఉదయం భద్రాచలం చేరుకున్నారు. అనంతరం శ్రీ భద్రాచల సీతారామచంద్రస్వామి దేవస్థానం లో చంద్రబాబు నాయుడు ని తొందరగా విడుదల చేయాలని శ్రీరామచంద్రుని వేడుకుంటూ ప్రత్యేక పూజలు జరిపించారు. వారికి భద్రాచలం తెలుగుదేశం పార్టీ తరపున స్థానిక నాయకులు కార్యకర్తలు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కొడాలి శ్రీనివాస్, షేక్ అజీమ్, కుంచాల రాజారాం, కంభంపాటి సురేష్, తాళ్లూరు చిట్టిబాబు, ముప్వా శ్రీనివాస్, రాంబాబు, సూర్య నారాయణ చౌదరి, వెంకటేశ్వరరావు, పర్మి శీను,తదితరులు పాల్గొనడం జరిగింది.



## మంత్రి కేటీఆర్ పర్యటనను భద్రాద్రి ప్రజలు వ్యతిరేకించాలి: సిపిఐ పిలుపు

భద్రాచలం, సెప్టెంబర్ 29 (వాయిస్ టు డే): శనివారం భద్రాచలం వస్తున్న రాష్ట్ర మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పర్యటనను ప్రజల పక్షాన సిపిఐ వ్యతిరేకిస్తుందని ఆ పార్టీ పట్టణ కార్యదర్శి ఆకోజు సునీల్ కుమార్ తెలిపారు. శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తొమ్మిదేళ్ల కాలంలో భద్రాచలం అభివృద్ధిని గాలికి వదిలేసి కేవలం ఎన్నికల్లో ఓట్లు సీట్లు కోసమే హడావుడిగా శంకుస్థాపనలు ఆర్భాటాలు చేస్తున్నారని అన్నారు. గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన రామాలయం అభివృద్ధికి వంద కోట్లు భద్రాచలం గోదావరి వరదల సందర్భంగా కరకట్టల నిర్మాణానికి 1000 కోట్ల రూపాయలు ప్రకటించిన నిధులు తీసుకొని రావాలని అన్నారు. భద్రాచలం ప్రాంతాన్ని గోదావరి వరదల నుంచి రక్షించాలి అంటే పోలవరం బ్యాక్ వాటర్ ప్రమాదం ఉన్నందున గోదావరి ఇరువైపులా కరకట్టల నిర్మాణం చేసి ప్రస్తుతం ఉన్న కరకట్టను ఎత్తు పొడుగు పెంచాలని ఈ ప్రాంత ప్రజలు డిమాండ్ చేస్తుంటే కేవలం ఎన్నికల వ్యూహాల్లో భాగంగా 520 మీటర్లు కరకట్ట నిర్మాణానికి శంకుస్థాపన హడావిడిగా చేయటం వెనుక అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. భద్రాచలం పట్టణం ఇప్పటికే రాష్ట్ర విభజన నేపథ్యంలో పూర్తిగా నష్టపోయి ఉన్నచందంగా ఉంటే ఈ ప్రాంత ప్రజల మనోభావాలు గుర్తించకుండా కేవలం అధికార బలంతో భద్రాద్రి 3 గ్రామపంచాయతీలుగా ముక్కలు చేసినందుకు కేటీఆర్ పర్యటన స్వాగతించాలా అని ఆయన ప్రశ్నించారు. ఈ ప్రాంత ప్రజల అభిప్రాయాలు పరిగణలోకి తీసుకొని భద్రాద్రి ఒకటే గ్రామ పంచాయతీగా కొనసాగించాలని డిమాండ్ చేసేరు.

ఈ సమావేశంలో సిపిఐ నాయకులు మారెడ్డి శివాజీ .బత్తుల నరసింహులు. ఎస్ వి ఎస్ నాయుడు. గుంజ ఏడుకొండలు. గుంజ బాబు .చాడా శోభన్ బాబు. నాని పల్లి శ్రీను .మురాల డానియల్ ప్రదీప్. మారెడ్డి గణేష్ .తదితరులు ఉన్నారు

## బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ సీనియర్ నేత రమేష్ గౌడ్



భద్రాచలం, సెప్టెంబర్ 29 (వాయిస్ టు డే ) భద్రాచలం నియోజకవర్గం లో సీనియర్ కాంగ్రెస్ నేత "తాళ్ళపల్లి రమేష్ గౌడ్ " కాంగ్రెస్ పార్టీ నీ వీడి, శుక్రవారం టిఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఆయన తో పాటు కాంగ్రెస్ పార్టీ కి చెందిన పలువురు సీనియర్, ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ కి రాజీనామా చేసి గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. వీరంతా ప్రగతి భవన్ లో మంత్రి కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. సుదీర్ఘ కాలం గా కాంగ్రెస్ పార్టీ లో ఉన్న వీరంతా స్థానిక ఎమ్మెల్యే పోదెం వీరయ్య, ఆయన అనుచరులు కొందరి వైఖరి కి నిరసన గా కాంగ్రెస్ కి రాజీనామా చేసినట్లు తెలిపారు. రాష్ట్ర విభజన లో అన్ని విధాలా నష్ట పోయిన భద్రాచలం ప్రాంత అభివృద్ధికి కేసీఆర్ ప్రభుత్వం చర్యలు చేపట్టిన నేపథ్యం లో తాము బిఆర్ఎస్ లో చేరి ఆ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లాలని భావించినట్లు నాయకులు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ లో చేరిన వారిలో తాంద్ర వెంకట రమణ, తాంద్ర నరసింహారావు, బోలిసెట్టి రంగారావు, రేపాక పూర్ణచందర్రావు, హనుమంతరావు, ఎంపీపీ కోదండరామయ్యా, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు మాలోత్ కవిత, ఎమ్మెల్సీ తాత మధుసూదన్, భద్రాచల నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం బులియన్ మర్చెంట్స్ ఆధ్వర్యంలో అన్నదానం



భద్రాచలం, సెప్టెంబర్ 29 (వాయిస్ టుడే): భద్రాచలం బులియన్ మర్చెంట్స్ అండ్ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని మండపం వద్ద శుక్రవారం అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. వినాయక చవితి ఉత్సవాలను, నిమజ్జనం ను, అన్నదాన కార్యక్రమం ప్రశాంతం గా జరిగేలా సహకరించిన వ్యాపారులు, స్థానిక ప్రజలకు నిర్వాహకులు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో భద్రాచలం బులియన్ మర్చెంట్స్ & స్వర్ణకార సంఘం అధ్యక్షుడు యిజ్జాడ దుర్గా ప్రభాకర్ జీ (చిట్టి), కార్యదర్శి దార్ల బ్రహ్మానందాచార్య, జిల్లా అధ్యక్షులు కడియం రామాచారి, యిజ్జాడ రాంప్రసాద్, పి. నర్సింహాచారి, సత్యం, చిరంజీవి, ప్రకాశ్, నాగార్జున, కృష్ణాజీ, మల్లేశ్వర రావు, బ్రహ్మాజీ శంకర్, భద్రం తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల అభివృద్ధిలో ఆర్పీలది కీలక పాత్ర

### రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

### సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



గోదావరిఖని, సెప్టెంబర్ 29 (వాయిస్ టుడే) ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే చందర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ... రాష్ట్రంలోని ఆర్పీలను గుర్తించి, గౌరవం ఇచ్చిన ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయన అన్నారు. మహిళా సంఘాల అభివృద్ధిలో ఆర్పీల పాత్ర హర్షించదగిందన్నారు. గత ప్రభుత్వాలు ఆర్పీలకు ఎటువంటి గుర్తింపును ఇవ్వలేదని, దీంతో ఆర్పిల కుటుంబాల్లో ఆవేదన మిగిలిందని అన్నారు. మహిళా సంఘాల అభివృద్ధికి చేస్తున్న ఆర్పిలకు కేసీఆర్ ప్రభుత్వంలో తగిన ప్రాధాన్యం ఇస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వాలు ఆర్పిల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించేవారని అన్నారు. రాష్ట్రమేర్పడ్డాకనే ఆర్పీల జీవన విధానం మెరుగుపడిందని అన్నారు. మహిళల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ ఎన్నో పథకాలను ఆవిష్కరిస్తున్నారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో మహిళలకు ఓ ప్రత్యేక గుర్తింపు ఉందని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అంటేనే మహిళా ప్రభుత్వమని అన్నారు. రామగుండం నియోజకవర్గం లోని మహిళల సాధికారత కోసం విజయమ్మ ఫౌండేషన్ ఏర్పాటు చేసి.. ఉచితంగా ఉపాధి శిక్షణ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని అన్నారు. గత ఎన్నికల్లో నియోజకవర్గ అర్పిలందరూ తనకు వెన్నుదన్నుగా నిలిచి, గెలుపులో భాగస్వాములు అయ్యారని అన్నారు.మహిళల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ ఎల్లప్పుడు కృషి చేస్తారని ఆయన అన్నారు. ఈ తరుణంలో మహిళల అభివృద్ధిలో భాగమైన మహిళలు సమాక్య అభివృద్ధికి కృషి చేసిన ఆర్పి లకు వేతనం పెంచడం జరిగిందని అన్నారు.రాబోయే రోజుల్లో మహిళల సంక్షేమం కోసం ఎల్లప్పుడు కృషి చేస్తానని ఆయన అన్నారు. కాగా అక్టోబర్ ఒకటవ తేదీన స్థానిక జవహర్లాల్ స్టేడియంలో నిర్వహించనున్న రామగుండం దశాబ్ది ప్రగతి సభకు మహిళలు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. అనంతరం ఆర్పీల వేతనమును పెంచినందుకు చిత్రపటానికి ఎమ్మెల్యే చందర్ ఆర్పిలతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక రావు, కార్పొరేటర్ బాల రాజ్ కుమార్, నాయకులు పిటి.స్వామి, నారాయణదాసు మారుతి, పిల్లి రమేష్ రజని శారద సర్ణ రాజ కుమారి తదితరులు పాల్గొన్నారు.



## దశాబ్ది ప్రగతి సభ ఎర్పాట్లు పరిశీలించిన రాష్ట మంత్రి కోప్పుల ఈశ్వర్...!

గోదావరిఖని, సెప్టెంబర్ 29 (వాయిస్ టుడే): అక్టోబర్ ఒక టోవా తేదినా రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ రానున్నారు రామగుండం దశాబ్ది ప్రగతి సభ ఎర్పాట్లను శుక్రవారం సాయత్రం రాష్ట్ర మంత్రి కోప్పుల ఈశ్వర్ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పరిశీంచారు. రాష్ట్ర మంత్రివర్యలు కేటీఆర్ రామగుండం నియోజకవర్గం లో అక్టోబర్ 1 వ తేదిన గోదావరిఖని జవహర్‌లాల్ స్టెడియంకు రానున్నరని వారు తెలిపారు. %×.౧% ఇండస్ట్రీయల్ పార్కులకు శంకుస్థాపన, గృహలక్ష్మి ప్రోసిడింగ్స్100 కోట్ల అభివృద్ధి పనుల పైలాన్ పంపిణీ పెద్దంపెట్ రాయదండి కుర్సికం భూములకు, 76,58,59 జీవో ద్వారా పట్టాలను మంత్రి కేటీఆర్ పంపిణీ చేయనున్నరన్నారు. అనంతరం కేసీఆర్ పాలనలో రామగుండం దశాబ్ది ప్రగతి సభలో ప్రసంగిస్తారని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గోని విజయవంతం చేయాలన్నారు. పాల్గొన్నవారు. రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు తదితరులు పాల్గొన్నారు



తెలంగాణలో ఇందూరు పట్నంలో ఆర్మూర్ పరివార్ ఫ్యామిలీ గత 160ఇయర్స్ గా జెండా బాలాజీ టెంపుల్, ఇందూరు లో జెండా మోస్తూ, బాలాజీ సేవ లో పాలుగోనటున్నాము, ఈ సేవ ను గుర్థిస్తూ తెలంగాణ ప్రభుత్వం నుడి ఆర్మూర్ పరివార్ జెండా వత్తాను దారులు గుర్తినించాలని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ ని ,దేవాదాయ శాఖ మంత్రి అయినట్టు వంటి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, నిజామాబాదు MLC కవితని నిజామాబాదు MLA అయినట్టు వంటి గణేష్ గుప్తా గారిని వత్తాను దారులు స్పెషల్ GO ఇవ్వాలని కోరుకుంటున్నాను

## పరిశుభ్రతమైన వాతావరణం సృష్టించడం ధ్యేయంగా స్వచ్ఛతా హీ సేవ..!



పెద్దపల్లి జిల్లా: సెప్టెంబర్ 29 (వాయిస్ టుడే) గోదావరిఖని నిర్వహిస్తున్నట్లు రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ సి. హెచ్.నాగేశ్వర్ తెలిపారు. స్వచ్చతా హీ సేవా కార్యక్రమాల్లో భాగంగా రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో మెప్మా సహకారంతో కార్యాలయ ఆవరణలో శుక్రవారం రంగోళి , ఫుడ్ ఫెస్టివల్ , పేస్ట్ టు వందర్ పోటీలు నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్చత పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడమే రంగోలీ పోటీల ముఖ్యోద్దేశ్యమని అన్నారు. అక్టోబర్ 16 ఆహార దినోత్సవం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఫుడ్ ఫెస్టివల్ లక్ష్యం "ఆహారం వృధా చేయకుండా ఎంత కావాలోఅంతే తీసుకోండి" అని చెప్పడమే నని అన్నారు. అలాగే చెత్తను రీ సైకిలింగ్ చేసి అద్భుతమైన వస్తువులను తయారు చేయడమే పేస్ట్ టు వందర్ పోటీల లక్ష్యమని అన్నారు . స్వచ్చతా హీ సేవా లో భాగంగా ఆదివారం ఉదయం 10 గంటలకు ఒక గంట పాటు శ్రమ దానం చేసి తమ పరిసరాల్లో పరిశుభ్రత మెరుగుపర్చుకోవాలని పిలుపునిచ్చారు. కాగా రంగోళి కార్యక్రమంలో భాగంగా ఎస్ హెచ్ జి మహిళలు వేసిన ముగ్గులను ఆయన పరిశీలించారు. తదుపరి ఫుడ్ ఫెస్టివల్ భాగంగా మహిళలు తయారు చేసిన వివిధ రకాల ఆహార పదార్థాలను రుచి చూశారు. పేస్ట్ టు వందర్ లో భాగంగా ఔత్సాహికులు తయారు చేసి ప్రదర్శించిన వస్తువులను తిలకించారు. ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి మెమేంటో, ప్రశంశా పత్రాలు, బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమాల్లో డిప్యూటీ కమిషనర్ త్రియంబకేశ్వర్ రావు, మెప్మా డిఎంసి రజనీ, జూనియర్ అసిస్టెంట్ శంకర్ రావు, ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్, ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీ కాంత్, మెప్మా సి ఓలు, ఆర్ పిలు పాల్గొన్నారు.



మున్నూరు కాపు ముద్దుబిడ్డ సుధాకర్ శారద రాణి దంపతుల కూతురు బైరెడ్డి ఉషాశ్రీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ ఫలితాల్లో మల్టీ జోనల్లో రెండులో 142వ ర్యాంకు సాధించింది మహిళా విభాగంలో 16వ ర్యాంకు సాధించినందుకు మన మున్నూరు కాపు నాయకులు వారి ఇంటికి వెళ్లి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మన మున్నూరు కాపు జిల్లా జెనరల్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి ఆర్గనైజింగ్ సెక్రటరీ భాస్కర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ భరతసింహరెడ్డి, కొండాపురం శేఖర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ అమర్నాథ్, యెల్కోటి భాస్కర్ రెడ్డి, ఎక్సిక్యూటివ్ మెంబర్ కొండాపురం పవన్, జనార్ధన్ రెడ్డి, ఉప్పేరు శ్రీనివాస్ రెడ్డి, సత్య ప్రసాద్ అభినందించడం జరిగింది.

## శ్రీ స్వామివారిని దర్శించుకున్న కొమ్మినేని

భద్రాచలం, సెప్టెంబరు 29 (వాయిస్ టు డే ) ఆంధ్ర ప్రదేశ్ మీడియా అకాడెమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు శుక్రవారం శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు. కొమ్మినేని దంపతులు శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవస్థానం ను సందర్శించి ప్రత్యేక పూజలు నర్వహించారు. దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలతో కొమ్మినేని దంపతులకు స్వాగతం పలికి పూజలు నిర్వహించారు. మీడియా అకాడెమీ కార్యదర్శి ఎం. బాలగంగాధర్ తిలక్, దేవస్థానం ఈవో రమాదేవి ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సమస్యలపై ఐక్య ఉద్యమం జరగాలి

## - ఢిల్లీ ధర్నాలో జర్నలిస్టు నేతలు




ఢిల్లీ (వాయిస్ టుడే): దేశవ్యాప్తంగా జర్నలిస్టుల హక్కులు, నూతన చట్టాల సాధన కోసం ఐక్య పోరాటానికి సన్నద్ధం కావాలని పలు జర్నలిస్టు సంఘాల నేతలు పిలుపునిచ్చారు. జర్నలిస్టుల సమస్యలు, పీటీఐ ఉద్యోగుల డిమాండ్ల సాధనకై ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్, కాన్ఫెడరేషన్ ఆఫ్ జర్నలిస్ట్స్ యూనియన్స్ ఆధ్వర్యంలో శుక్రవారం ఢిల్లీ పార్లమెంటు రోడ్డులోని పీటీఐ భవన్ వద్ద జర్నలిస్టులు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు చెందిన ఐఎఫ్ డబ్ల్యూజే, అనుబంధ సంఘాల నాయకులు, పీటీఐ ఎంప్లాయిస్ యూనియన్ ల నాయకులు పాల్గొన్నారు. ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) వర్కింగ్ కమిటీ సభ్యులు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా జర్నలిస్టులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని, ఒకవైపు యాజమాన్యాలు చట్టవ్యతిరేక చర్యలు, మరోవైపు కేంద్ర ప్రభుత్వ అవలంభిస్తున్న వైఖరి వల్ల జర్నలిస్టులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. పీటీఐ ఉద్యోగుల విషయంలో యాజమాన్యం అవలంభించిన అక్రమ చర్యలపై జరిగిన పోరాటాల ఫలితంగా కోర్టు తీర్పు ద్వారా న్యాయం జరిగినా... యాజమాన్యం మాత్రం న్యాయం చేయకపోవడం దుర్మార్గమని అన్నారు. జర్నలిస్టులను అక్రమంగా తొలగించడం, వేతనాలు చెల్లించకపోవడం, వంటి మీడియా యాజమాన్యాల చర్యలను ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టుల హక్కుల కోసం కొత్త చట్టాలు చేయాలని డిమాండ్ చేస్తుంటే... కేంద్ర ప్రభుత్వం ఉన్న చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో కోడ్ లను తీసుకొస్తుందని మామిడి సోమయ్య ధ్వజమెత్తారు. జర్నలిస్టులకు కొత్త వేజ్ బోర్డు ఏర్పాటు చేయాలని, జాతీయ పెన్షన్ స్కీమ్ ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా నిలిపివేసిన జర్నలిస్టుల రైల్వే రాయితీ పాస్ లను పునరుద్ధరించాలని, ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయా డిమాండ్ల సాధనకు దేశవ్యాప్తంగా కలిసొచ్చే సంఘాలతో ఐక్య కార్యాచరణ చేపట్టాల్సి అవసరం ఉందని అన్నారు. ఈ ధర్నాలో ఐఎఫ్ డబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి విపిన్ దులియా, ఉపాధ్యక్షులు ఉపేంద్ర సింగ్ రాథోడ్, మనోజ్ మిశ్రా, పీటీఐ ఎంప్లాయిస్ యూనియన్ల నేషనల్ కాన్ఫెడరేషన్ అధ్యక్షుడు ఇంద్రకాంత్ దీక్షిత్, ప్రధాన కార్యదర్శి బలరాం దహియా, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి కర్రా అనిల్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టు సుతారపు అనిల్ కుమార్, వివిధ జిల్లాల టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

## బాలుడి కిడ్నాప్ కేసులో ముద్దాయికీ మరణ శిక్ష

### శిక్ష విధించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి




మహబూబాబాద్ (వాయిస్ టుడే): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మూడు సంవత్సరాల క్రితం సంచలనం రేపిన బాలుడి కిడ్నాప్ హత్య ఉదాంతం లోనిందితుడు మంద సాగర్ కు మరణ శిక్ష విధిస్తూ తీర్పునిచ్చిన మహబూబాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి పసుపులేటి చంద్రశేఖర్ ప్రసాద్.కొత్త జిల్లాల ఏర్పాటు తర్వాత అనంతరం జిల్లాలో ఇది మొట్టమొదటి మరణ శిక్ష కేసు కావడం గమనార్హము కుసుమ రంజిత్ రెడ్డి కుమారుడైనటువంటి కుసుమ దీక్షిత్ రెడ్డిని అతి కిరాతకంగా తాళ్లపూసపల్లి శివారు దానమయ్య గుట్టలో హత్య చేసిన నిందితుడు మంద సాగర్ 2020 అక్టోబర్ 18 న కిడ్నప్ చేసి హత్య చేయగా ఈ విషయం అప్పట్లో జిల్లా కేంద్రం లో సంచలనం రేపింది. ఈ తీర్పు పట్ల బాలుడి తల్లితండ్రులు కుసుమ రంజిత్ రెడ్డి, వసంత దంపతులు మరియు కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

## మాజీ జెడ్పిటిసికి మంత్రి గంగుల పరామర్శ



కరీంనగర్ సెప్టెంబర్ 29(వాయిస్ టుడే)కరీంనగర్ మాజీ జడ్పీటీసీ ఎడ్ల శ్రీనివాస్ తల్లి, సీత రాంపూర్ మాజీ సర్పంచ్ ఎడ్ల భాగ్యవ్వ ఇటీవల అనారోగ్యం తో మరణించగా... రాష్ట్ర బీసీ సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు గంగుల కమలార్ వారి కుటుంబాన్ని పరామర్శించారు. నగరంలోని ఈఎన్ గార్డెన్లో జరిగిన దశదినకర్మకుఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎడ్ల భాగ్యవ్వ చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మంత్రి గంగుల కమలాకర్ తోపాటు నగర బీఆర్ఎస్ అధ్యక్షుడు చల్ల హరిశంకర్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, కార్పొ రేటర్లు, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## అక్టోబర్ 1 మున్నూరు కాపు బలగం ఆత్మీయ సమ్మేళనం

హనుమకొండ (వాయిస్ టుడే) : అక్టోబర్ 1 ఆదివారం ఉదయం 9 గంటలకు హంటర్ రోడ్, హన్మకొండ లో గల విష్ణుప్రియ గార్డెన్స్ లో హన్మకొండ జిల్లా మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో మున్నూరు కాపు బలగం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయనున్నట్లు కార్యక్రమ కో ఆర్డినేటర్ పుప్పాల రజనీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ యొక్క కార్యక్ర మంలో ఎలాంటి రాజకీయ ఉపన్యాసాలు ఉండబోవని,మహిళలు, పిల్లలు, పెద్దలు,మున్నూరు కాపు కులబంధువులు అందరూ పాల్గొనా లని, ప్రముఖ సింగర్, స్వరాభిషేకం ఫేమ్ మాళవిక, జీ సరిగమప ఫేమ్,సింగర్ సాయి శ్రీ చరణ, మ్యూజిక్ కంపోజర్, టీవీ ఆర్టిస్ట్, శర్వాణి ఈవెంట్స్ అధినేత రాజుల నాగరాజు తదితరులు మున్నూరు కాపు కుల బంధువులకు వినోదాన్ని ఇవ్వడానికి ఈ కార్యక్రమానికి వస్తున్నారని పుప్పాల రజిని కాంత్ తెలిపారు.

ఈ యొక్క కార్యక్రమంలో సౌత్ ఇండియా షాపింగ్ మాల్, అనిల్ ఎల క్రానిక్స్ వారు లక్కీ డ్రా ఏర్పాటు చేసి పదుల సంఖ్య లో ఆకర్షణీయమైన బహుమతులు ఇస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమ సన్నాహాక సమావేశం హన్మకొండ జిల్లా మున్నూరు కాపు సంఘం కార్యాలయంలో జరగగా హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొత్త దశరథం పటేల్, ప్రధాన కార్యదర్శులు, సాయిని రవీందర్, కోడెల రాంమూర్తి, జిల్లా ఉపాధ్యక్షులు జినుకల లక్ష్మణ్ రావు, తోట సమ్మయ్య, కొండ నాగరాజు,సర్సింగరావు, సలహాదారులు కోరబోయిన సాంబయ్య, పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ జినుకల దేవేందర్ రావు, సంయుక్త కార్యదర్శులు గజ్జి రమేష్, కోశాధికారి కూరపాటి సత్య ప్రకాష్, జిల్లా కార్యవర్గ సభ్యులు పుట్ట కిశోర్, నాయకులు లింగంపల్లి సురేందర్, తోట రాజయ్య, జంగం పుల్లయ్య, మందోటి మహేందర్, వరంగల్ జిల్లా అధ్యక్షులు మందా శ్రీనివాస్ పటేల్,, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు పుప్పాల శ్రీనివాస్,మెంతుల యాదగిరి, ఉప్పుల సురేందర్,ప్రధాన కార్యదర్శులు ముత్యాల విజయ్,ఆకుతోట రాజు, సంయుక్త కార్యదర్శి రామంచి మధు,జిల్లా కార్యవర్గ సభ్యులు మడ్లపల్లి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ప్రజాస్వామ్య విప్లవం సోషలిజానికి మరియు దోపిడీ రహిత సమాజానికి మార్గాన్ని తెరుస్తుంది

## మాలోతు సాగర్ రంగశాయిపేట ఏరియా కార్యదర్శి వరంగల్ జిల్లా




వరంగల్ జిల్లా బ్యూరో (వాయిస్ టుడే): వరంగల్ జిల్లా సిపిఎం రంగశాయిపేట ఏరియా కమిటీ ఆధ్వర్యంలో రెండు రోజులు ప్రజా సంఘాల నాయకులకు మరియు ఏరియా శాఖ కార్యదర్శులకు రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభం అయినవి మొదటి రోజు క్లాస్ కి ప్రిన్సిపాల్ గా తాటీకాయాల రత్నం వ్యవహరించారు ముఖ్య అతిథిగా ఏరియా కార్యదర్శి మాలోతు సాగర్ పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయ పరిస్థితులు గురించి వివరిస్తూ ప్రస్తుత భారత రాజ్యం బూర్జువా మరియు భూస్వాముల నేతృత్వంలోని బూర్జువాల వర్గ పాలన యొక్క అవయవం, వీరు పెట్టుబడిదారీ మార్గాన్ని అనుసరించి విదేశీ ఆర్థిక మూలధనంతో ఎక్కువగా సహకరిస్తున్నారు . ఈ తరగతి పాత్ర తప్పనిసరిగా దేశ జీవితంలో రాష్ట్రం యొక్క పాత్ర మరియు పనితీరును నిర్ణయిస్తుందాన్నారు రాష్ట్ర నిర్మాణం పేరుకు సమాఖ్య అయినప్పటికీ, చాలా అధికారాలు మరియు వనరులు కేంద్ర ప్రభుత్వం చేతిలో కేంద్రీకృతమై ఉన్నాయిన్నారు భాషా ఉమ్మడి ప్రాతిపదికన రాష్ట్రాల ఏర్పాటు డిమాండ్‌ను బడా బూర్జువా వర్గం మొదట ప్రతిఘటించినప్పటికీ, ప్రజా ఉద్యమాలు, ఆందోళనల తీవ్ర ఒత్తిడి కారణంగా భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు అంగీకరించాల్సి వచ్చిందన్నారు . జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య మాట్లాడుతూ దేశాల రాష్ట్రలు పరిపాలనా సౌలభ్యం ఆధారంగా చిన్న రాష్ట్రాలను సమర్థించే బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వం భాషాప్రయుక్త రాష్ట్రాల సూత్రంపై తాజా దాడిని ప్రారంభించింది అని వివరించారు ఇది సమాఖ్య నిర్మాణాన్ని మరింత బలహీనపరుస్తుందన్నారు ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాలను రద్దు చేయడానికి మరియు ఎన్నికైన రాష్ట్ర అసెంబ్లీలను రద్దు చేయడానికి రాజ్యాంగంలోని ఆర్టికల్ 356 యొక్క అంతర్గత ప్రజాస్వామ్య వ్యతిరేక నిబంధనలను కేంద్రం పదేపదే ఉపయోగించడం సమాఖ్య వ్యవస్థను అణచివేయడానికి మరియు రాష్ట్రాల స్వయంప్రతిపత్తిపై దాడి చేయడానికి ప్రధాన సాధనంగా ఉంది అని పేర్కొన్నారు రాజ్యాంగ రాష్ట్రాలు తక్కువ అధికారాన్ని అనుభవిస్తున్నాయన్నారు , ఇది కేంద్ర ప్రభుత్వంపై ఆధారపడేలా చేస్తుంది, వారి అభివృద్ధిని పరిమితం చేస్తుంది అని అన్నారు.

అటువంటి పరిస్థితిలో కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్రాల మధ్య వైరుధ్యాలు పెరగడం సహజం. ఈ వైరుధ్యాల అంతర్లీనంగా తరచుగా ఒకవైపు పెద్ద బూర్జువా వర్గానికి మరియు మరొక వైపు బూర్జువా మరియు భూస్వాములతో సహా మెజారిటీ ప్రజల మధ్య లోతైన వైరుధ్యం ఉంటుంది అన్నారు . ఈ వైరుధ్యం పెట్టుబడిదారీ విధానంలో అసమాన ఆర్థికాభివృద్ధిని పెంచడం వల్ల నిరంతరం తీవ్రమవుతుంది. దీని యొక్క రాజకీయ అభివ్యక్తి ప్రాంతీయ రాజకీయ పార్టీల ఆవిర్భావం, ఇవి ఈ రాష్ట్రాల ప్రజల భాషా-జాతీయత భావాలను ప్రతిబింబిస్తాయి మరియు సాధారణంగా ఈ ప్రాంతంలోని బూర్జువా-భూస్వామ్య వర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తాయన్నారు రాబోయే రోజుల్లో కమ్యూనిస్ట్ లు అందరు కలసి పేద మధ్య తరగతి ప్రజల ప్రశ్నాన ఉద్యమాలు పోరాటాలు చెయ్యాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు ఈ కార్యక్రమంలో ఐద్వా ఏరియా అధ్యక్షకార్యదర్శులు మాలోతు ప్రత్యుష మన్నారు జ్యోతి సీఐటీయూ ఏరియా కార్యదర్శి గణేపాక ఓదెలు కేవీపీస్ ఏరియా కార్యదర్శి ఉసిల్ల కుమార్ డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రామ సందీప్ ఆవాజ్ ఏరియా కార్యదర్శి అతిక్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చుక్క ప్రశాంత్ సోషల్ మీడియా కార్యదర్శి గజ్జ చందు సోషల్ మీడియా ఉపాధ్యక్షులు ఈసంపెల్లి సతీష్ ప్రజా నాట్య మండలి జిల్లా అధ్యక్షులు దాసారపు అనీల్ సీఐటీయూ శ్రామిక మహిళా సంఘం జిల్లా కార్యదర్శి కూన రాధికా భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు పెద్ద రాజు శాఖ కార్యదర్శులు పాల్గొన్నారు.



## "2,35,500 రూ ..లడ్డు సొంతం చేసుకున్న యార్లగడ్డ రాజశేఖర్ చౌదరి దంపతులు"

KRR గణేష్ యూత్ అసోసియేషన్ కొండపూర్ రాఘవేంద్ర కాలనీ సి బ్లాక్ వినాయక పూజలు ఘనంగా నిర్వహించారు. నిర్మల గారి ఆధ్వర్యంలో 11 రోజులు ఆ గణనాథుని భక్తిశ్రద్ధలతో పూజింపబడిన లడ్డు వేలంపాటలో యార్ల గడ్డ రాజశేఖర్ చౌదరి దంపతులు లడ్డును 2,35,500 రూ.. కి కైవాసం చేసారు.

## పర్యాటకానికి నెలవు ఓరుగల్లు

### ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా బోడగుట్ట వద్ద ట్రెక్కింగ్, రాక్ క్లైంబింగ్

### ప్రభుత్వ చీఫ్ విప్, పశ్చిమ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్



హనుమకొండ (వాయిస్ టు డే): కేసీఆర్ నాయకత్వంలో చారిత్రాత్మక కట్టడాల పరిరక్షణ చేయడం జరిగింది చారిత్రాత్మక కట్టడాలు, ఆధ్యాత్మిక ప్రదేశాలు అనేకం తెలంగాణ వచ్చాకే మన చరిత్రకు గుర్తింపు వచ్చింది. సమైక్య రాష్ట్రంలో వివక్షకు గురైన అనేక చారిత్రాత్మక ప్రదేశాలను స్వరాష్ట్రంలో అభివృద్ధి చేయడం జరిగింది. నగరంలోని జైన్ టెంపుల్, పద్మాక్షి టెంపుల్, భద్రకాళి టెంపుల్ లను అభివృద్ధి చేశాం. వందలాది ఏండ్ల చరిత్ర కలిగిన బోడగుట్ట వద్ద తెలంగాణ ట్రెక్కింగ్, అడ్వంచర్ క్లబ్, పర్యాటక శాఖ ఆధ్వర్యంలో అన్విత, అనంద్, అఖిల్, రాకేష్ వంటి ఔత్సాహికల సహకారంతో ట్రెక్కింగ్, ర్యాప్లింగ్ వంటి కార్యక్రమాలు నిర్వహించేందుకు పర్యాటక శాఖ సహకారంతో కృషి చేస్తాం. బోడగుట్ట ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం. నగరం ఇప్పటికే ఎడ్యుకేషనల్ హబ్, కల్చరల్ హబ్, స్పిరుచువల్ హబ్, మెడికల్ హబ్, ఐటీ హబ్‌గా మారింది. పర్యాటక దినోత్సవం సందర్భంగా భద్రకాళి బండ్ వద్ద బోటింగ్‌ను సైతం ప్రారంభించనున్నాం. ఈ కార్యక్రమంలో కలెక్టర్ సిక్త పట్నాయక్, కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు, పర్యాటక శాఖ అధికారులు పాల్గొన్నారు.

## వరంగల్ తూర్పు నియోజకవర్గానికి మంత్రి కేటీఆర్ రాక

### సభ ఏర్పాట్లకు స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే నన్నపునేని



వరంగల్ జిల్లా బ్యూరో: అక్టోబర్ 6వ తేదిన ఐటి మరియు మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు వరంగల్ తూర్పు నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన,ప్రారంభోత్సవం చేయనున్న సందర్భంగా అనంతరం నిర్వహించనున్న బహిరంగ సభ ఏర్పాట్లను పురస్కరించుకుని నేడు ఖిలా వరంగల్ వాకింగ్ గ్రౌండ్ స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే నన్నపునేని.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట స్థానిక కార్పొరేటర్లు బైరబోయిన ఉమా దామోదర్ యాదవ్,భోగి సువర్ణ సురేష్ మరియు వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు,బిఆర్ఎస్ ముఖ్య నాయకులు ఉన్నారు.

## రాజకీయ లబ్ధి కోసం కుల వ్యవస్థను పెంచి పోషిస్తున్న పాలకవర్గాలు

### సి.పి.ఐ.ఎం-ఎల్ ప్రజా పంథా వరంగల్ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి



వరంగల్ ( వాయిస్ టుడే): తరతరాలుగా భారతీయ సమాజాన్ని పట్టిపీడిస్తున్న కుల వ్యవస్థను కూకటి వేళ్ళతో వికలించి వేసి, కులం, మతం లేని సమ సమాజ స్థాపనకు ప్రజలంతా ఉద్యమించాలని సిపిఐ ఎం.ఎల్ ప్రజాపంథా వరంగల్ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి పిలుపునిచ్చారు. శుక్రవారం వరంగల్ జిల్లా కేంద్రంలోని శివనగర్ లో సిపిఐ ఎం.ఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో భారతదేశంలో కుల నిర్మూలన ధ్యేయంగా మహాత్మ జ్యోతిబాపూలే స్థాపించిన సత్యశోధక్ సమాజ్ 150వ ఆవిర్భావ వారోత్సవాల్లో భాగంగా కుల నిర్మూలన సదస్సు నిర్వహించరు. కార్యక్రమం లో చిర్ర సూరి మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వాలు ఓట్లు, సీట్లు అధికార గద్దెనెక్కేందుకు సమాజంలో కుల వ్యవస్థను పెంచి పోషిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో కుల మతోన్మాద దాడులు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. సమాజంలో కుల వివక్షత, అంటరానితనం, అణిచివేతల వలన ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాల ప్రజలు అనేక అవమానాలు ఎదుర్కొంటూ ఆత్మగౌరవాన్ని చంపుకొని తీవ్ర నిరాశ నిస్పృహ లో జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో కుల వ్యవస్థ నిర్మూలనకు, సామాజిక అంతరాలు లేని సమాజ నిర్మాణానికి జీవితాంతం కృషి చేసిన సామాజికోధ్యమకారులైన బసవన్న, వేమన, కబీర్, మహాత్మ జ్యోతిబాపూలే, సావిత్రి భాయి పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, పెరియార్ రామస్వామిల స్ఫూర్తితో ప్రజలంతా దేశంలో కుల వ్యవస్థకు, కుల ,మతోన్మాద దాడులకు వ్యతిరేకంగా ఉద్యమించాలని ఈ సందర్భంగా అయన పిలుపునిచ్చారు. ఇప్పటికైనా పాలకవర్గాలు స్పందించి దేశంలో కుల నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని, కులంతార వివాహాలను ప్రోత్సహించాలని, కులాంతర వివాహాలు చేసుకున్న వారికి రక్షణ కల్పించి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు నాణ్యమైన ఉచిత విద్య, వైద్యాన్ని ప్రభుత్వమే అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎఫ్.టి.యు. వరంగల్ జిల్లా అధ్యక్షులు పసునూరి రాజు, పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు, సిపిఐ ఎం.ఎల్ ప్రజాపంథా డివిజన్ నాయకులు మైదం పాణి, నాయకులు కట్కూరి వెంకటయ్య, ల్యాదల్ల ఎల్లయ్య, ఉసిల్ల రాజయ్య, కట్కూరి రాజు, వెంకటేష్, ఎల్.వెంకటస్వామి, జి. ప్రవీణ్, నమిండ్ల ఏలియా , మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
శనివారం, 30 సెప్టెంబరు, 2023




## ప్రభుత్వ ఆసుపత్రులో పనిచేస్తున్న కార్మికుల పెండింగ్ జీతాలు ఇవ్వాలి

కరీంనగర్ సెప్టెంబర్ 29(వాయిస్ టుడే)ఈరోజు ప్రభుత్వాసుపత్రి వర్కర్స్ & ఎంప్లాయిస్ యూనియన్ (TUCC అనుబంధం) ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లాలో ప్రభుత్వ ప్రధాన హాస్పిటల్ పరిధిలోని పనిచేస్తున్న కాంట్రాక్ట్, శానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ కార్మికుల పెండింగ్‌లో ఉన్న జీతాలు ఇవ్వాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని ఆస్పత్రి ఆర్ ఎం ఓ జ్యోతి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా ట్రేడ్ యూనియన్ కోఆర్డినేషన్ సెంటర్ టియుసీసీ జాతీయ కమిటీ సభ్యులు బండారి శేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికులకు రెండు నెలలు పెండింగ్ జీతాలు ఇవ్వాలని ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అక్టోబర్ 5నా హాస్పటల్ నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ తీసి ధర్నా చేస్తామని హెచ్చరించారు. పెండింగ్ జీతాలు ఇవ్వాలని ఏజిల్ సంస్థ యాజమాన్యం శ్యామ్ సుందర్ ఫోన్ లో మాట్లాడితే మాకు గత నాలుగు నెలలుగా బడ్జెట్ రావడం లేదని, బడ్జెట్ రాకున్నా అగ్రిమెంట్ ప్రకారం మూడు నెలలు వరకు పెండింగ్ లేకుండా కార్మికుల జీతాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ఇస్తానే ఇస్తాము పెండింగ్ జీతాలు ఇవ్వగలుగుతామని లేదంటే ఇవ్వలేమని తేల్చారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే బడ్జెట్ విడుదల చేయాలని, బడ్జెట్ తో సంబంధం లేకుండా కార్మికుల జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులు రెగ్యులర్ గా డ్యూటీ కి వచ్చిన కార్మికుల జీతాలు కట్ చేసి తక్కువగా వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల అటెండన్స్ పై విచారణ జరిపి కార్మికులకు న్యాయం చేయాలనీ కోరారు. తెలంగాణ రాష్టంలో పెద్ద పండగ అయినా దసరా వస్తున్నది. కావున కార్మికుల పెండింగ్ జీతాల ఇప్పించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ఐడి కార్డు, రెండు జతల యూనిఫాం, బ్లౌజులు, షూస్, ఇతర పరికరాలు సరిపడా ఇవ్వగలని అన్నారు. శానిటేషన్ కార్మికులతో మోరీల తీపించడం, ఆసుపత్రి ఆవరణలో చెట్లు కొట్టడం, వాటిని తొలగించడం లాంటి పనులు చేపిస్తున్నారు.ఇవి కార్మికులకు ఏమి సంబంధం లేదని అన్నారు . కార్మికుల జాబ్ చాట్ ప్రకారం పనులు చేపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే. బద్రి నేత, ఆస్పత్రి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు అరుణ్, కార్యదర్శి కళావతి, ఉపాధ్యక్షులు అంజలి, 10 ఆసుపత్రి నాయకులు పాల్గొన్నారు.



## మధ్యాహ్న భోజన పథకం కార్మికుల నిరవదిక సమ్మె రెండవ రోజు

### పెండింగ్ బిల్లులు చెల్లించాలి.. లిఉద్యోగ భద్రత కల్పించాలని

రాయికల్ (వాయిస్టుడే): తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికులయూనియన్(సి ఐ టి యు) అధ్వర్యంలో నిరవదిక సమ్మె రెండవ రోజుకు చేరుకుంది. విద్యా వనరుల కేంద్రం ముందట సమ్మెకు కూర్చున్నారు ఇట్టి సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి అసెంబ్లీలో వేతనం పెంచుతూ ప్రకటించిన జి.వో ఎంఎస్.నెం. 8 ప్రకారం ఏరియర్స్ సహా చెల్లించాలని పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల విడుదల చేసు. కోడి గుడ్డుకు అదనంగా బడ్జెట్ ఇవ్వాలని గ్యాస్ కు సబ్సిడీకి ఇస్తు, మెనూ ఛార్జీలు పెంచాలని అన్నారు. మరియు గుర్తింపు కార్డులు, హెల్త్ కార్డులు ప్రభుత్వమే ఇవ్వాలి. వంట షెడ్లు, వంట పాత్రలు తదితర మౌలిక వసతులు కల్పిస్తూ కాటన్ బట్టల యూనిఫామ్ ఇస్తు, సామాజిక భద్రత కల్పించి పి.ఎఫ్, ఈ.ఎస్.ఐ. మరియు ఉద్యోగ భద్రత సౌకర్యం కల్పించాలని ఎలాంటి షరతులు లేకుండా బ్యాంక్ ద్వారా రుణాలు ఇవ్వాలని మధ్యాహ్న భోజన పథకాన్ని స్వచ్ఛంద సంస్థలకు ఇవ్వద్దు. కనీస వేతనం రూ 26,000 ప్రమాద భీమా రు 10 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిలి వెరి లక్ష్మి, లవుద్య నిలాబాయి, గుండ శంకరమ్మ, దొంతుల పద్మ,కల్లూరు రాధ, మ్యకల శారద, వాసాల కమల ఆత్రం గంగామణి తదితరులు పాల్గొన్నారు.ద

## అన్నదాతల ఆత్మబంధువు హరిత విప్లవకారుడు ఎమ్మెస్ స్వామినాథన్ మృతి దేశానికి రైతాంగానికి తీరని లోటు: పైడిపల్లి రాజు

కరీంనగర్, సెప్టెంబర్ 29 (వాయిస్ టుడే): హరిత విప్లవ పితామహుడు ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త అన్నదాతల ఆత్మ బంధువు,హరిత విప్లవకారుడు ఎమ్మెస్ స్వామినాథన్ మృతి పట్ల తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ( ఏ ఐ కె ఎస్ )జిల్లా సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజు తీవ్ర సంతాపాన్ని ఒక ప్రకటనలో శుక్రవారం వ్యక్తం చేశారు. స్వామినాథన్ పరిశోధనలు దేశంలో ఆహార కొరతను తీర్చాయని ఆయన కొనియాడారు. స్వామినాథన్ కృషివల్లే దేశీయంగా ఆహార సమృద్ధి సాధించామని ఆయన పరిశోధనలతో అధిక దిగుబడులు సాధించడం ద్వారా రైతుల ఆదాయం మెరుగుపడిందని స్వామినాథన్ మరణం భారతీయ




వ్యవసాయ రంగానికి తీరని లోటని ఆయన సేవలు యావత్ రైతు లోకం ఎన్నటికీ మరవద్దన్నారు. వ్యవసాయ రంగంలో ఆయన చేసిన కృషి ఫలితంగా భారతదేశ ప్రభుత్వం పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మ విభూషణ్ లాంటి అవార్డులతో సత్కరించడంతోపాటు రామన్ మెగాసే అవార్డును, ప్రపంచంలోనే అత్యున్నతమైన వరల్డ్ ఫుడ్ ప్రైస్ అవార్డును దేశంలోనే ప్రథమంగా అందుకున్న ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. తన జీవితకాలం మొత్తం రైతుల సంక్షేమం కోసం పరితపించిన మహా వ్యక్తి అని పేర్కొన్నారు. ఎమ్మెస్ స్వామినాథన్ రిసర్చ్ ఫౌండేషన్ స్థాపించి పరిశోధనలకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారని అందువల్ల భారత దేశంలో ఆహార సమస్యను నివారించడానికి, పేదరికం నిర్మూలించడానికి అహర్నిశలు కృషి చేశారని వారు గుర్తు చేశారు. తన ముగ్గురు కూతుర్లను కూడా సైంటిస్టులుగా తయారుచేసిన చరిత్ర ఆయనకే ఉందన్నారు. రైతుల గుండెల్లో ఆయన చిరస్థాయిగా నిలిచిపోతారని ఆయన మృతి పట్ల వారి కుటుంబానికి తీవ్ర సంతాపాన్ని సానుభూతిని తెలియజేస్తున్నామని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘ0(ఎ ఐ కె ఎస్) జిల్లా సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజు ఒక ప్రకటనలో తెలిపారు.

# ఐదవ రోజుకు చేరుకున్న ఆశా వర్కర్లు సమ్మె

### ప్రభుత్వం స్పందించాలని విజ్ఞప్తి

రాయికల్ (వాయిస్ టుడే): రాయికల్ పట్టణంలోని స్థానిక తాహాసిల్దార్ కార్యాలయం ఎదుట తెలంగాణ ఆశా వర్కర్ యూనియన్ (సి ఐ టి యు) ఆధ్వర్యంలో చేస్తున్న సమ్మె ఐదవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆశా వర్కర్లు మాట్లాడుతూ బస్తీ దవాఖానల్లో పని చేయాలని ఆశలకు ప్రభుత్వం చెప్తున్నది. ఇంత పని చేస్తున్న ఆశ వర్కర్ లకు కేవలం రూ. 9,750/-లు పారితోషికాలు మాత్రమే ప్రభుత్వం చెల్లిస్తున్నది. ఇవి కూడ అందరికీ రావడం లేదు. ఒకవైపు పని భారం పెరిగింది. మరొకవైపు నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ఈ పరిస్థితిలో వచ్చే పారితోషికాలు సరిపోక ఆశా వర్కర్లు అనేక ఇబ్బందులకు గురౌతున్నారు. ఆశాల పారితోషికాలను రూ.18,000/- లకు పెంచి ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలని, రాష్ట్రవ్యాప్తంగా ఆశా వర్కర్లు ఎ ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

పి.ఎఫ్. ఇ.ఎస్.ఐ సౌకర్యం, ఉద్యోగ భద్రత, హెల్త్ కార్డులు మరియుప్రమాద భిమా సౌకర్యం రూ.5 లక్షలు.

ఆశాలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ. 5 లక్షలు ఇవ్వాలి. ప్రభుత్వ సంక్షేమ పథకాల న్నింటినీ వర్తింప చేయాలి.



ఏఎన్ఎం, జిఎన్ఎం పోస్టుల్లో ఆశలకు ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని మట్టిఖర్చులురూ.50,000/-లు ఇవ్వాలని పారితోషికం లేని అదనపు పనులు ఆశలతో చేయించ కూడదు. అని టిబి స్పూటమ్ డబ్బాలను ఆశాలతో మోపించే పనిని రద్దు చేయాలి. టి.బి. లెప్రసీ, కంటి వెలుగు తదితర పెండింగ్ బిల్లులు వెంటనే ఇవ్వాలని లెప్రసీ సర్వేలో వస్తున్న ఇబ్బందులను పరిష్కరించాలి. ఆశాలకు పని భారం తగ్గించి జాబ్ చార్ట్ విడుదల చేయాలి. 14. 2021 జూలై నుండి డిసెంబర్ వరకు 6 నెలల పిఆర్సి ఎరియర్స్ వెంటనే చెల్లించాలి డిమాండ్ చేశారు. కేంద్రం చెల్లించిన కరోనా రిస్క్ అలవెన్స్ నెలకు వెయ్యి చొప్పున 16 నెలల బకాయి డబ్బులు వెంటనే చెల్లించాలి. 32 రకాల రిజిష్టర్ లను వెంటనే ప్రింట్ చేసి ప్రభుత్వం సప్లై చేయాలని. . క్వాలిటీతో కూడిన 5 సం?రాల పెండింగ్ యూనిఫామ్స్ వెంటనే ఇవ్వాలనీ ఆశాలకు ప్రసూతి సెలవుల పైన సర్క్యులర్ ను వెంటనే జారీ చేయాలి.డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సుంకపాక నీలిమగొల్లవత్తిని వనిత,నల్ల రమ,, కవిత,జక్కుల సుజాత,నీలిమ తదితరులు పాల్గొన్నారు




## మెగా హెల్త్ క్యాంప్‌కు హాజరైన బూర్గంపాడు మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత

భద్రాద్రి కొత్తగూడెం 29 (వాయిస్ టుడే): బూర్గంపహాడ్ మండల కేంద్రంలో ఉన్న సామాజిక ఆరోగ్య కేంద్రంలో (హాస్పటల్) %ణతీ%. నవీన్ కుమార్ గారి ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాప్ నిర్వహించటం జరిగింది, ఈ కార్యక్రమానికి బూర్గంపహాడ్ మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత గారు ముఖ్యఅతిథిగా హాజరై వైద్యులతో మాట్లాడి, అందుబాటులో ఉన్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు,అందుబాటులో ఉన్న సేవలను మండల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి అని కోరుకున్నారు, కార్యక్రమంతో పాటు ఆయుష్మాన్ భారత్ కార్డు రిజిస్ట్రేషన్ కూడా ఆస్పత్రి ఆవరణలో చేయడం జరుగుతుంది కావున మండల ప్రజలు ఈ ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డు కోసం తమ రేషన్ కార్డు, ఆధార్ కార్డు, తీసుకువచ్చి రిజిస్ట్రేషన్ చేపించుకోవాలి చెప్పారు, ఈ కార్యక్రమంలో బూర్గంపాడు మండల యూత్ అధ్యక్షులు గోనెల నాని, %దీ=ూ% పార్టీ నాయకుల మందా ప్రసాద్, కోట రామేష్, వెంకట్రారావు, బర్ల ప్రవీణ్, ముత్యం, వంశీ, బూర్గంపహాడ్ ఆసుపత్రి ప్రధాన వైద్యులు %ణతీ%, నవీన్ కుమార్, ఆరోగ్య శాఖ సిబ్బంది, తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## కామారెడ్డి జిల్లా సమగ్ర స్వరూపం పుస్తకం ఆవిష్కరించిన కలెక్టర్: జితేశ్ వి పాటిల్



కామారెడ్డి పతినిది సెప్టెంబర్29(వాయిస్ టుడె): తెలంగాణ సారస్వత పరిషత్ ప్రచురించిన కామారెడ్డి జిల్లా సమగ్ర స్వరూపం పుస్తకాన్ని విద్యార్థులతో చదివించాలని కలెక్టర్ జితేశ్ వి పాటిల్ సూచించారు. కామారెడ్డి లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ వి శంకర్ కన్వీనర్ గా కోర్ కమిటీ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా సమగ్ర స్వరూపం గ్రంథ రూపకల్పన జరిగింది. అందులో 40 మంది రచయితలు రాసిన 46 వ్యాసాలు ఉన్నాయి.ఇట్టి పుస్తకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్పంగా కలెక్టర్ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాకు సంబంధించి చరిత్ర, సంస్కృతి, సాహిత్యం, పర్యాటక స్థలాలు, సామాజిక, రాజకీయ రంగాలు, శాసనాలు, విద్యాసంస్థలు, వనరులు, ఆర్థిక స్థితిగతులు, జానపద ఆధ్యాత్మిక కళారంగాలు తదితర అంశాలపై ఇందులో వ్యాసాలు ఉన్నాయని, ఇది విద్యార్థులకేంతో ఉపయిక్తమని అన్నారు.ఈ గ్రంథాన్ని కలెక్టర్ విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని 600 ప్రతులను సారస్వత పరిషత్ నుంచి తెప్పించామని.. వాటిని కామారెడ్డి జిల్లాలోని అన్ని ఉన్నత పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలలు, గ్రంథాలయ శాఖలలో విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని ఆదేశించామన్నారు. ఆ మేరకునేడు డీఈవో రాజు, ఇంటర్ నోడల్ అధికారి షేక్ సలాం లకు పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె చంద్రమోహన్, జిల్లా విద్యాధికారి రాజు, ఇంటర్ నోడల్ అధికారి షేక్ సలాం, సిపిఓ రాజారాం, డాక్టర్ వి. శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణి



దోమకోండ సెప్టెంబర్29 (వాయిస్ టుడే): డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ను ప్రారబించిన ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో 3కోట్ల 14లక్షల రూపాయలతో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ను ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ ప్రారంభించి, లబ్ధి ధారులకు అందజేశారు.



## గణేష్ నిమజ్జన శోభయాత్ర ప్రారంభించిన జడ్పిటిసి తీగల తిరుమల గౌడ్

దోమకోండ, సెప్టెంబర్29 (వాయిస్ టుడే): కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో చాముండేశ్వరి ఆలయం వద్ద " నేషనల్ యూత్ క్లబ్ "51 వార్షికోత్సవం ఆధ్వర్యంలో గణపతి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా శుక్రవారం రోజున నిమజ్జన శోభాయాత్రలో



పాల్గొన్న జడ్పిటిసి తీగల తిరుమల్ గౌడ్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిక్నూర్ వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ కుంచాల శేఖర్, మాజీ ఎంపిటిసి నల్ల పు శ్రీనివాస్, ఎన్ వై సి ఉపాధ్యక్షుడు కుంచాల శివరాం,కనుగంటి నాగరాజ్, నర్సారెడ్డి, బాల్రెడ్డి, పాలకుర్తి శేఖర్, బోరెడ్డి కిషన్ రెడ్డి, బొబ్బసని శంకర్,బొమ్మెర శ్రీనివాస్, పంతులు శరత్, ఆలయ ఈవో ప్రభు, నేషనల్ యూత్ క్లబ్ సభ్యులు,వంశీ శ్రావణ్ సచిన్ ఆంజనేయులు మనోజ్, అరుణ్ నాగరాజ్ రంజిత్ ప్రవీణ్ నరేష్ సందీప్ సాయికిరణ్ డీజే దాత జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# భిక్షాటనచేసిన అంగన్వాడీలు

### పంతొమ్మిదవ రోజుకు చేరుకున్నరిలేనిరాహారదీక్షలు

### ప్రభుత్వం స్పందించాలని విజ్ఞప్తి

రాయికల్(వాయిస్ టుడే): అంగన్వాడీలను ప్రభుత్వ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ సిఐటియు ఆధ్వర్యంలో రాయికల్ పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్షలు పంతొమ్మిదవ రోజు కు చేరుకుంది. సమ్మె శిబిరంలో బిక్షాటన చేసి నిరసన తెలిపారు ప్రభుత్వం ఎంత వేడుకున్నా స్పందించని ప్రభుత్వ తీరుకు నిరసిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర తెలంగాణ మమ్మల్ని పట్టించుకోవడం లేదన్నారు మేము మీ తెలంగాణ ఆడబిడ్డ లం మమ్మల్ని భాద పెట్టకుండా మా సమస్యలను పరిష్కరించండి ప్లీజ్ అంటూ అవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీ ఉద్యోగులను సుప్రీంకోర్టు ఆదేశాలను సారం పర్మినెంట్ చేసి ప్రభుత్వ



ఉద్యోగిగా గుర్తించాలి గ్రాడ్యువిటి చెల్లించి కనీసం నెలకు జీతం 26 వేలు ఇవ్వాలని, ఐసిడిఎస్ నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ టీచర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ 10 లక్షలు, హెల్పరులకు 5 లక్షలు ఇవ్వాలన్నారు. 60 సంవత్సరాలు దాటిన అంగన్వాడీ ఉద్యోగులు వాలంటరీ రిటైర్మెంట్ కోరితే బెనిఫిట్స్ కల్పించాలని కోరారు. ప్రమాద భీమా సౌకర్యం 5 లక్షలు చెల్లించాలన్నారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. గ్రామంలో ఓటర్ల సర్వే బాత్రూం సర్వే ల పేర్ల తో మీటింగులు పెడుతూ ఇతర పనులకు అంగన్వాడీలను పరిమితం చేస్తూ విద్యార్థులకు చదువు చెప్పే సమయంలో ఇవ్వకుండా చూస్తున్నారని ఒకవేళ విద్యార్థుల హాజరు శాతం తగ్గితే విద్యార్థులు ఎందుకు రావడం లేదంటూ తీవ్రమైన ఒత్తిడి తీసుకొస్తున్నారని ఆన్లైన్ మాధ్యమాలలో సమాచారాన్ని పొందుపరచుట కష్టంగా మారిందని వెబ్సైట్ లు పనితీరు సక్రమంగా లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కనీసం ప్రభుత్వం టి ఎ.డిఎ లు కూడా ఇవ్వడం లేదని అవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వ గుర్తించక అన్యాయంగా అంగన్ వాడి కేంద్రాల తాళాలు పగలగొట్టి ఇతరులకు భాద్యతలు అప్పగించడంతో మనోవేదకు గురు అవుతున్నామని ప్రభుత్వాలు మా సమస్యల పట్ల తక్షణ పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ లావణ్య, రమాదేవి, మిట్ట పెల్లి పద్మ, రాధ, రమ, ఉమాదేవి,రాజేశ్వరి, సుజాత, గోదావరి, బుజ్జమ్మ అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీసీలను మోసం చేసిన బిజెపి, బీఆర్ఎస్ ,కాంగ్రెస్ పార్టీలు

**మహిళా బిల్లును ఓబీసీలు ఖండించాలి**

**మహిళా బిల్లును తగలబెట్టిన ఓబీసీలు**



ఢిల్లీ: మహిళా రిజర్వేషన్ బిల్లులో ఓబీసీ మహిళలకు ప్రత్యేక కోటా కేటాయించకుండా అగ్రవర్ణ పార్టీలైన బిజెపి,కాంగ్రెస్ ,బీఆర్ఎస్ పార్టీలు మరోసారి ఓబీసీలను మోసం చేశాయని సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ మరియు ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ అన్నారు. గురువారం ఢిల్లీలో మహిళా బిల్లును వ్యతిరేకిస్తూ ప్రొఫెసర్ సూరజ్ మండల్, ఓబీసీ నాయకులు,మహిళా నాయకుల ఆధ్వర్యంలో మహిళా బిల్లును తగలబెట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ మరియు ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ, బీ ఆర్ఎస్ పార్టీ మహిళా బిల్లుకు పార్లమెంట్ లోపల మద్దతు తెలిపి, బయట వచ్చి మహిళా బిల్లులో ఓ బిసి మహిళలకు ప్రత్యేక కోటా కేటాయించాలని మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. బిజెపి, కాంగ్రెస్ , బీఆర్ఎస్ పార్టీలకు ఓబీసిల మీద నిజమైన ప్రేమ ఉంటే పార్లమెంట్ లోనే మహిళా బిల్లును అడ్డుకునేవారు. ఇప్పటికైనా దేశవ్యాప్తంగా ఉన్న ఓబీసీ సమాజ మంతా రాబోయే ఎన్నికల్లో ఇండియా కూటమి, ఎన్డీఏ కూటమిలకు ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. రేపు దేశవ్యాప్తంగా మహిళా బిల్లును వ్యతిరేకిస్తూ, ఓబీసీ మహిళలకు ప్రత్యేక కోటా కేటాయించాలని దేశవ్యాప్తంగా ఎక్కడికక్కడ నిరసనలు తెలుపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ నాయకులు, సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ మేడ్చల్ నియోజకవర్గం ఉమ్మడి స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ ,ఓబీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

కామారెడ్డి / జుక్కల్, సెప్టెంబర్ 29 (వాయిస్ టుడే ప్రతినిధి): జుక్కల్ నియోజకవర్గం బిచ్కుంద మండలం ఎంపీపీ అశోక్ పటేల్ సొంత గ్రామం నుండి రాజుల్ల గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ లోకి జుక్కల్ నియోజకవర్గం ఇంఛార్జ్ సౌదగర్ గంగారాం ఆధ్వర్యంలో లక్ష్మణ్ యాదవ్, (1వార్డు) మాజి సర్పంచ్ కుమారుడు పవన్ కుమార్ యాదవ్, బిచ్కుంద మండల ఎంపీపీ అశోక్ పటేల్, బామ్మర్ది అయినటువంటి అశోక్ పటేల్, కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జుక్కల్ నియోజకవర్గం ప్రచార కమిటీ అధ్యక్షులు సౌదగర్ అరవింద్, రాజుల్ల గ్రామ యువ నాయకులు గంగాధర్, పాల్గొన్నారు.

## విజయ భాస్కర్ రెడ్డి జన్మదిన సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ



కామారెడ్డి / జుక్కల్, సెప్టెంబర్ 29 ( వాయిస్ టుడే ప్రతినిధి ) జుక్కల్ నియోజకవర్గం బిచ్కుంద మండలం లో ని యువజన కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ విజయ భాస్కర్ రెడ్డి జన్మదిన సందర్భంగా బిచ్కుంద మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే గంగారం, మరియు ప్రచార కమిటీ అధ్యక్షులు సౌదగర్ అరవింద్, యూత్ ప్రెసిడెంట్ ప్రణయ్ రెడ్డి, బిచ్కుంద మండల పార్టీ అధ్యక్షులు ధర్పల్లి గంగాధర్, సర్పంచ్ జీవన్, చింతల్ హనుమాన్లు, బాలకృష్ణ , గంగారం, సాయిని అశోక్, అజ్జు, అన్వర్, హనుమంతు, యాదవ్, అబ్బు, మునీర్, కాళోజీ విఠల్ రావు, మసూద్, ఇర్ఫాన్ అసద్, ధర్పల్లి శేఖర్, మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, యువ నాయకులు, పాల్గొనడం జరిగింది.



## వర్ని ఎం.ఆర్.ఓ నారాయణకు వినతి పత్రం అందజేత

**టెన్త్ మెమోల కోసం విద్యార్థుల ఎదురుచూపులు...**

**పాసై మూడు నేలలు గడిచిన పత్తలేని పత్రాలు**

**(S.S.C) బోర్డు ఉన్నత అధికారులు టెన్త్ మెమోల జారీలో ఆలస్యం చేయకుండా వెంటనే అందించాలి**

**(ఏ.ఐ.ఎస్.బీ) జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ డిమాండ్**

కామారెడ్డి / జుక్కల్, సెప్టెంబర్ 29 ( వాయిస్ టుడే ప్రతినిధి ) ఉమ్మడి నిజామాబాద్ జిల్లా: పదో తరగతి పాసైనా విద్యార్థులకూ ఇంకా టెన్త్ మెమోలు రాకపోవడంతో విద్యార్థులతోపాటు వారి తల్లీ,తండ్రులు ఇబ్బందులు పడుతున్నారని (A.I.S.B) ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ బాన్సువాడ నియోజకవర్గ ఇంచార్జి మరియు జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ (T.N.V.S) తెలంగాణ నవనిర్మాణ విద్యార్థి సేన జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టెన్త్ పాసై మూడు నేలలు గడిచిన ఇంకా టీ.సీ లతో పాటు మెమోలతో వివిధ కాలేజీలో చేరడానికి ఇతర ఉన్నత చదువుల కోసం మెమోలు తప్పనిసరి కావడంతో విద్యార్థులు ఎవరికీ చెప్పుకోవాలో తెలియక సతమాతమవుతున్నారని ఆయన పేర్కొన్నారు.టెన్త్ ఓరిజినల్ టీ.సీ లు టెన్త్ ఓరిజినల్ మెమోలు ఇతర సెర్టిపికెట్లు తప్పనిసరిగా విద్యార్థులు దరఖాస్తులతో పాటు అందించవలసి ఉండగా విద్యాశాఖ నిర్లక్ష్యం వాళ్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కావున వెంటనే (S.S.C) బోర్డు ఉన్నత అధికారులు,విద్యాశాఖ అధికారులు టెన్త్ మెమోల జారీలో జాప్యం చేయకుండా త్వరగా విద్యార్థులకూ అందించాలని ఆయన విద్యాశాఖ అధికారులను కోరారు.

## నర్సాపూర్ తాలూకా గిరిజన తండాలకు రూ. 66 మంజూరు పై హర్షం



నర్సాపూర్ శివ్వంపేట సెప్టెంబర్ 29 వాయిస్ టుడే : నర్సాపూర్ నియోజకవర్గంలో ఉన్న గిరిజన తండాలు అభివృద్ధి పథంలో పయనించడానికి స్థానిక ఎమ్మెల్యే మదన్ రెడ్డి నియోజకవర్గంలో సరైన రోడ్లు లేక గిరిజనులు పడుతున్న ఇబ్బందులను, ఆవేదనలను గుర్తించి, వారి సమస్యలను నేరుగా ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్లి నర్సాపూర్ నియోజకవర్గంలో గిరిజన తండాల బీటీ రోడ్ల నిర్మాణం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ చేత 66 కోట్లు మంజూరు చేయడం పై నర్సాపూర్ తాలూక గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షులు సూర్యం చౌహాన్ శనివారం వర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సాపూర్ ఎమ్మెల్యే మదర్ రెడ్డి గిరిజనుల పాలిట దేవుడుగా మారారని గతంలో రూపాయలు 55 కోట్లతో నర్సాపూర్ నియోజకవర్గంలో ప్రతి గిరిజన తండా విధులకు, ప్రతి ఇంటికి సిసి రోడ్లు సైతం నిర్మించారని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ జిల్లాలో, ఏ నియోజకవర్గంలో లేని విధంగా కేవలం మన నర్సాపూర్ నియోజకవర్గంలో గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్న ఏకైక వ్యక్తి మన ఎమ్మెల్యే మదన్ రెడ్డే అన్నారు. ఎమ్మెల్యే మదన్ రెడ్డి అభ్యర్థనను సానుకూలంగా స్పందించి, గిరిజన తండాల రోడ్ల కోసం 66 కోట్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ కు, మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ లకు , అందుకు కృషి చేసిన ఎమ్మెల్యే మదన్ రెడ్డికి సూర్యం చౌహన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా శివంపేట మండలానికి 11 కోట్ల 76 లక్షల రూపాయలు మంజూరుకు కృషి చేసిన జిల్లా ఎంపీపీల పోరం అధ్యక్షులు, శివంపేట ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జడ్పిటిసి పబ్బా మహేష్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రమణ గౌడ్ లకు సూర్యం చౌహాన్ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



## రుణాలు సకాలంలో చెల్లించి సహకార సంఘం అభివృద్ధికి కృషి చేయాలి

**అర్ధవార్షిక సర్వసభ్య సమావేశంలో సింగిల్ విండో చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి**

చిగురుమామిడి: రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సహకార సంఘం అభివృద్ధికి కృషి చేయాలని సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి తెలిపారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల సింగిల్విండో ఆధ్వర్యంలో అర్ధ వార్షిక మహాసభ చైర్మన్ వెంకటరమణారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.గత యాసంగి సీజన్ ల్లో 1,78,522.80క్వింటాళ్ల వరి ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు చైర్మన్ తెలిపారు.సంఘంలో మొత్తం 459మంది సభ్యులకు గాను 2కోట్ల 88లక్షల 46వేల రూపాయలు ఋణమాఫీకి అర్హులై ఉండగా వీరిలో 330మంది సభ్యులకు గాను 1కోటి 95లక్షల 39వేయిల రూపాయలు ఋణమాఫీ వచ్చిందన్నారు.ఇంకా 129మంది సభ్యులకు గాను 93లక్షల 7వేల రూపాయలు ఋణమాఫీ రావలసి ఉందన్నారు. సంఘ సభ్యులకు దాదాపుగా 7కోట్ల రూపాయలను క్రాప్ లోన్ తోపాటు 2కోట్ల దీర్ఘ కాలిక రుణాలను,61లక్షల రూపాయల కర్షక మిత్రలోన్ ద్వారా రైతులకు ఇవ్వడం జరిగిందన్నారు.ఎరువుల వ్యాపారం చిగురుమామిడి,ఇందుర్తి,రేకొండ సెంటర్ ల ద్వారా 11,870యూరియ బస్తాలను, 534.15 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు అందించడం జరిగిందన్నారు.రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అభివృద్ధికి కృషి చేయాలని సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణ రెడ్డి కోరారు. రైతులు కోళ్ల పరిశ్రమగాని,ఇతర వ్యాపారాలకుగాని రుణాలు తీసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు.సంఘ ఋణాలు సకాలంలో చెల్లించి సంఘ అభివృద్ధికి తోడ్పడగలరని అధ్యక్షులు తెలిపారు.ప్రస్తుతం సంఘం లాభాల్లో ఉన్న దృష్ట్యా రైతులందరికీ ఉపయోగ పడే విధంగా గోదాం నిర్మాణము కోసం స్థల సేకరణకు తీర్మానం చేయడం జరిగిందన్నారు. హుస్నాబాద్ శాసనసభ్యులు సతీష్ కుమార్ సహకారంతో సంఘాన్ని మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. ఇదే స్పూర్తితో, పాలకవర్గ సహాయంతో సంఘ సభ్యులు, రైతులు మండల పరిధిలోని ప్రజాప్రతినిధుల సహకారంతో సంఘంను అభివృద్ధి భాటలో నడిపిస్తామని సంఘ అధ్యక్షులు జంగ వెంకట రమణారెడ్డి అర్ధవార్షిక సభకు తెలియజేసినారు.ఈ సమావేశంలో సంఘ ఉపాధ్యక్షులు కరివేద మహేందర్ రెడ్డి,సంఘ డైరెక్టర్లు చాడ శ్రీధర్ రెడ్డి, మాచమల్ల లక్ష్మి, అందే స్వామి, పోతరవేని శ్రీనివాస్ యాదవ్, కూతురు రవీందర్ రెడ్డి, తాళ్లపల్లి తిరుపతి, పెరాల లక్ష్మి, రైతు బంధు సమితి జిల్లా కమిటీ సభ్యులు సాంబారి కొమురయ్య, కేడీసీసీ మేనేజర్ అనిత, సొసైటీ సీఈఓ నర్సయ్య, సంఘ సభ్యులు,రైతులు,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## కార్మిక రత్న జాతీయ అవార్డుకు కూసన వీరభద్రం ఎంపిక

**అభినందనలు తెలియజేసిన టీబీజీకేయస్ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్**

కొత్తగూడెం/వాయిస్ టుడే: బహుజన సాహిత్య అకాడమీ కార్మిక రత్న జాతీయ అవార్డును బిఆర్ఎస్ అనుబంధ కార్మిక తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రీజినల్ సెక్రటరీ, ఎంపీటీసీ కూసన వీరభద్రంను ఎంపిక చేయడం పట్ల టిబిజికేయస్ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ హర్షం వ్యక్తం చేశారు.ఈ అవార్డు అక్టోబర్ నెల 15వ తేదీన న్యూ ఢిల్లీలో నాల్గవ బహుజన సాహిత్య అకాడమీ వార్షికోత్సవ సభలో ఈ అవార్డును ప్రధానం చేయనున్నారనీ తెలిపారు. 27 రాష్ట్రల నుండి ఎంపిక చేసినటువంటి వారికి ఈ అవార్డులను ప్రధానం చేయనున్నారు, అందులో భాగంగా తెలంగాణ నుండి ప్రత్యేకించి బొగ్గు పరిశ్రమలో పనిచేస్తున్నటువంటి కూసాన వీరభద్రం కు దక్కడం ఎంతో గర్వకారణం అన్నారు. ఈ సమావేశంలో గోపు కుమార్ స్వామి, నిమ్మల రాజేశ్వరరావు, చిలక రాజయ్య, చెరిపల్లి నాగరాజు, ఎస్కే గౌస్, ఎం.డి సత్తార్ పాష, శనగరపు కుమార్, అజ్మీర నరేష్, ఎండి గౌస్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ షాక్ తో రెండు ఎద్దులు మృతి

కొత్తగూడెం/వాయిస్ టుడే: లక్ష్మీదేవీపల్లి మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన సోయం వెంకన్న అనే రైతు ఊరి బయట తన పొలంలో రెండు ఎద్దులను కట్టేసుకోగా పక్కనే ఉన్న 11కేవీ వైర్లు తెగి కరెంటు స్తంభానికి అనుకోగా, ఎద్దులను కట్టేసిన స్తంభానికి విద్యుత్ సరఫరా అవ్వడంతో రెండు ఎద్దులు మృతి చెందాయి. వీటి విలువ 1,40,000 ఉంటుందని, ప్రభుత్వం తనను ఆదుకోవాలని రైతు అన్నారు.

## అగ్ని మాపక శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన




కామారెడ్డి / జుక్కల్, సెప్టెంబర్ 29 (వాయిస్ టుడే ప్రతినిధి) జుక్కల్ నియోజక వర్గం మద్నూర్ మండల కేంద్రంలోని సాక్షర స్కూల్ లో శుక్రవారం అగ్ని మాపక శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక శాఖ అధికారి టి. వినోద్ కుమార్ అగ్ని ప్రమాదాలు జాగ్రత్తలు గురించి వివరించారు. విపత్తు నిర్వహణలో అగ్ని మాపక శాఖ ఆధ్వర్యంలో చేపట్టే సేవల గురించి ప్రదర్శన ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది రాజెంధర్, ఎం. వినోద్, యాజమాన్యం అందె సందీప్, ప్రధానోపాధ్యాయులు హన్మండ్లు తదితరులు పాల్గొన్నారు.

## దోమల మందు పిచికారి చేయించని భూంపల్లి గ్రామపంచాయతీ

**అభివృద్ధి చేయలేక చేతులెత్తేసిన భూంపల్లి గ్రామపంచాయతీ**







కామారెడ్డి / జుక్కల్, సెప్టెంబర్ 29 ( వాయిస్ టుడే ప్రతినిధి): జుక్కల్ నియోజకవర్గం సదాశివ నగర్ మండలంలోని భూంపల్లి గ్రామంలో గడ్డి మందు దోమల మందు పిచికారి చేయకుండా మురికి కాల్వలు తీయించకుండా గ్రామపంచాయతీ పాలకవర్గం వ్యవహరిస్తుందని గడ్డి మందు దోమల మందు మురికి కాలువలు తీయించే విధంగా గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామ ఉపసర్పంచ్ పసుల సాయిలు కి ఎంపీడీవో లక్ష్మి ఫోన్ ద్వారా సమాచారం అందించిన గ్రామ పంచాయతీ పాలకవర్గం ఏమి పట్టిన విధంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు వర్షాకాలం కాబట్టి విష పురుగులు మరియు మురికి కాల్వ చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలు తొలగించాలని దోమల మందు పిచికారి చేయించాలని గ్రామంలో ఎంపీడీవో చెప్పిన గాని గ్రామ ఉపసర్పంచ్ పసుల సాయిలు పట్టని విధంగా వ్యవహరిస్తున్నాడని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇకనైనా స్పందించి గ్రామంలో మంచినీళ్లు రాక నెల రోజులు గడిచిన గ్రామపంచాయతీ పాలకవర్గం పట్టని విధంగా వ్యవహరిస్తున్నారు ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. భూంపల్లి గ్రామస్తులు అనారోగ్యానికి గురికాకుండా గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామంలో అభివృద్ధి చేయాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు. ఏదో వార్డులో మురికి కాల్వ చుట్టూ విపరీతమైన పిచ్చి మొలకలు తొలగించాలని ఏడవడ గ్రామస్తులు కోరుకుంటున్నారు.

# అవకాశం ఇస్తే అహర్నిశలు శ్రామిస్తా అవసరం.. అయితే ప్రాణమిస్తా

**బలం లేనోడు గద్దెనెక్కి ఏలుతుంటే**

**బలగం వున్న మనం బానిసలగా ఉందామా?**

**బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆశీర్వదించండి**

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్**



వేములవాడ, సెప్టెంబర్ 29 (వాయిస్ టుడే) : వేములవాడ నియోజకవర్గం బీసీ బిడ్డగా బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న నాకు, మీ ఆశీర్వాదం కోసం వస్తున్న, మీరు దివిస్తే నేను మీకు సేవా చేసుకుంటా, వేములవాడ నియోజకవర్గ అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేస్తా అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తా రాజకీయం చెయ్యడానికి కాదు అభివృద్ధి అనె నినాదం నాది, కార్పొరేట్ వ్యవస్థను సృష్టించుకునే వాన్ని కాదు ప్రజల మధ్యనే నా ప్రయాణం ఉంటది అవకాశం కోసం అడుగుతున్న మీరు దీవిస్తే ఎన్నికల్లో గెలిపిస్తే నియోజకవర్గ ప్రజల గొంతుకనవుతా, లక్షల గొంతులు అసెంబ్లీకి వెళ్ళలేవు కానీ లక్షల మంది నా వేములవాడ బిడ్డల తరపున గొంతును నేనై నినాదిస్తా, మీ అందరి అండదండాలు నాకు కొండంత అండ, నన్ను గెలిపిస్తే పేదల పెన్నిధి అయ్యి అందరికి అండగా నేనుంటా, నా కుటుంబం పై ప్రేమ కన్న వేములవాడ ప్రజల మీద నాకున్న మమకారమే ఎక్కువ, నాకోసం ఆలోచించండి బలం లేని దొరలు గద్దెనెక్కి ఎలుతుంటే బడుగు బలహీన వర్గాలము అయినా మనం ఇంకా ఎన్నాళ్ళు బానిసలుగా ఉందాం, బలం లేనోడు పీఠం మీద ఉంటే బలం వున్న మనం బానిసలం ఐతున్నాం ఓట్లు వేసి గెలిపించే అంత సంఖ్య లేదు, కానీ బడుగు బలహీనులము అయినా మనం విజయాన్ని నిర్ణయించే స్థాయిలో ఉండి కూడా మనల్ని మనం గెలిపించుకోక ఇంకా వాళ్లనే గెలుపుంచి మనల్ని మనమే బానిస చేసుకుంటున్నాం, నియోజకవర్గ ప్రజలారా ఒక్కసారి ఆలోచించండి మనం పీఠం ఎక్కి మనం పాలించుకునేది ఎప్పుడు,బలం వుంది బలగం వుంది భవిష్యత్తు వుంది కానీ అధికారమే లేదు.

పాలించేవాడు బడుగు బలహీన వర్గం నుండి వస్తేనే కదా ప్రజా సమస్యలు తెలిసేవి, ప్రజల సమస్యలు దగ్గరగా చుసిన వాడిగా మీరందరూ దీవిస్తే, మీకు సేవ చేసుకుంటా, పూటకో మాట గడియకో మాట నాకు రాదు.నేను ప్రశ్నించడానికి సిద్ధంగా ఉంటా. నా దగ్గరకు మీరు రానక్కర్లేదు మి పాదాల చెంతకు నేనే వస్తా, గర్వం నా మనసులో లెదు మీరు గర్వంగా బ్రతకాలి అనే ఆశ ఒక్కటే ఉంది. మీ ఆశీస్సుల కోసం చూస్తున్న మీ కోసమే పరితపించే వాణ్ణి.. నిజమైన పేదోడి బ్రతుక్కు అండగా నిలబడే వాణ్ణి అవకాశం ఇస్తే అహర్నిశలు శ్రామిస్తా అవసరం అయితే ప్రాణమిస్తా, మీకు సేవ చేసుకోవడం నాకిష్టం,అవకాశం కోసం అడుగుతున్న అందరికి సేవ చేసే భాగ్యం ఇవ్వండి మనకు మనమే మన బ్రతుకుల్ని మార్చుకుందామని అన్నారు.



## సింగరేణి కాంటాక్ట సమస్యల పరిష్కారకు రేపు జరిగే ధర్నాను జయప్రదం చేయండి

**సిఐటియు నాయకులు డి వీరన్న**

భద్రాద్రి కొత్తగూడెం 29 (వాయిస్ టుడే): సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ,రేపు హెడ్ ఆఫీస్ ముందు జరిగే రిలే నిరాహార దీక్షలను మరియు ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ ఎస్సీ కేఎస్ కొత్తగూడెం వాని బ్రాంచ్ అధ్యక్షులు గిడ్ల శ్యాం కుమార్ అధ్యక్షతన జరిగిన గ్రూప్ మీటింగ్లలో కరపత్రాలు పంచుతూ మాట్లాడుతున్న సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డి వీరన్న , సూరం అయిలయ్య మరియు కాంట్రాక్ట్ కార్మికుల నాయకులు సక్రం కిషన్ సైదమ్మ రాణి రాజేష్ వినోద్ వెంకటస్వామి రమేష్ భాస్కర్ రమణ సంజీవ్ బాలాజీ లక్ష్మి పద్మ గోవిందు ప్రేమ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

## రియల్ ఎస్టేట్ చేసిన అసైన్డ్ భూమిని పేద ప్రజలకు పంపిణీ చేస్తాం

**గిరిజన చట్టాలకు ఏజెన్సీలో, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం**

**తుడుందెబ్బ ,కాంగ్రెస్ పార్టీ,బీఎస్పీ పార్టీ , వైఎస్సార్ టి పి అధ్వర్యంలో జర్నలిస్ట్ లకు ఇండ్ల స్థలాలు పంపిణీ**

భద్రాద్రి కొత్తగూడెం29 (వాయిస్ టుడే): గిరిజన చట్టాలకు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మణుగూరు మండలం, సమితి సింగారం రెవెన్యూ గ్రామంలోని సర్వే నెంబరు 314/115 లోని 5 ఎకరాల అసైన్డ్ భూమిని కొంతమంది బడా రియల్టర్లు రియల్ ఎస్టేట్ చేస్తున్నారని ఆ యొక్క భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోని పక్షంలో అఖిలపక్షం, ఆదివాసి సంఘాలు కలిసి ఇల్లు లేని నిరుపేదలకు పంపిణీ చేస్తామని హెచ్చరిక జారీ చేశారు. నేడు ఆ యొక్క రియల్ ఎస్టేట్ చేసిన అసైన్డ్ భూమిని అఖిలపక్షం ఆదివాసి నేతలు సందర్శించారు. ఈ కార్యక్రమంలో పినపాక బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి అలెం కోటి, ఆదివాసి ఐకాస రాష్ట్ర కన్వీనర్ వాసం రామకృష్ణ దొర, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గురజాల గోపి, వైఎస్సార్ టి పి జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు బుర్ర సోమేశ్వర గౌడ్ ,ఐకాస మహిళా కార్యదర్శి కుంజ దుర్గ తదితరులు పాల్గొన్నారు



## గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారం

**టి పి సి సి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ**

భద్రాద్రి కొత్తగూడెం 29 (వాయిస్ టుడే): గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా పాల్వంచ మండలం లోని రేగులగూడెం, చంద్రలగూడెం,తుమ్మలగూడెం తదితర గ్రామాల్లో TPCC జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎడవల్లి కృష్ణ మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన తల్లిగా సోనియా గాంధీ కెసిఆర్ ప్రభుత్వం చేస్తున్న మోసాల నుండి బడుగు బలహీన వర్గాల ప్రజలను ఆదుకోవడం కోసం 6 గ్యారంటీలను తుక్కుగూడలో తెలంగాణ విజయభేరి సభలో ప్రకటించారని,తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ 6 పథకాలను అమలు చేస్తారని అన్నారు.బడుగు బలహీనర్గాల కొరకు 1.మహాలక్ష్మి పథకం ద్వారా పేద మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం - రూ.500 లకే గ్యాస్ సిలిండర్, రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం,2.ఇందిరమ్మ ఇండ్లు పథకం కింద ఇళ్లులేని వారికి ఇంటి స్థలం, నిర్మాణానికి రూ.5 లక్షల సాయం. ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం.3చేయూత పథకం ద్వారా నెలకు రూ.4 వేల పింఛన్. రాజీవ్ ఆరోగ్య శ్రీ లిమిట్ రూ.10 లక్షల వరకు పెంపు.4.గృహజ్యోతి కింద ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్.5.రైతు భరోసా ద్వారా రైతులు, కౌలు రైతులకు ఏటా రూ.15 వేల పంట పెట్టుబడి సాయం. వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12 వేల సాయం. వరి పంటకు ప్రతి క్వింటాల్ కు రూ.500 బోనస్ ఇస్తామని ప్రకటించారు.6.యువ వికాసం కింద విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు ఇస్తామని హామీ. ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ ఏర్పాటు చేయబోతుంది అన్నారు.వచ్చే ఎన్నికల్లో కెసిఆర్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీ నీ అధికారంలోకి తేవాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పాల్వంచ మండల అధ్యక్షుడు కొండం వెంకన్న గౌడ్,మండల %ూదీజ% అధ్యక్షులు కట్టా సోమయ్య,పట్టణ అధ్యక్షులు చారి,గుండా శ్రీనివాస రావు,బత్తుల వెంకటేశ్వరరావు, కొర్స బాబు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల వ్యాపారాలను పరిశీలించిన డిఆర్డిఓ శ్రీలత రెడ్డి

సైదాపూర్: (వాయిస్ టుడే) మండలంలోని వెన్కేపల్లి గ్రామం లో డిఅర్డిఓ శ్రీలత రెడ్డి గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ స్వశక్తి మహిళా సంఘాల వ్యాపారాలను శుక్రవారం పరిశీలించారు.వెంకెపల్లి గ్రామం లో న్యూ ఎంటర్ ప్రై జెస్ కార్యక్రమం ద్వార కుతాటి లత సిమెంట్ బ్రిక్స్ యూనిట్ ను రూపాయలు మూడు లక్షల బ్యాంకు లింకేజ్ ద్వార ప్రారంబించారు.ఇక్కడ ఎంపిడిఓ పద్మావతి,ఏపీఎం చెన్నబోయిన కుమాస్వామి,సిసిలు పర్శ రాములు,శ్రీనివాస్ రెడ్డి,రంజిత్,మండల సమాఖ్య అధ్యక్షురాలు రజిత,కళ్యాణి శ్రీనిది విఓఏలు కనుకలక్ష్మి, సరిత,రేణుశ్రీ మహిళలు పాల్గొన్నారు.





## రేపే కామారెడ్డి పట్టణంలో మేరా మిట్టి మేరా దేశ్ ముగింపు

- **రైల్వేస్టేషన్ నుండి నిజాం సాగర్ చౌరస్తా వరకు ర్యాలీ**
- **మట్టి సేకరణ కార్యక్రమం**
- **జాతీయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 29 (వాయిస్ టుడే): దేశ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు మేరా మిట్టి మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా మాచారెడ్డి మండలం భవాని పేట తండా, ఆరెపల్లి, భవానిపెట, ఘన్పూర్, గజ్యానాయక్ తండా, రాజ్ కాన్ పేట, కాకుల గుట్ట తండా, లచ్చాపెట్ గ్రామాలలో అమృత కలశం లో మట్టి సేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ దేశ కోసం ప్రాణాలు అర్పించిన అమరుల యాదిలో కేంద్ర ప్రభుత్వం నిర్మిస్తున్న స్మృతి వనం కోసం మేరా మిట్టి మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ పరిధిలో అన్ని గ్రామాల నుండి మట్టి సేకరన చేశామని ఈ కార్యక్రమం ముగింపు రేపు పట్టణం లోని రైల్వే స్టేషన్ నుండి మొదలై ధర్మశాల మీదుగా పొట్టి శ్రీరాములు విగ్రహం, జేపీఎన్ రోడ్, సుభాష్ రోడ్, ప్రభుత్వ ఆసుపత్రి, రైల్వే కమాన్ మీదుగా నిజాంసాగర్ రోడ్డు వరకు ర్యాలీ ఉంటుందని ఈ కార్యక్రమంలో జాతీయ వాదులు పెద్ద ఎత్తుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరడం జరిగిందన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాయికల్ ఎస్సైపై పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు

**దళితులం అనే దాడి చేశారంటూ బాధితుల వాఖ్యలు**


**పారిపోయి పడ్డారని ఎస్ఐ వివరణ**



రాయికల్(వాయిస్ టుడే): రాయికల్ పోలీస్ స్టేషన్ లో అల్లిపూర్ గ్రామస్తులు కొందరు రాయికల్ ఎస్సై తమపై అకారణంగా దాడిచేశారంటూ పిర్యాదు చేశారు. ఎస్సై అజయ్ వినాయక నిమజ్జనం ఈనెల 28వ తారీఖు నాడు ఉదయం ఐదు గంటలకు వినాయక నిమజ్జనం వాహనం ఆగి ఉండగా అక్కడి కి వచ్చి నానా భూతులు తిట్టి అసభ్యకర పదజాలంతో దూషిస్తూ పశువులను కొట్టినట్లుగా కొట్టారని మేము దళితులాం అనే కోణంలోనే ఇలా వ్యవహరించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. భాధితులలో ఒకరికి మోకాలు పగిలి తీవ్రమైన అనారోగ్యానికి గురయ్యారని తెలిపారు. బాధిత యువకులకు మద్దతుగా వారి కుల సంఘం సభ్యులు నిలిచారు.

## అర్హులందరికీ గృహలక్ష్మి ఇళ్లు మంజూరు చేయాలి

**ఎంపీడీవోకు దాసరి దొడ్డి గ్రామ ప్రజల విజ్ఞప్తి**



నారాయణపేట జిల్లా మక్తల్ సెప్టెంబరు 29 (వాయిస్ టుడే): మక్తల్ మండలం దాసర్ దొడ్డి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి పేరు మీద మూడు లక్షల రూపాయలతో ఇళ్ల నిర్మాణాలను మంజూరు చేస్తున్నట్టు దరఖాస్తులను స్వీకరించిందని , దరఖాస్తుదారులను అధికారులు పారదర్శకంగా సర్వే నిర్వహించకుండా తూ తూ మంత్రంగా సర్వే చేసి అర్హులను ఎంపిక చేయకుండానే ఇళ్ల కేటాయింపులు చేశారని దాసర్ దొడ్డి గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తూ మఖ్తల్ ఎంపీడీవో కార్యాలయం ముందు నిరసన తెలిపి ఎంపీడీవో సద్గుణ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వము మూడు లక్షల రూపాయల తో గృహలక్ష్మి పేరు మీద ఇళ్ల మంజూరుకు అనేకమంది గ్రామ నిరుపేద ప్రజలు , అర్హులు దరఖాస్తులు చేసుకున్నారని. కానీ అధికారులు , పంచాయతీ కార్యదర్శి ఇష్టానుసారంగా సర్వేలు చేశారని , ఫలితంగా దరఖాస్తులు చేసుకున్న వారికి కాకుండా తాటాకుల గుడిసెలు ఉన్నవారు , స్థలం ఉండి బునియాదులు వేసుకున్న వారు , అసలే ఇల్లు లేని వారు ఉండగా ఇష్టానుసారంగా గ్రామ సభలో , లేదా బహిరంగంగా ఎంపిక చేయకుండా రహస్యంగా ఎంపిక చేయడం అన్యాయమైన విషయమని ప్రజలు ఆరోపించారు. ఇళ్లు లేని నిరుపేదలకు ప్రభుత్వము ఇళ్లు ఇస్తారని , డబుల్ బెడ్ రూములు వస్తాయని గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా , తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి కళ్ళు కాయలు కాచేలా ఎదురుచూస్తున్న అసలైన నిరుపేద , గృహ రహిత , గూడు లేని నిరుపేదలకు తీరని అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల తీరుతో నిరాశ ని కలిగిస్తున్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం మంజూరు చేసిన గృహలక్ష్మి ఇంటి నిర్మాణ ఎంపికను పారదర్శకంగా గ్రామసభల ద్వారా చేపట్టాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అఖిలపక్ష నాయకులు నరసింహులు కొండన్న గోవిందరాజు రాఘవేంద్రప్ప లక్ష్మణ్ లక్ష్మీనారాయణ సురేష్ అంజప్ప హనుమంతు బాలరాజు లతో పాటు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం 18 వేలు నిర్ణయించాలి



మక్తల్ సెప్టెంబరు 29 (వాయిస్ టుడే): మక్తల్ మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం 18 వేలు నిర్ణయించాలని,పెండింగ్ లో ఉన్న వంట బిల్లులను వెంటనే చెల్లించాలంటూ తెలంగాణ ప్రగతిశీల మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో యం ఈ ఓ కార్యాలయం వద్ద సమ్మెలో భాగంగా ధర్నా కార్యక్రమన్ని నిర్వహించారు.

ఈ ధర్నా కార్యక్రమానికి తెలంగాణ ప్రగతిశీల మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు లక్ష్మి అధ్యక్షత వహించగా తెలంగాణ ప్రగతిశీల మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ అనుబంధం ఐఎఫ్ టీయు జిల్లా అధ్యక్షులు పద్మమ్మ , ఐ.ఎఫ్.టి.యు జిల్లా అధ్యక్షులు ఎస్ కిరణ్, మాట్లాడుతూ, జిల్లా లో 512 వంట ఏజెన్సీ 1527 మంది కార్మికులు పనిచేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్నం భోజనం కార్మికులకు సకాలంలో బిల్లులను చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. మధ్యాహ్నం భోజనాల బిల్లులు సక్రమంగా రాక కార్మికులు అప్పులు చేసి పాఠశాలలో విద్యార్థులకు భోజన సౌకర్యం కల్పిస్తున్నారని ఆయన తెలిపారు. కనీసం విద్యార్థులకు ప్రభుత్వం కోడిగుడ్లు కూడా పెట్టలేని పరిస్థితి దాపురించిందని ఆయన విమర్శించారు. ప్రభుత్వం కోడిగుడ్ల బిల్లులు కూడా చెల్లించలేని దుస్థితి దాపరించిందన్నారు. దాదాపు మధ్యాహ్న భోజన బిల్లులు పది నెలలు గడుస్తున్న నేటికీ ఒక్క రూపాయి కూడా బిల్లులు రాలేదన్నారు. చెల్లించే వరకు మధ్యాహ్న భోజన కార్మికుల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు బైఠా ఇస్తామని ఇస్తామని ఆయన హెచ్చరించారు. దశాబ్దాలుగా మధ్యాహ్న భోజన కార్మికులుగా పసిపిల్లలకు వంటలు వండి పెడుతున్నటువంటి కార్మికులకు కనీసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తింపు కార్డు కూడా ఇవ్వడం లేదని అంబేద్కర్ రాసిన రాజ్యాంగ హక్కులైన ప్రావిడెంట్ ఫండ్ ఈఎస్ఐ గ్రాట్యూటీ తదితర చట్టాలను అమలు చేయకుండా కట్టు బానిసల్లాగా వెట్టిచాకిరి చేపించుకుంటున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఒక కార్మికురాలి కుటుంబం బతకడానికి కనీసం 26 వేల రూపాయల అవసరమని శాస్త్రబద్ధంగా తేల్చిందని, కానీ ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు గౌరవ వేతనం పేరుతో రోజుకు 30 రూపాయలు నెలకు వెయ్యి రూపాయలు చొప్పున వేతనమిస్తూ అక్కడ సుప్రీంకోర్టుని ఇక్కడ రాజ్యాంగాన్ని అవమానిస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు.

# గ్రామీణ వ్యవసాయ కూలీలకు కూలీ బంద్ ఇవ్వాలి

## రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్




కరీంనగర్, సెప్టెంబర్ 29 (వాయిస్ టుడే): రాష్ట్రంలో ఉన్న గ్రామీణ వ్యవసాయ కూలీలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కూలీ బంద్ ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం రోజున స్థానిక బద్దం ఎల్లారెడ్డి భవన్ లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సృజన్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ వ్యవసాయ కూలీలకు చేతి నిండ పని లేక కుటుంబ పోషణ భారమై ఆర్థిక ఇబ్బందులతో సతమత మవుతున్నారని,పాలక వర్గాలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు కావడం లేదని కూడు,గూడు,నీడ లేక దౌర్భాగ్యమైన పరిస్థితులలో ఉన్నారని ఆవేదన వ్యక్తంచేశారు. గ్రామీణ స్థాయిలో పేద కూలీలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు తెచ్చిన గ్రామీణ ఉపాధి హామీ పథకం ను నిర్వీర్యం చేస్తున్నారని,జాబ్ కార్డు కలిగిన కూలీలకు చేతి నిండ పని కల్పించడలేదని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలిరేట్లను పెంచాలని,ఉపాది హామీ పని డినాలను పెంచాలని,50 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యవసాయ కూలీకి 5 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని,ప్రతి పేద కుటుంబానికి ఇండ్లు,స్థలాలతో పాటు సాగు భూములు ఇవ్వాలని అన్నారు. నవంబర్ 2,3,4 తేదీల్లో భారతీయ కేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ మహాసభలు బీహార్ రాష్ట్రం పాట్నాలో జరుగుతున్నాయని ఈ మహాసభల్లో దేశ వ్యాప్తంగా వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చించి భవిష్యత్ వ్యవసాయ కార్మిక ఉద్యమాన్ని రూపకల్పన చేస్తామని సృజన్ కుమార్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు బోయిని అశోక్,జిల్లా ఉపాధ్యక్షుడు అందే స్వామి, దరిపెల్లి అంకుస్,జిల్లా సహాయ కార్యదర్శి విలాసాగరం అంజయ్య,ఎగుర్ల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.




## శాంతియుత సమ్మె

వేములవాడ, సెప్టెంబర్ 29 (వాయిస్ టుడే): రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ తెలంగాణ ఈ పంచాయతీ టెక్నికల్ వింగ్ రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ (ఈ పంచాయతీ) మరియు ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు అందరు శాంతియుత సమ్మె నిహ్వహించడం జరుగుతుంది. రాజన్న సిరిసిల్ల జిల్లా సమ్మె చేస్తున్నాము. శుక్రవారం సమ్మెలో కార్యాచరణ భాగంగా డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి వినతి పత్రం ఇచ్చి, అక్కడినుండి నేరుగా కలెక్టర్ కామన్ వద్ద సమ్మె స్థలానికి చేరుకొని సమ్మె చేస్తున్నాము. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సమస్యలను పరిష్కరించాలని కోరుతూన్నము. జిల్లా స్థాయిలో పని చేస్తున్న 32 ప్రాజెక్ట్ మేనేజర్లకు పే స్కేల్ అమలుచేసి ఉద్యోగ భద్రత కల్పించాలి. ఈ-పంచాయతీ 1619 మంది కంప్యూటర్ ఆపరేటర్లకు జూనియర్ అసిస్టెంట్ పే స్కేల్ అమలు చేసి ప్రత్యేక గ్రాంట్ ద్వారా వేతనం చెల్లించాలి మరియు ఉద్యోగ భద్రత కల్పించాలి. మహిళా ఉద్యోగులందరికి వేతనముతో కూడిన ప్రసూతి సెలవులు కల్పించాలి. ఉద్యోగులందరికి ఆరోగ్య భీమా, ఆరోగ్య భద్రతను కల్పించాలి. ఉద్యోగులలో ఎవరైనా మరణిస్తే కుటుంబంలో ఒకరికి కారుణ్య నియామకం క్రింద ఉద్యోగం కల్పించి, మా కుటుంబాలను ఆదుకోవాలి.రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కల్పించే అన్నీ వసతులను మరియు సహకారములను మా ఉద్యోగులకు కూడా వర్తింప చేయాలి. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ బండి స్వామి, గడ్డం శేషాద్రి, నర్సింగోజు శ్రీధర్, శాణగొండ రమేష్, కొల్లేపు శ్రీనివాస్, ప్రియాంక, రఘు, అభిషేక్, గొడిసెల శ్రీధర్, ఎలా రాజు, సిలివెరి సుమన్, రాణి, సంతోష్, మధు, భాను, చంద్రశేఖర్, నరేష్, సాయి, ప్రవీణ్, అమని, సాగర్, రాధిక, శారద, రజిత, సత్యనారయణ, హరీష్, ప్రశాంత్, అరుణ్, రాజశేఖర్, గౌతం, ఆనంద్, సాజన్ లు పాల్గొన్నారు.

## బల్వంతపూర్ గ్రామానికి చెందిన చేప్యాలా కనకయ్య చేపల వేటకు వెళ్లి చెరువులో పడి మృతి



దుబ్బాక (వాయిస్ టుడే ప్రతినిధి) సెప్టెంబర్ 29, సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం బల్వంతపూర్ గ్రామానికి చెందిన చెప్యాలా గురువారం చేపల వేటకు వెళ్లి ప్రమాదవశత్తు చెరువులో పడి గల్లంతయ్యాడు ఉదయం ఇంట్లో నుంచి వెళ్లిన కనకయ్య రాత్రి వరకు తిరిగి ఇంటికి రాకపోవడంతో ఎక్కడ వెతికినా ఆచూకీ లభించలేదు తిరిగి తిరిగి శుక్రవారం ఉదయం గ్రామ శివారులోని కాఫీ చెరువు వద్ద బట్టలు చెప్పులు కనిపించడంతో కనకయ్య చెరువులో గల్లంతయినట్లు అనుమానంతో గాలింపు చర్యలు చేపట్టి మృతదేహాన్ని వెతికి తీశారు చేపలు పడుతుండగా వల తట్టుకొని చెరువులో కడువై మీ భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు SI గంగరాజు వెల్లడించారు.

## మెడికల్ షాప్స్, మద్యం దుకాణాలపైన చర్యలు తీసుకోవాలి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 29 (వాయిస్ టుడే): శుక్రవారం వివిధ జిల్లాల అదనపు కలెక్టర్లతో బాలల పరిరక్షణకు సంబంధించి తీసుకోవలసిన చర్యలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు డ్రగ్స్ పై 6 నుంచి 12వ తరగతి చదివే విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని నేషనల్ కమిషన్ బాలల హక్కుల రక్షణ చైర్పర్సన్ ప్రియాంక్ కానుంగ్ అన్నారు. మెడికల్ షాప్స్, మద్యం దుకాణాలపైన తీసుకోవలసిన చర్యలను వివరించారు. మెడికల్ షాపుల్లో సీసీ కెమెరాలు ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా నుంచి జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్, జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయో వృద్ధుల సంక్షేమ అధికారి బావయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, అధికారులు పాల్గొన్నారు.




## ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ఆశా కార్యకర్తల ధర్నా

కామారెడ్డి/ బికనూర్, సెప్టెంబర్ 29( వాయిస్ టుడే): బిక్కనూరు మండల కేంద్రంలో స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ఎదుట శుక్రవారం ఆశ కార్యకర్తలు తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్ల సంఘం అధ్యక్షురాలు లావణ్య మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఐదు రోజులుగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రభుత్వం మొండి వైఖరి అవలంబిస్తుందని, వెంటనే ప్రభుత్వం తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, అమ్మకు కనీస వేతనం 18 వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు వనజ, సంతోషి, గీత, రేణుక, మమత, ఇందిరా, స్వప్న, సుకన్య మండలంలోని అన్ని గ్రామాల ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపసర్పంచ్ జన్మదిన వేడుకలు



కామారెడ్డి జిల్లా, సెప్టెంబర్ 29 (వాయిస్ టుడే): బిక్కనూర్: పట్టణ ఉప సర్పంచ్ బోడ నరేష్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ తునికి వేణు ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాలకవర్గ సభ్యులు బోడ నరేష్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు భాను ప్రసాద్, రవి, చంద్రం, బాలరాజు, నీల భూమయ్య, శేఖర్ ఉన్నారు.




## కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

### కండువా కప్పి ఆహ్వానించిన ఆది శ్రీనివాస్

వేములవాడ, సెప్టెంబర్ 29 (వాయిస్ టుడే)? రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేములవాడ అర్బన్ మండలం గుర్రవాని పల్లె – చిర్ల వంచ ఆర్ ఆర్ కాలనీకి చెందిన బిజెపి, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరిన నేతలకు కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన ఆది శ్రీనివాస్, తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ కి కాంగ్రెస్ కు ఓటు వేయాలని కోరారు. బిసి బహుజన బిడ్డనైనా నన్ను గెలిపించాలని విజ్ఞప్తి చేసినారు, బిజెపి, బిఆర్ఎస్ చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకుపోయి కాంగ్రెస్ కు ఓటు వేసే ప్రజలను చైతన్యపరచి ముంపు గ్రామాలకు న్యాయం జరిగే విధంగా ఎన్ని ఉద్యమాలు చేసిన ప్రభుత్వం పట్టించు కోకుండా ఇప్పటికి సమస్యలు తీర్చలేక ఇబ్బందులు పెడుతున్న ఈ ప్రభుత్వాన్ని గద్దె దించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఇందిరమ్మ ఇంటి కింద ఐదు లక్షలు మరియు ప్రతి ఒక్కరికి ఉపాధి అవకాశాలు కల్పిస్తానని హామీ ఇవ్వడంజరిగినది ఈసారి మీ బిడ్డగా నన్ను గెలిపించాలని చెప్పి విజ్ఞప్తి చేసినారు. బిఆర్ఎస్ నుండి గుర్రవానిపల్లె – చిర్ల వంచ నుండి,కాంగ్రెస్ పార్టీలలో చేరిన ఎడ్ల నర్సిహారెడ్డిమాజీ ఎంపీటీసీ, కంది రాజిరెడ్డి,ఉమ్మారెడ్డి మహిపాల్ రెడ్డి, గుర్రం సత్తి రెడ్డి,గుర్రం లక్ష్మారెడ్డి,మంద మెహన్ రెడ్డి,మంద అనిల్ రెడ్డి,మంద అశోక్ రెడ్డి, ఉమ్మారెడ్డి రాజిరెడ్డి, కంది సుమన్ రెడ్డి, ఎడ్ల సంజీవ్, నగునూరి మల్లయ్య తడకమడ్ల హరిరెడ్డి,దామోదర్ రెడ్డి, గుర్రం సత్తిష్ రెడ్డి,కంది సాగర్ రెడ్డి, కంది రోహిత్ రెడ్డి,దురుగుంటి శ్రీనివాసరెడ్డి, దరిపెల్లి శివ,ఎడపెల్లి గణేష్, తదితర నాయకులు పాల్గొన్నారు.



## సమస్యలు పరిష్కరించాలని వినతి

నిర్మల్ జిల్లా.సెప్టెంబర్.29(వాయిస్ టుడే) : మండలకేంద్రమైన ముధోల్ లోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆశా వర్కర్లు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె శుక్రవారం 5వ రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా తహసిల్దారుకు సమస్యల పరిష్కారం వినతిపత్రం అందించాలన్న ఆశ వర్కర్ల రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు తహసీల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ అతిక్ఉద్దీన్ ను వినతి పత్రం అందించారు. కెసిఆర్ ప్రభుత్వం ఆశాలను కనికరించి కనీస వేతనం 18వేలు, ఉద్యోగ భద్రత, భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఆశ వర్కర్ల మండల అధ్యక్షురాలు విజయలక్ష్మి, రాదా, సుజాత, ఇంద్ర,రమా, అప్సరీ, సవిత, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.




## ముధోల్లో అంగన్వాడీల బిక్షాటన

నిర్మల్ జిల్లా.సెప్టెంబర్.29(వాయిస్ టుడే): అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రమైన ముధోల్లోని తహసిల్ కార్యాలయ ఆవరణలో చేపట్టిన సమ్మె శుక్రవారం 19వ రోజుకు చేరింది. సమ్మెలో భాగంగా భీక్షాటన చేస్తూ నిరసన తెలిపారు. తమిళనాడు తరహాలో పర్మినెంట్ చేయాలని, రిటైర్మెంట్ బెన్ఫిట్స్తో పాటు ఆరోగ్య బీమాసౌకర్యం కల్పించాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రూ. 26 వేల వేతనం ఇవ్వడంతో పాటు తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం జిల్లా ప్రధాన కార్యదర్శి రేష్మ, మండల అధ్యక్షురాలు వనిత, అంగన్వాడీ టీచర్స్, హల్పర్స్ తదితరులు పాల్గొన్నారు.

## కళలకు ప్రాధాన్యత సంగీత కళాకారుడు బాలసాహెబ్ నారాయణ

నిర్మల్ జిల్లా.సెప్టెంబర్.29(వాయిస్ టుడే)ఈరోజు ముధోల్ మండల కేంద్రములోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో మ్యూజిక్ మాస్టర్ బాలసాహెబ్ నారాయణ్ సువర్ణకార్ గారు (గ్రా.బిడూర్ జిల్లా. నాందేడ్ మహారాష్ట్ర వాస్తవ్యులు) ప్రార్థనలో పాల్గొని విద్యార్థులకు సంగీతం పై అభిరుచి పెరిగేలా మార్గదర్శనం చేశారు. ఈ కార్యక్రమంలో పోషకులు వార్లే దేవదాస్ గారు ప్రధానాచార్యులు సారథి రాజు, ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## మొదటి స్థానంలో కరీంనగర్ గ్రంథాలయాన్ని తీర్చిదిద్దినం

### జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్



కరీంనగర్ సెప్టెంబర్ 29(వాయిస్ టుడే)జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గా ఒక సంవత్సరంలో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో కరీంనగర్ గ్రంథాలయాన్ని తీర్చిదిద్దినం అని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ అన్నారు. కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ పదవీ బాధ్యతలు స్వీకరించి ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా ఈ సంవత్సర కాలంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలపై పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. సంవత్సర అభివృద్ధిపై నివేదికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జిల్లా గ్రంథాలయ సంస్థ, కరీంనగర్ గ్రంథాలయాన్ని స్మార్ట్ సిటీలో భాగంగా 7 కోట్లతో నూతన గ్రంథాలయ భవనం నిర్మాణం చేయుటకు కేటీ ఆర్ తో శంకుస్థాపన చేయించి ముందడుగు వేయనైనదని అన్నారు. మంత్రి గంగుల కమలాకర్, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ లకు ప్రత్యేక ధన్యవాదాలు. తెలిపారు. అనంతరం గ్రంథాలయ కార్యదర్శి అనిశెట్టి సరిత, సిబ్బంది కేక్ కట్ చేపించి శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. పిల్లలందరితో ఈ సంవత్సరం చేసిన పనులపై, ఇక ముందు చేయాల్సిన పనులపై చర్చించి స్వీట్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో పాఠకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దుబ్బాక తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఆశా వర్కర్లు చెవిలో పువ్వు పెట్టుకుని ధర్నా నిర్వహించారు



దుబ్బాక (వాయిస్ టుడే ప్రతినిధి) సెప్టెంబర్ 29 , సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణ కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఆశా వర్కర్ల సమ్మె నాలుగో రోజు కొనసాగింది పట్టణ కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఆశా వర్కర్ల సమ్మె నాలుగో రోజు కొనసాగింది నాలుగో రోజు సమ్మెలో భాగంగా చెవిలో పువ్వులు పెట్టుకొని ఆశ వర్కర్లు ప్రభుత్వానికి నిరసనను తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలం అయిందని ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్ర ప్రభుత్వం నాలుగవ రోజు గా ఆశ వర్కర్ల సమ్మె చేస్తున్న పట్టించుకోకపోవడం బాధాకరమని అన్నారు ప్రభుత్వానికి ఆశ వర్కర్లు ఏం గొంతెమ్మ కోరికలు కోరడం లేదని తమ ఉద్యోగాలను పర్మనెంట్ చేసి పని తగ్గ వేతనం 18 వేల వేతనం ఇచ్చి రిటర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని మాత్రమే కోరడం అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
శనివారం, 30 సెప్టెంబరు, 2023

## మిలాద్ ఉన్ నబీ ర్యాలీలో మంత్రి గంగుల



కరీంనగర్ సెప్టెంబర్ 29(వాయిస్ టుడే)మిలాద్ ఉన్ నబీ పురస్కరించుకొని శుక్రవారం కరీంనగర్ లో మిలాద్ ఉన్ నబీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక రాజీవ్ చౌక్‌లోని అస్లామ్ మసీద్ వద్ద రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సర్వమతాల పండుగలను సంతోషంగా జరుపుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రలో అన్ని మతాలకు సమానంగా ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. సామరస్యంగా అన్ని మతాల పండుగలు నిర్వహించుకోవడం సంతోషమని, మత సామర్యాన్నికి ప్రతీకగా కరీంనగర్ నిలిచిందన్నారు. అనంతరం మంత్రి గంగుల కమలాకర్‌ను వారు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సర్వమతాల పండగలను సంతోషంగా జరుపుకోవాలి

### -మేయర్ యాదగిరి సునీల్ రావు

కరీంనగర్ సెప్టెంబర్ 29(వాయిస్ టుడే) సర్వమతాల పండుగలను ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ నగరంలో మిలాద్ ఉన్ నబీ పండగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మేయర్ సునీల్ రావు తన సొంతంగా ముస్లిం మైనార్టీ సోదర సోదరిమణులకు గోదాంగడ్డ ఎస్ బిఎస్ ఫంక్షన్ హాల్లో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మేయర్ సునీల్ రావు ముస్లిం మైనారిటీలకు తన చేతుల మీదుగా అన్నదానం చేశారు. ఈ సందర్భంగా మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ..హిందూ, ముస్లింలు సర్వమతాల పండుగలను కలిసికట్టుగా సంతోషంగా జరుపుకోవాలని అన్నారు. సర్వ మతాలను గౌరవించుకుంటూ అన్నదమ్ముల్లా పండగలను జరుపుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని మతాలను గౌరవిస్తూ, అన్ని పండుగలు తెలంగాణ రాష్ట్రంలో సంతోషంగా జరిగేలా ఎన్నో కార్యక్రమాలను చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.



## ఈవీఎం గోడౌన్‌ను పరిశీలించిన కలెక్టర్

కరీంనగర్ సెప్టెంబర్ 29(వాయిస్ టుడే)వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి ఈవీఎం గోడౌన్ ను పరిశీలించారు. శుక్రవారం కలెక్టర్ ఈవీఎం గోడౌన్ ను సందర్శించి, ఈవీఎం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈవీఎం గోడౌన్ లను, స్ట్రాంగ్ రూమును ప్రతి మూడు నెలలకు ఒక్కసారి పరిశీలించడం జరుగుతుందని, అందులో భాగంగా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించడం జరిగిందన్నారు. అనంతరం గోడౌన్ పరిసరాలను పరిశీలించి, పలు విషయాలను గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీఓ మహేశ్వర్, ఏఓ సుధాకర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు బీఎస్పీ గాలి అనిల్ కుమార్, బీజేపీ నాంపల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ మడుపు మోహనా చారి, ఎంఐఎం బర్కత్ అలీ, బీఆర్ఎస్ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్, టీడీపీ కళ్యాణపు ఆగయ్య, ఎలక్షన్స్ డీటీ తహసీన్ తదితరులు పాల్గొన్నారు.



## తొగుట మండల కేంద్రంలో మాదిగ జాతి రాజకీయ చైతన్య వేదిక నాయకుల సమావేశం

దుబ్బాక (వాయిస్ టుడే ప్రతినిధి) సెప్టెంబర్ 29, సిద్దిపేట జిల్లా తొగుట మండల కేంద్రంలో మాదిగ జాతి రాజకీయ చైతన్య వేదిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు నాయకులు మాట్లాడుతూ దుబ్బాక మాదిగ జాతి రాజకీయ చైతన్య వేదిక అక్బర్ పేట భూ%శీ%పల్లి మండల కేంద్రంలో జరగబోయే చలో అక్బర్ పేట మీటింగ్ ను విజయవంతం చేయాలని కోరారు. తొగుట మండలం మాదిగ జాతి యువకులు విద్యావంతులు ప్రజాప్రతినిధులు జర్నలిస్టులు అందరూ వచ్చి ఈ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు రాజకీయ పార్టీలకు అతీతంగా సభను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాదిగ రాజకీయ చైతన్యం కన్వీనర్ గుర్రాల శ్రీనివాస్, కో కన్వీనర్ డప్పు శివరాజు, ఎల్లమ్మ మాదిగ, బొంబాయి వెంకట్, కాసోల నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

## రాసమళ్ళ అశోక్ న్యాయవాదిగా పట్టా పొందిన సందర్బంగా ఖానాపూర్ మైనార్టీ నాయకుల ఘనంగా సన్మానం

ఉమ్మడి అదిలాబాద్ బ్యూరో : నిర్మల్ జిల్లా కేంద్రం ఖానాపూర్ మండలం స్థానిక విశ్రాంతి భావనములో మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలో రాసమళ్ళ అశోక్ న్యాయవాదిగా పట్టా పొందిన సందర్భంగా ఘనంగా సన్మానం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమములో మైనార్టీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సౌకత్ పాషా బహుజన్ ముక్తి పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ శమి మాట్లాడుతూ జిల్లాలో అశోక్ గారు పేద ప్రజలకు మైనార్టీ ప్రజలకు ఉచిత న్యాయ సలహాలతో అందరికి అందుబాటులో ఉండాలని తెలియజేసారు ఇట్టి కార్యక్రమంలో లంబాడా హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బాణవత్ గోవింద్ నాయక్ మైనార్టీ నాయకులు మీర్జా ముషీర్ జయిర్ రహీమ్ కాయ్యుమ్ యునుస్ షేక్ బాబు చాంద్ మరియు అడుపా విలాస్ నరేష్ తదితరులు పాల్గొన్నారు






## తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆశా కార్యకర్తల ధర్నా

చిగురుమామిడి (వాయిస్ టుడే): గత నాలుగు రోజులు నుండి జరుగుతున్న ఆశా కార్యకర్తల సమ్మెలో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా అన్ని తహసీల్దార్ కార్యాలయాల ముందు ధర్నా నిర్వహించాలని పిలుపునిచ్చిన సందర్భంగా. పిలుపులో భాగంగా చిగురుమామిడి మండలంలో ఆశా కార్యకర్తలు తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించే విధంగా చూడాలని కోరుతూ శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఆశ యూనియన్ జిల్లా కార్యదర్శి మారెళ్ల శ్రీ లత, హాజరై మాట్లాడుతూ 18, సంవత్సరాల నుండి ఆశ వర్కర్లకు ఫిక్సడ్ వేతనం ఇవ్వకుండా పారితోషకాల రూపకంగా ఇస్తూ అశాలతో వెట్టి చాకిరి చేయించుకుంటుందని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 18,000, ఫిక్సీడ్ వేతనం ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని, పి ఎఫ్, ఈ ఎస్ ఐ, సౌకర్యం కల్పించాలని పనిబారాన్ని తగ్గించాలని జాబ్ ఛార్జ్ ఇవ్వాలని ఆశాలు పని ఒత్తిడికి గురై బీపి షుగర్లకు గురైవుతూ ప్రాణాలను కోల్పోతున్నారు. కాబట్టి అశాలకు ప్రమాద బీమా సౌకర్యం 5, లక్షలు ఇవ్వాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని అశాలు మరణిస్తే వారి కుటుంబానికి ఎలాంటి ఆధారం లేదు కాబట్టి ఖర్చులు. 50, వేల రూపాయల వరకు తక్షణ సహాయం క్రింద అందచేయాలనీ కరోనా రిస్క్ అలవెన్స్ 16, నెలలు పెండింగ్ ఉన్నందున. 2021, జూలై నుండి డిసెంబర్ వరకు ఏరియల్ ఇవ్వాలని వారు కోరారు. ప్రతి ఇంటికి తిరిగి టీబీ సింటమ్స్ వున్నవాళ్ళను గుర్తించి టెస్ట్ చేసిన వాళ్ళకి టీబీ పాజిటివ్ వస్తే వాళ్లకు డాట్ ప్రొవైడర్ గా పనిచేసిన ఆశా వర్కర్లకు సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించిన, ఆశా కార్యకర్తలకు ఇంత వరకు టీబి బిల్లులు ఇవ్వలేదని కాబట్టి, టీబి లెప్రసీ కంటి వెలుగు బిల్లులు వెంటనే రిలీజ్ చేయాలని, ఇంకా తదితర డిమాండ్ లను పరిష్కరించాలని, లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాన్ని ఉధృతం చేస్తామని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నాగేల్లి పద్మ, కార్యదర్శి పెద్దపల్లి శోభ, సరోజన మంజుల,అంజలి, కమల, తిరుమల, సంధ్య, కవిత, స్రవంతి, లక్ష్మి, పుష్ప నాగరాణి తదితరులు పాల్గొన్నారు.



## వినికిడి యంత్రం అందజేసిన లయన్స్ క్లబ్

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ సెప్టెంబర్29(వాయిస్ టుడే): సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండల లోని నీరుకుల్ల గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన బక్కి శ్రీనివాస్ గత కొన్ని సంవత్సరాలుగా తీవ్ర వినికిడి లోపంతో బాధపడుతూ లయన్స్ క్లబ్ సహాయం కోరగా వెంటనే స్పందించిన లయన్స్ జిల్లా అదనపు కార్యదర్శి వలస నీలయ్య సొంత ఖర్చుతో ఐదు వేల రూపాయల విలువగల వినికిడి యంత్రాన్ని అందజేశారు,ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు నోముల శ్రీనివాస్ రెడ్డి, డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్ మాటేటి శ్రీనివాస్, దీకొండ భూమేశ్ కుమార్, పిట్టలవెంకటేష్, రాయిల్ల నవీన్, తమ్మనవేని సతీష్, పొన్నం చంద్రయ్య పాల్గొన్నారు.

## నెడు మాచారేడ్డిలో ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ పర్యటన

మాచారెడ్డి సెప్టెంబర్29 (వాయిస్ టుడే): కామారెడ్డి జిల్లా మచారెడ్డి మండలంలో తేధి 30/09/23 న ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ 10- 30 గంటలకు మాచా రెడ్డి మండలం లోని అరేపల్లి , బావాని పేట , పాల్వంచ, వెలుపుగొండ, వాడి, చుక్క పూర్ గ్రామాల్లో అభివృధి పనులకు ప్రారంభోత్సవాలు , శంకుస్థాపన చేస్తారని ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ కార్యలయ సిబ్బంది శుక్రవారం ఓక ప్రకటనలలో తెలిపారు.



## మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలన్న లక్ష్యంతోటే సీఎం చేప పిల్లల పంపిణీ...

### ఉచిత చేప పిల్లల పంపిణీలో ఎంపీపీ కొత్త వినీత రెడ్డి

చిగురుమామిడి (వాయిస్ టుడే) : మత్స్యకారులు ఆర్థికాభివృద్ధి చందాలన్న లక్ష్యంతోనే ముఖ్యమంత్రి కేసీఆర్ మత్స్యకారులకు చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారని ఎంపీపీ కొత్త వినీత రెడ్డి అన్నారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో ఎంపీపీ కొత్త వినీత రెడ్డి,జిల్లా మత్స్య అభివృద్ధి అధికారి విజయ్ కిరణ్ కర్ తో కలిసి మత్స్యకారులకు ఉచిత చేప పిల్లలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎంపీపీ మీడియాతో మాట్లాడారు గ్రామాల్లోని మత్స్యకారుల కుటుంబాలు ఆర్థికంగా మెరుగుపడాలన్న లక్ష్యంతోనే ముఖ్యమంత్రి కేసీఆర్ ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నారన్నారు.చెరువులు, కుంటలపై ఆధారపడిన మత్స్యకారులు అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతోనే కేసీఆర్ చేప పిల్లల ఉచిత పంపిణీ కార్యక్రమం చేపట్టారన్నారు.మత్స్య అభివృద్ధి జిల్లా అధికారి విజయ్ కిరణ్ కర్ మాట్లాడుతూ చిగురుమామిడి మండలంలో 12లక్షల చేప పిల్లలు పంపిణీ చేయాల్సి ఉండగా, మొదటి మొదటి రోజు 6లక్షలు చేప పిల్లల పంపిణీ చేసినట్లు చెప్పారు. రెండవ రోజు 6లక్షల చేప పిల్లలను పంపించేస్తామని చెప్పారు.మత్స్యకారులు ఉచిత చేప పిల్లలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి చెందాలని వారు కోరారు. రవ్వులు,బోచ్చ,బంగారు తీగ మూడు రకాల చేప పిల్లలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల అధ్యక్షులు చెరుకు సంజీవ్,మామిడి సంపత్,గుళ్ల బాలయ్య, రెడ్డి రాజయ్య, జక్కుల బాబు,మత్స్యకారులు కీసర రాజ్ కుమార్, మామిడి రాజు,గూడ సతీష్,పొన్నం వెంకటరాజయ్య, పొన్నం బాలయ్య,మల్లం సదానందం, తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల పేగు బంధం సోలిపేట విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలి

### సోలిపేట సుజాత రామలింగారెడ్డి

దుబ్బాక (వాయిస్ టుడే ప్రతినిధి) సెప్టెంబర్ 29, తేదీ 2 -10 -2023 రోజున టైం 10:30 గంటలకు దుబ్బాక నియోజకవర్గంలో ని దుబ్బాక పట్టణ పరిధిలోని రెండు పడకల గదుల ఇల్లు దగ్గర పెట్టుతున్నటువంటి పేద ప్రజల పేగు బంధం దివాంగ నేత దుబ్బాక స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్థిక మరియు ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు మరియు మెదక్ పార్లమెంటు సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి మరియు జిల్లా పరిషత్ చైర్మన్ రోజా రాధాకృష్ణ శర్మ విచ్చేస్తున్నారు కావున మన దుబ్బాక నియోజకవర్గం నలుమూలాల నుండి అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు సోలిపేట రామలింగ రెడ్డి అభిమానులు బి.ఆర్.ఎస్ నాయకులు కార్యకర్తలు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుకుంటున్నాం.



## దుబ్బాక పట్టణంలో 5వ రోజు ఒంటి కాలుపై నిరసన తెలిపిన ఆశ వర్కర్లు ఆశా వర్కర్ల

దుబ్బాక( వాయిస్ టుడే ప్రతినిధి) సెప్టెంబర్ 29, సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణ కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద ఆశా వర్కర్ల సమ్మె 5 వ రోజు కు కొనసాగింది 5 వ రోజు సమ్మెలో భాగంగా ఒంటి కాలు పై నిల్చుని ఆశ వర్కర్లు ప్రభుత్వానికి నిరసన తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు 5 వ రోజులుగా ఆశ వర్కర్లు సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం ఏం అని ప్రశ్నించారు ప్రభుత్వాన్ని ఆశ వర్కర్లు ఏం గొంతమ్మ కోరికలు కోరడం లేదని ఉద్యోగులను పర్మినెంట్ చేసి పని తగ్గ 18 వేల జీతం ఇచ్చి పర్మినెంట్ బెనిఫిట్ కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు మంజుల, శ్యామలా ,శారద, భాగ్యలక్ష్మి, అనిత ,శోభ ,పలువురు పాల్గొన్నారు.

## రాష్ట్ర పరిశ్రమలు, ఐ.టి., పురపాలక శాఖ మంత్రి పర్యటన ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి

### – జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ సెప్టెంబర్29(వాయిస్ టుడే): జిల్లాలో అక్టోబర్ 1న రాష్ట్ర పరిశ్రమలు, ఐ.టి., పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రాష్ట్ర మంత్రి కేటీఆర్ పర్యటన సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ లుజే.అరుణశ్రీ , శ్యాం ప్రసాద్ లాల్ లతో కలిసి జిల్లా అధికారులతో పర్యటన ఏర్పాట్లపై సమీక్షించారు. అక్టోబర్ 1న పెద్దపల్లి, రామగుండం నియోజకవర్గాల పరిధిలో రాష్ట్ర పరిశ్రమలు, ఐ.టి., పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ పర్యటించనున్నారని, మంత్రి పర్యటన నేపథ్యంలో అవసరమైన ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలో మంత్రి పర్యటన పర్యవేక్షణ బాధ్యతలు అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్యాంప్రసాద్ లాల్, రామగుండం నియోజకవర్గం పరిధిలో మంత్రి కేటీఆర్ పర్యటన ఏర్పాట్లను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ పర్యవేక్షించాలని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి , రామగుండం నియోజకవర్గాలలో శంకుస్థాపనలకు ఒక వేదిక ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 58, 59, 76 మొదలగు వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం ఉంటుందని, లబ్ధిదారులకు సీటింగ్ అరేంజ్మెంట్ ప్రత్యేకంగా చేయాలని కలెక్టర్ సూచించారు. మంత్రి పర్యటన నేపథ్యంలో ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, జిల్లా అధికారులు, డివిజన్ అధికారులు వారి వారి శాఖల పరిధిలో చేపట్టే పనులు సజావుగా జరిగే విధంగా పర్యవేక్షించాలని కలెక్టర్ తెలిపారు. మంత్రి పర్యటన నేపథ్యంలో పకడ్బందీ బందోబస్తు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి మధుమోహన్ , పెద్దపల్లి ఏసీపీ ఎడ్ల మహేష్, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 1న రూ.86.77 కోట్ల పనులకు కేటీఆర్ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు



పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ సెప్టెంబర్29(వాయిస్ టుడే) రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అక్టోబర్ ఒకటో తేదీన పెద్దపల్లి జిల్లా కేంద్రానికి వస్తుండడంతో యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు జరుగుతున్నాయి. 86.77 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేయనున్నారు. 25 కోట్ల రూపాయల టియుఎఫ్ఐడిసి నిధుల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ఒక కోటి రూపాయల స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ తో నిర్మించనున్న పనులకు శంకుస్థాపనలు, 50 లక్షల రూపాయల పట్టణ ప్రగతి నిధులతో నిర్మించిన, నిర్మించనున్న జంక్షన్ లకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనునన్నారు. 19.80 కోట్ల రూపాయలతో పెద్దపల్లి నుండి జూలపల్లి వరకు ఖాచాపూర్ మీదుగా నిర్మించే రోడ్డు పనులను ప్రారంభించనున్నారు.

అలాగే 12 కోట్ల రూపాయలతో కటికనపల్లి నుండి పెద్దపల్లి వరకు నిర్మించే రోడ్డు పనులను, 7 కోట్ల రూపాయలతో పెద్దపల్లి, జూలపాల్లి వయా తుర్కల మద్దికుంట వరకు నిర్మించే రోడ్డు పనులను, 10.95 కోట్ల రూపాయలతో పెద్దపెల్లి, ఓదెల వయా జగ్గయ్యపల్లి వరకు నిర్మించే రోడ్డు పనులను, 5 కోట్ల రూపాయలతో దేవునిపల్లి నుండి దేవునిపల్లి వరకు నిర్మించే రోడ్డు పనులను, 5.52 కోట్ల రూపాయలతో బొంపల్లి నుండి అప్పన్నపేట వరకు నిర్మించే రోడ్డు పనులను కేటీఆర్ ప్రారంభించనున్నారు.

అనంతరం జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించే బహిరంగ సభలో ప్రజలనుద్దేశించి మాట్లాడనున్నారు. కేటీఆర్ పర్యటన నేపథ్యంలో పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు చేస్తున్నారు. శుక్రవారం జూనియర్ కళాశాల మైదానంలో జరిగే ఏర్పాట్లను పరిశీలించారు. నియోజకవర్గంలోని ప్రజలు పెద్ద సంఖ్యలో కేటీఆర్ పర్యటనకు తరలిరావాలని పిలుపునిచ్చారు.



**నిజాంబాద్ జిల్లా వాయిస్ టుడే (సెప్టెంబర్ 29) :బాల్కొండ నియోజకవర్గం లోని వేల్పూర్ మండలంలోని కుకునూర్, చెంగల్ , జాన్కంపేట్ పచ్చల నడుకుడా చెంగల్ ,వెంకటాపూర్ ,అంక్సాపూర్ పలు గ్రామాలలోఅభివృద్ధి చేయడానికి రాష్ట్ర మంత్రి ప్రశాంత్ రెడ్డి కొన్ని అనివార్య కారణాల వల్ల రాలేకపోవడం తో ఈరోజు శంకుస్థాపన కార్యక్రమాలను బిఆర్ఎస్ పార్టీ నాయకులను ప్రారంభించాల్సిందిగా తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆరోగ్య శాఖ చైర్మన్ సర్జన్ డాక్టర్ ఎం జె మధు శేఖర్ ,కొటపాటి నరసింహనాయుడు , డి.సి.సి.బి వైస్ చైర్మన్ రమేష్ రెడ్డి, BRS నాగేంద్ర ఏనుగు గంగారెడ్డి ,వేల్పూర్ వైస్ ఎంపీపీ సురేష్, మహేష్ ,డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ రమేష్, డాక్టర్ అశోక్ తదితరులు పాల్గొని ప్రారంభించారు.**

## దీక్షిత్ రెడ్డి హత్య కేసులో మహబూబాబాద్ జిల్లా కోర్టు సంచలన తీర్పు



మహబూబాబాద్: జిల్లాలో మూడేళ్ల క్రితం జరిగిన కుసుమ దీక్షిత్ రెడ్డి అనే బాలుడి హత్య కేసులో మహబూబాబాద్ జిల్లా కోర్టు సంచలన తీర్పునిచ్చింది. నిందితుడు మంద సాగర్‌కు మరణశిక్ష విధించింది. కోర్టు తీర్పుపై దీక్షిత్ రెడ్డి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. న్యాయ దేవత, పోలీసుల చిత్రపటాలకు వారు పాలాభిషేకం చేశారు.వివరాల్లోకి వెళ్తే..మహబూబాబాద్ జిల్లాలో 2020 అక్టోబర్‌లో జర్నలిస్ట్ కుసుమ వసంత, రంజిత్ రెడ్డి దంపతుల కుమారుడు దీక్షిత్ రెడ్డి హత్యకు గురయ్యాడు. స్థానికంగా పంచర్ షాప్ నిర్వహించే మంద సాగర్ అనే వ్యక్తి ఈ దారుణానికి పాల్పడినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. దాంతో నిందితుడిని అరెస్ట్ చేసి వరంగల్ సెంట్రల్ జైలుకు తరలించారు. ఈ కేసు విచారణ పూర్తి కావడంతో తాజాగా మహబూబాబాద్ జిల్లా కోర్టు నిందితుడికి మరణశిక్ష విధిస్తున్నట్లు సంచలన తీర్పునిచ్చింది. మూడేళ్ల క్రితం ఇంటి ముందు ఆడుకుంటున్న బాలుడిని కిడ్నాప్ చేసి తీసుకెళ్లిన మందసాగర్.. కేసముద్రం మండలం అన్నారం గ్రామ శివారులోని దానమయ్య గుట్టపై హత్యచేసి పెట్రోల్ పోసి నిప్పంటించాడు. ఆ తర్వాత అదే రోజు రాత్రి దీక్షిత్ రెడ్డి తండ్రి రంజిత్ రెడ్డికి ఇంటర్నెట్ ద్వారా ఫోన్ చేసి రూ.45 లక్షలు డిమాండ్ చేశాడు. రంజిత్ రెడ్డి ఫిర్యాదుతో కిడ్నాప్ కేసు నమోదు చేసిన పోలీసులు మూడు రోజుల తర్వాత దానమయ్య గుట్టపై దీక్షిత్ మృతదేహాన్ని కనిపెట్టారు. నిందితుడు మంద సాగర్‌గా గుర్తించి అరెస్ట్ చేశారు.

## ఘనంగా పార్వతీ పరమేశ్వరుల పుత్రుడు విగ్నేశ్వరుని నిమజ్జన మహా శోభాయాత్ర



గంభీరావుపేట, సెప్టెంబర్29 (వాయిస్ టుడే ప్రతినిధి) : రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కేంద్రంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని అత్యంత భక్తిశ్రద్ధలతో యువజన సంఘాలు వివిధ కుల సంఘాల వారు శుక్రవారం రోజున ఆది దేవుళ్ళు జగన్మాత పార్వతీ పరమేశ్వరుల పుత్రుడు విగ్నేశ్వరుని నిమజ్జన మహా శోభాయాత్ర నిర్వహించడం జరిగింది. గాంధీ చౌక్ లో హిందూ ఐక్యవేదిక గంభీరావుపేట వారు ఏర్పాటుచేసిన సభ స్థలి పైకి సుమారు 50 యువజన సంఘాలకు చెందిన నిర్వాహకులను హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి మెమెంటోను బహూకరించారు. ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి, గంభీరావుపేట ఎస్సై బొజ్జ మహేష్ ఎప్పటికప్పుడు శాంతి భద్రతలను పర్యవేక్షిస్తూ యువజన సంఘాలకు కుల సంఘాలకు సూచనలు చేశారు. హిందూ ఐక్యవేదిక గంభీరావుపేట వారు ఈ సందర్భంగా సి ఐ శశిధర్ రెడ్డి,ఎస్ఐ బోజ్జా మహేష్ కు పోలీసు సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో మేచినేని శ్రీనివాసరావు మాజీ జెడ్పిటిసి మల్లు గారి నర్సాగౌడ్, భారతీయ జనతా పార్టీ గంభీరావుపేట మండల అధ్యక్షుడు గంట అశోక్, గంభీరావుపేట ఉప సర్పంచ్ సింగారపు నాగరాజు గౌడ్, లక్కిరెడ్డి రాజేశ్వరరెడ్డి , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గోగు లింగం యాదవ్, లక్ష్మీపురం రాజు గౌడ్ ,బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు పెద్దవేని వెంకట్ లక్కిరెడ్డి విజయేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మెగా హెల్త్ క్యాంప్‌కు హాజరైన బూర్గంపాడు మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత

భద్రాద్రి కొత్తగూడెం 29 (వాయిస్ టుడే): బూర్గంపహాడ్ మండల కేంద్రంలో ఉన్న సామాజిక ఆరోగ్య కేంద్రంలో (హాస్పటల్) Dr. నవీన్ కుమార్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాప్ నిర్వహించటం జరిగింది, ఈ కార్యక్రమానికి బూర్గంపహాడ్ మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత ముఖ్యఅతిథిగా హాజరై వైద్యులతో మాట్లాడి, అందుబాటులో ఉన్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు,అందుబాటులో ఉన్న సేవలను మండల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి అని కోరుకున్నారు, కార్యక్రమంతో పాటు ఆయుష్మాన్ భారత్ కార్డు రిజిస్ట్రేషన్ కూడా ఆస్పత్రి ఆవరణలో చేయడం జరుగుతుంది కావున మండల ప్రజలు ఈ ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డు కోసం తమ రేషన్ కార్డు, ఆధార్ కార్డు, తీసుకువచ్చి రిజిస్ట్రేషన్ చేపించుకోవాలి చెప్పారు, ఈ కార్యక్రమంలో బూర్గంపాడు మండల యూత్ అధ్యక్షులు గోనెల నాని, BRS పార్టీ నాయకుల మందా ప్రసాద్, కోట రామేష్, వెంకట్రారావు, బర్ల ప్రవీణ్, ముత్యం, వంశీ, బూర్గంపహాడ్ ఆసుపత్రి ప్రధాన వైద్యులు Dr. నవీన్ కుమార్, ఆరోగ్య శాఖ సిబ్బంది, తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# సినిమా వాయిస్

## డిసెంబర్ 22న సలార్

పాన్ ఇండియన్ స్టార్ ప్రభాస్ హీరోగా, ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం 'సలార్'. ఇప్పటికే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ సినిమా ప్రస్తుతం నిర్మాణాంతర పనులు జరుపుకుంటోంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించి మేకర్స్ గుడ్ న్యూస్ చెప్పారు. ఈ మూవీ తొలి భాగం 'సలార్ పార్ట్ 1 సీజ్ ఫైర్' విడుదల తేదీని అధికారికంగా ప్రకటించారు. ఈ మేరకు చిత్ర నిర్మాణ సంస్థ హొంబలే ఫిల్మ్స్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించింది. భారీ మాస్ యాక్షన్ మూవీగా తెరకెక్కిన 'సలార్' సినిమా డిసెంబర్ 22న థియేటర్లోకి రాబోతోందని తెలిపింది. వాస్తవానికి ఈ సినిమా ఈ నెల 28న విడుదల కావాల్సి ఉంది. అయితే, వీఎఫ్ఎక్స్ వర్క్స్ పూర్తి కాకపోవడంతో సినిమా విడుదల వాయిదా వేస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. 'సలార్' టీజర్ రిలీజ్ చేసినప్పటి నుంచి ఈ సినిమాలోని యాక్షన్ సీక్వెన్స్, సినిమా మీద అంచనాలు భారీగా ఏర్పడ్డాయి. 'సలార్' ప్రపంచాన్ని ఎప్పుడెప్పుడు చూస్తామా? అని ఆడియెన్స్ ఎదురుచూస్తున్నారు.





## పూజాహెగ్డేకు మంచి రోజులు.. మూడు సినిమాలకు సైన్!

మంగళూరు సోయగం పూజాహెగ్డేకు బ్యాడ్‌టైమ్ నడుస్తున్నది. ప్రస్తుతం ఈ భామ చేతిలో ఒక్క సినిమా కూడా లేదు. రెండేళ్ల క్రితం వరుస ఆఫర్లతో దూసుకెళ్లిన ఈ అమ్మడు ఒక్కసారిగా రేసులో వెనకబడింది. అయితే ఇది తాత్కాలిక విరామమేనని, త్వరలో తెలుగులో ఈ సొగసరి మూడు సినిమాలకు సైన్ చేయనుందని వార్తలు వినిపిస్తున్నాయి. 'ప్రస్తుతం పూజాహెగ్డే కొన్ని కథల్ని వింటున్నది. త్వరలో తెలుగు చిత్రాన్ని ప్రకటిస్తుంది. తమిళం, హిందీ నుంచి కూడా ఆఫర్లొస్తున్నాయి. ఓ తెలుగు ప్రొడక్షన్ హౌస్‌తో ఆమె మూడు సినిమాల ఒప్పందం కుదుర్చుకుంది. త్వరలో ఈ వివరాలను వెల్లడిస్తాం. అనుకోని కారణాల వల్ల కొన్ని సినిమాలు మిస్సయ్యాయి. తెలుగు ఇండస్ట్రీలో తిరిగి ఆమెకు మంచి రోజులొస్తాయనే నమ్మకం ఉంది' అని పూజా హెగ్డే సన్నిహిత వర్గాలు తెలిపాయి. మహేష్‌బాబు 'గుంటూరు కారం' నుంచి ఈ భామ తప్పుకోవడంతో ఆ స్థానంలో శ్రీలీలను కథానాయికగా తీసుకున్నారు. ప్రస్తుతం పూజాహెగ్డే హిందీ సినిమా ప్రయత్నాల్లో ఉన్నట్లు తెలిసింది.




## వరుణ్ తేజ్ కొత్త సినిమాకు కోట్ల రూపాయల డీల్..!

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ ఎప్పటికప్పుడు తన కథల ఎంపికతో అందరినీ ఆశ్చర్యపరుస్తూనే ఉంటాడు. ఒకే జానర్‌కు కట్టుబడి ఉండకుండా.. డిఫరెంట్ జానర్‌లలో సినిమాలు చేస్తూ జనాల్లో తిరుగులేని పాపులారిటీ తెచ్చుకున్నాడు. రిజల్ట్ గురించి పట్టించుకోకుండా ప్రేక్షకులకు సరికొత్త థియేటర్ ఎక్స్‌పీరియెన్స్ ఇచ్చే విధంగా సినిమాలు చేస్తుంటాడు. ఇటీవలే ఆయన నటించిన గాంఢీవధారి అర్జున రిలీజై ఘోర పరాజయం మూటగట్టుకుంది. ప్రస్తుతం ఈ యంగ్ హీరో ఆపరేషన్ వాలైంటైన్ అనే ఏయిర్ ఫోర్స్ బ్యాక్‌డ్రాప్ సినిమా చేస్తున్నాడు. ఇప్పటికే రిలీజైన పోస్టర్‌లు, గ్లింప్స్ సినిమాపై వీర లెవల్లో అంచనాలు క్రియేట్ చేశాయి.

## పగతో రగిలిపోయే సైంధవ్

ఏ ఎమోషనైనా అద్భుతంగా పలికించగల అరుదైన నటుల్లో వెంకటేశ్ ముందు వరుసలో ఉంటారు. ఎఫ్–3, 'ఓరి దేవుడా' సినిమాలతో ప్రేక్షకులకు కామెడీని పంచిన ఆయన.. తన రాబోవు సినిమా 'సైంధవ్'తో మనసుల్ని కదిలించే ఉద్వేగానికి తెరలేపనున్నారు. కథా పరంగా ఇదో ఓ ఫ్యామిలీ థ్రిల్లర్ అని తెలుస్తున్నది. గతంలో వెంకటేష్ చేసిన 'దృశ్యం' మాదిరిగానే ఉత్కంఠకు గురిచేసే ఎమోషనల్ డ్రామాగా 'సైంధవ్' ఉంటుందని సమాచారం. ఇందులో పగతో రగిలిపోయే పాత్రను వెంకటేశ్ పోషిస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం. శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో నవాజుద్దీన్ సిద్ధిఖీ ఓ కీలక పాత్ర పోషిస్తున్న విషయం తెలిసిందే. రుహానీ శర్మ ఇందులో కథానాయిక. డిసెంబర్ 22న ఈ చిత్రం విడుదల కానుంది.

